సంపుటము XI
నెం. 1

21 డిసెంబరు, 1992.
సోమవారము,
(శక సం. 1914
అగ్రహాయణ, 30)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక

| | | | పేజీ నెం. |
|---|---|---|---|
| 1. | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | .. | 1 |
| 2. | నక్షత్రపు గుర్తు లేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు | .. | 32 |
| 3. | సభా కార్యక్రమము | .. | 65 |
| 4. | పురపాలక శాఖా మంత్రి ప్రకటన :<br>- విజయవాడలో కార్పొరేషన్ మంచినీటి టాంకు కుప్పకూలి జరిగిన విషాద సంఘటన గురించి. | .. | 66 |
| 5. | సభా కార్యక్రమము | .. | 67 |
| 6. | రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు<br>(1) నాగార్జునసాగర్ ఎడమకాలువ నుండి కృష్ణాజిల్లాకు నీళ్లు వదలడంలో జాప్యాన్ని గూర్చి. | .. | 82 |
| | (2) అన్వారీ కమీషన్ నివేదికలోని సిఫారసుల అమలును గూర్చి. | .. | 96 |
| 7. | సభా సమక్షములో వుంచిన పత్రము | . | 125 |
| 8. | సభా సమక్షములో పెట్టిన పత్రము<br>- సభా వ్యవహార సలహా సంఘం నిర్ణయాలు. | .. | 125 |
| 9. | ప్రభుత్వ బిల్లు<br>- 1992, ఆంధ్రప్రదేశ్ పురపాలకశాసనాల (మూడవసవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది) | .. | 125 |
| 10. | రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము.<br>- అన్వారీ కమిషన్ నివేదికలోని సిఫారసుల అమలును గూర్చి. | .. | 127 |

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1993.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(ఎనిమిదవ సమావేశము : ఆరవ రోజు)

---

సోమవారము, 21 డిశంబరు, 1992

---

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### సి·ఇ·ఆర్·పి· పనుల క్రింద రోడ్లు

21–

*7458–(యు)–సర్వశ్రీ ఎం. మహీధర్‌రెడ్డి (కందుకూరు), గాదె వెంకటరెడ్డి (దుగ్గిరాల), కె·పి· కొండారెడ్డి (మార్కాపూర్), జి·వి· శేషు (సంతనూతలపాడు):– పంచాయతీరాజ్ శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రకాశం జిల్లాలో సి·ఇ·ఆర్·పి· కొరకు ఎంపిక చేసిన రోడ్లు ప్రభుత్వం నిర్ణయించిన మార్గదర్శక సూత్రాలకు లోబడిలేవను విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దానిని సరిదిద్దుటకు తీసికొన్న చర్య ఏమి?

పంచాయతీరాజ్ శాఖామంత్రి (శ్రీ డి·కె· సమరసింహారెడ్డి):– (అ) లేదండి·

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు·

శ్రీ ఎం· మహీధర్‌రెడ్డి:– అధ్యక్షా, సి·ఇ·ఆర్·పి· వర్క్సుకి ఏర్పాటు చేసిన మార్గదర్శక సూత్రాలు ఏమిటి?

మిస్టర్ స్పీకర్:– ఉత్పన్నం కాదన్నాక ప్రశ్న ఏమిటి·

---

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ ఎం. మహీధర్‌రెడ్డి:- నేను ఇన్-జనరల్ మార్గదర్శక సూత్రాలు అడుగుతున్నాను. పూర్తి నిడివిగల రోడ్లను ఉదహరించి కేవలం కొంత భాగము మాత్రమే రోడ్డు టేక్అప్ చేయడానికి కారణాలు ఏమిటి? అలా తీసుకున్న రోడ్లను పూర్తిచేసే ఉద్దేశ్యం ఉందా? ప్రాముఖ్యతలేని రోడ్లను, బస్సు ప్రయాణానికి వీలుకాని రోడ్లను తీసుకొన్న మాట వాస్తవమా అని అడుగుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, సి.ఇ.ఆర్.పి. గురించి రోడ్లు సెలెక్టు చేయడంలో గైడ్‌లైన్స్ నాలుగు వర్గాలుగా విభజించబడ్డాయి. (1) తుఫాను సందర్భంగా డామేజ్ అయిన బ్రిడ్జిలవద్ద క్రొత్తవి కట్టడం ఒక ప్రాతిపదిక (2) మూడు సంవత్సరాల లోపల ఈ లెవల్ ఆఫ్ వర్క్ పూర్తి పద్ధతి లోపల ఉన్న పనిని సెలెక్టు చేసుకోవడం ఒక ప్రాతిపదిక (3) రెస్టొరేషన్ ఆఫ్ కమ్యూనికేషన్స్ కోస్టల్ ఏరియాలో (4) Repairs to the roads damaged in tribal areas due to landslides depending upon the traffic flows and the remainder of the cyclone damaged works. ఈ పద్ధతిలో నాలుగు వర్గాలను విభజించి ఈ ప్రాతిపదికప్పై సెలెక్టు చేయడం జరిగింది. రాష్ట్రం మొత్తం మీద ఈ రోడ్లు సెలెక్టు చేయడంలో స్ట్రిక్టుగా ఈ ప్రాతిపదికను దృష్టిలో ఉంచుకొని సెలెక్టు చేయడం జరిగిందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఎక్కడయినా గౌరవ సభ్యుల దృష్టికి ఏదయినా ఒక రోడ్డు అనవసరంగా ఈ ప్రాతిపదికకు విరుద్ధంగా తీసుకోబడ్డదని వారు ఒకవేళ నాకు రాసితెల్పితే తప్పకుండా దానిని పరిశీలన చేసుకొని దాని విషయంలో తగు విధమయిన చర్యతీసుకోడానికి ఆదేశాలు ఇస్తానని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. మహీధర్‌రెడ్డి:- కొంత భాగము తీసుకోడానికి కారణం ఏమిటని అడిగాము. దానికి సమాధానం లేదు.

శ్రీ జి. వెంకటరెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు మహీధర్‌గారి ప్రశ్నకు సమాధానం రాలేదు. కోస్టల్ ప్రాంతాల్లో 10 కి.మీ. లోపు ఉన్న రోడ్లు లేదా 5 కి.మీ. లోపు ఉన్న తుఫాను ప్రాంతాలలో తుఫాను తాకిడికి గురయిన రోడ్ల మరమ్మత్తు కార్యక్రమం తీసుకోవాలనే నిర్ణయం ఉంటే ఎందుకు ఈ రోడ్లు తీసుకోవడం లేదని అడుగుతున్నాను. రెండవది ఎంత దూరం రోడ్లను తీసుకోవడం జరిగింది ఈ కోస్తా ప్రాంతంలో? మూడవది ఒక సి.డి. వర్క్ టేకప్ చేస్తున్నారు. అటూ ఇటూ రోడ్డు లేదు. సి.డి. వర్క్ మధ్యలో టేకప్ చేస్తున్నారు. ఇటువంటి సంఘటనలు చాలా ఉన్నాయి. బ్రిడ్జిలు టేకప్‌చేయాలి. ఇదివరలో స్పెసిఫిక్‌గా చీఫ్ ఇంజనీర్‌గారికి, మంత్రిగారికి రిప్రజెంటేషన్ ఇచ్చాము. ఈ విషయములో వెంటనే కన్‌సిడర్ చేయాలి. చిన్నగంజామ్ ప్రాంతంలో ఏమయినా ప్రయత్నాలు చేస్తున్నారా?

మిస్టర్ స్పీకర్:- సి.డి. వర్క్ అయిన తరువాత ఆటోమేటిక్‌గా రోడ్డు అవుతుంది.

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– అధ్యక్షా, మొత్తం కోస్తా ప్రాంతంలో ఈ స్కీమ్ క్రింద రోడ్ల విషయంలో గౌరవసభ్యులు అడిగిన దానికి 525 రోడ్ల వర్క్సుకి అవార్డు చేయడం జరిగింది· మొత్తం కాంట్రాక్ట్ వాల్యూ రూ· 131 కోట్ల 62 లక్షలని మనవి చేస్తున్నాను· ఇకపోతే ప్రకాశం జిల్లాలో సంబంధించి మొత్తంగా 61 వర్క్సు శాంక్షన్ చేయడం జరిగింది· దీనిలో 60 వర్క్సు ఇప్పటికి ఎన్ట్రస్ట్ చేయడం జరిగింది· 11 కోట్ల 56 లక్షల రూపాయల ఖర్చుతో ప్రకాశం జిల్లాలో ఈ రోడ్ల కార్యక్రమం చేపట్టడం జరిగింది· ఇప్పటివరకూ జరిగిన పనిలో 60 పనులు మొత్తం ఎన్ట్రస్ట్‌చేసి గ్రౌండ్‌చేయడం జరిగిందని, ఒక్క వర్క్ విషయంలో అక్కడ ఒకటి 'కార్ట్‌ట్రాక్' ఉండడంవల్ల రెండు గ్రామాల మధ్య ల్యాండ్ ఎక్విజిషన్ చేయవలసిన అవశ్యకత ఏర్పడింది· దానికి సంబంధించి స్థానిక శాసనసభ్యులు ఇది పంట పొలాలలో వరి పొలాలలో పోతున్నందువల్ల దానిని తీసి వేయడానికి ఒప్పుకోవడం జరిగిందని మనవిచేస్తున్నాను· ఎక్కడ ఏది జరిగినా ఒక ప్రాతిపదిక ఉంటుంది· దానికి సంబంధించి ఏదయితే నాలుగు గైడ్‌లైన్స్ చెప్పానో, ఆ ప్రాతిపదిక మీద ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది· ఎక్కడయినా ఏదయినా డీవియేషన్ ఉంటే మళ్ళీ గౌరవసభ్యులకు మనవిచేస్తాను· Let them bring it to my notice. I am prepared to set the matter in order.

శ్రీ కె·వి· కొండారెడ్డి:– అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో సి·ఇ·ఆర్·పి· వర్క్సు క్రింద ఎన్ని కి·మీ· తీసుకొన్నారు? ఈ నిడివిగల రోడ్లు కొంత భాగం తీసుకొని కొంత భాగం ముఖ్యమయిన రోడ్లు వదిలిపెట్టారు· అది ఎప్పుడు పూర్తిచేస్తారు? మాకు తెలిసి నంతమటుకు సి·ఇ·ఆర్·పి· వర్క్సు ఇంతవరకూ మొదలుపెట్టలేదు· తొందరలో మొదలు పెట్టడానికి ప్రభుత్వం చర్యతీసుకొంటుందా? లేదా?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– అధ్యక్షా, నేను జవాబు చెప్పాను· ప్రకాశం జిల్లాలో సి·ఇ·ఆర్·పి· వర్క్సు క్రింద రోడ్లలో 61 రోడ్లు తీసుకోబడ్డాయి· ఖచ్చితమైన వివరాలు నా వద్ద లేవు· నేను గౌరవసభ్యులకు తరువాత వ్రాసి తెలుపుతాను· ఈ 61 రోడ్లలో 60 రోడ్లు ఆల్‌రెడీ గ్రౌండెడ్ ఎంత డబ్బు చెప్పాను, ఎంత ఖర్చు అయ్యిందో మనవిచేశాను· ఆ ఒక్క రోడ్డు ఎందుకు వదిలారో· చెప్పాను·

శ్రీ సిపాయి· రామచంద్రారావు (తాళ్ళరేవు):– అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లా కోస్తా ప్రాంతంలో ప్రపంచ బ్యాంక్ నిధులతో చేపట్టిన రోడ్లు చాలావరకూ అసంపూర్తిగా ఉన్నాయి· మా జిల్లావీ ఇందులో ఉన్నాయి· ఆ రోడ్లకూ, మిగతా రోడ్లకు గ్రాంట్లు ఇస్తారు అనేది ఒకటి· తాళ్ళరేవు మా నియోజకవర్గంలో బ్రిడ్జికి, మా జిల్లాకు, ఇదే రకంగా కార్పొపల్లి రోడ్డు ఈ రెండు రోడ్లు అసంపూర్తిగా ఉన్నాయి· వాటికి గ్రాంట్లు ఇచ్చే అవకాశం ఉందా? రెండవది ఈ రోడ్లు వేస్తామన్నారు· దీనికి రూ· 137 కోట్ల దాదాపు ఖర్చు చేస్తామన్నారు· దీనిని మెయిన్‌టెయిన్ చేయడానికి భవిష్యత్తులో రోడ్లకు మరమత్తులు చేయడానికి మీరు ఏమి ఆలోచించారు? మీరు వేయబోయే రోడ్లకు, భవిష్యత్తులో రిపేర్లు చేయడానికి గ్రాంట్లు ఇచ్చే అవకాశం ఏమైనా ఉందా? దాని వివరాలు తెలియజేయాలని మనవిచేస్తున్నాను·

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, గౌరవసభ్యులను, తప్పుపట్టడంలేదు. సరయిన ప్రశ్న అడిగితే జవాబు చెబుతాను. ఆయన మొత్తం చెప్పిన దానిలో రోడ్ల మెయిన్‌టెనెన్స్‌కి ఏమి ఇస్తారని అడిగారు. ఇప్పుడు రోడ్లు వేస్తాము అంటే అప్పుడే మేయిన్‌టెనెన్స్ గురించి ఆలోచిస్తే ఎలా సార్.

(అంతరాయం)

Let us complete the roads. Later on, we can think about it.

8.40 ఉ. శ్రీ జి.వి. శేషు:– అధ్యక్షా, ఈ సి.ఇ.ఆర్.పి. నిధులు రావడం అనేది చాలా సంతోషకరమైన విషయం, కాని కంచే చేనుమేస్తే అన్నట్టు ఈ నిధులు రావడం సంతోష దాయకంగానే ఉన్నా రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. ఇతర మంత్రులు కూడా పర్యవేక్షణ చేశారు. మనీ అలాట్ చేయడం ఒక ఎత్తు అయితే ఆ రోడ్లను సరైన పద్ధతిలో వేస్తున్నారా, లేదా అనేది, సూపర్‌విజన్ కూడా మరో ఎత్తు. అని మనవిచేస్తున్నాను. మరి మనము తెచ్చిన నిధులు ప్రజలు చూసేటప్పుడు....

మిస్టర్ స్పీకర్:– నేను మాట్లాడమన్నది క్వశ్చన్ మీద కాని డిమాండ్ల మీద అనలేదు. That is not a question.

Sri D.K. Samarasimha Reddy:- The Hon'ble Member appears to be very much agitated about the quality of the work. That is understood. I can assure the Hon'ble Member that there will be no compromise with quality. If any deviation is effected at any stage, severe action will be taken in this regard. Let him bring it to my notice.

శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ):– అధ్యక్షా, మంత్రులకు సలహా ఏమంటే దయచేసి సభ్యులు ఇన్‌ఫర్‌మేషన్ అడిగినప్పుడు కొంచము ఓపికతో, బాధ్యతతో ముఖ్యమైన ప్రశ్నలు వచ్చినప్పుడు పంచాయితీరాజ్‌కానీ, సి.ఇ.ఆర్.పి. వంటి వాటి మీద రిప్లయి చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

Sri D.K. Samarasimha Reddy:- Sir, do you agree with the view of the Member.

Sri G. Venkata Reddy:- We did not get a specific answer from the Minister whether the incomplete roads already undertaken are going to be completed. The Minister has given reply that they have not deviated from the conditions and the guidelines issued by the Government. But, they have taken up

the Panchayathi Raj roads with the collusion of the Officers. They did not consult the representatives of the public at the time of selection of the roads.

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- ఇద్దరు ప్రశ్నలు వేయడం జరిగింది ఎవరి ప్రశ్నకు సమాధానం చెప్పమంటారు· శ్రీ రఘుమారెడ్డిగారు వారి అభిప్రాయాం వ్యక్తం చేశారు· ఆ అభిప్రాయం, సలహాలు తమకు అంగీకారమేమో తెలిపితే తరుపరి నేను చెప్పగలను· ఇక రెండవది వెంకటరెడ్డిగారు అడిగినది· నా జవాబు ఒకటే ఇది నిర్ణయించుకోవడంలో కానీ సెలెక్టు చేసుకోవడంలో ఒక ప్రాతిపదిక నిర్ణయించడం జరిగింది· ఈ ప్రాతిపదిక ఎట్టి పరిస్థితులలోను డివియేట్ చేయవలసిన అవశ్యకత, అవసరం లేదు, చేయరాదని అధికారు లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది· స్పెసిఫిక్‌గా అయినా వారి ప్రశ్నతో ఈరోజు ఈ విషయంలో డివియేట్ చేయడం జరిగిందని చెపితే నిజంగా డివియేట్ చేయబడితే తప్పకుండా చర్యతీసుకొంటాను· దీనిలో పెద్ద, చిన్న నిమిత్తం లేదు· చర్య తీసుకోవడంలో ప్రభుత్వం వెనుకకు పోదని మనవిచేస్తున్నాను·

## కృష్ణా, గోదావరి లోయల అభివృద్ధికి సమగ్ర పథకం

22-

*7089-సర్వశ్రీ పి· నాగేశ్వరరావు (ఖమ్మం), సి· విఠల్‌రెడ్డి (నర్సాపూర్), జి· యాదగిరిరెడ్డి (రామన్నపేట), కె· టిక్కం (బూర్గంపహాడ్), వి· నారాయణరావు (మునుగోడు), డి· చినమల్లయ్య (ఇందుర్తి):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో తరచుగా తుఫానుకు, వరదలకు దెబ్బతింటున్నట్టి కృష్ణా, గోదావరిలోయ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి 2,500 కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందిస్తున్నదని 7-5-1992 తేదీనాడు ముఖ్యమంత్రిగారు ప్రకటించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, సదరు ప్రణాళిక అంచనాల వివరాలేమి; ఏ విధంగా నిధులను సేకరించినారు?

ముఖ్యమంత్రి తరఫున ఆర్థిక శాఖామంత్రి (శ్రీ కె· రోశయ్య):- (అ) అవునండీ·

(ఆ) కృష్ణా, గోదావరి లోయ ప్రాంతాలలో చేపట్టాలని ఉద్దేశించిన ప్రాజెక్టు వ్యయం రూ· 2621·96 కోట్లు కాగలదని రాష్ట్ర ప్రభుత్వం మొదట్లో తెలియజేసింది· సహాయాన్ని పొందటానికి వీలుగా ఈ ప్రాజెక్టును ప్రపంచ బ్యాంకు గ్రూపుకు సమర్పించాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది· కేంద్ర ప్రభుత్వంతోనూ, ప్రపంచ బ్యాంకు గ్రూపుతోనూ చర్చలు జరిగిన పిదప మాత్రమే ప్రాజెక్టుకు అందే ఆర్థిక సహాయపు అంతిమ వివరాలు తెలియవస్తాయి· అయినప్పటికీ ప్రతిపాదిత పథకాలు బహురాష్ట్ర ప్రాజెక్టులో

భాగంగా చేరివుంటాయి. మన రాష్ట్రానికి సంబంధించి, ప్రాజెక్టు సహాయ వాటాను సుమారు రూ. 600 కోట్లకు పరిమితంచేసే అవకాశం లేకపోలేదు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, సమగ్రమైన అభివృద్ధి పథకాల క్రింద మొదట్లో రూ. 2621.96 కోట్ల పథకం తయారుచేశారు. దానిని ఆరువందల కోట్లకు ఎందుకు తగ్గించవలసిన పరిస్థితి వచ్చింది? ఆ పథకాల వివరాలు, లక్ష్యాల వివరాలతో మంత్రిగారు చెపుతారా? వెంటనే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడానికి ఏమైనా చర్యలు తీసుకొంటున్నారా?

శ్రీ కె. రోశయ్య:- గౌరవనీయులైన సభ్యులు అడిగిన ప్రశ్నకు సూటిగా కాదు కానీ కొంచెం బ్యాక్‌గ్రౌండ్ చెప్పవలసివుంటుంది. కేంద్ర ప్రభుత్వం Integrated action plan for the development of Cauvery and Krishna deltas to mitigate the impact of floods and improvement of canals. మొదట ప్రారంభించారు. దానిని మొదట దక్షిణాది రాష్ట్రాలకు ఆలోచన చేశారు. తరువాత ఒరిస్సాను చేర్చుకున్నారు. ఇది మన రాష్ట్రానికే పరిమితమైనది కాదు. ఇది మూడు నాలుగు రాష్ట్రాలకు సంబంధించినది. అంతిమంగా ఎట్లా చేస్తారో తెలియదు. ఈ స్కీమ్‌తో సాధ్యమైనంత హెచ్చు తోడ్పాటు పొందాలనే ఉద్దేశ్యంతో చాలా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. కేవలం కోస్తా తీర ప్రాంతములోనే కాకుండా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు హైదరాబాదు సిటీ, రంగారెడ్డి జిల్లాలు తప్పించి రంగారెడ్డి జిల్లాను కలపమని క్యాబినెట్‌లో తీర్మానం చేయడం జరిగింది మూడు రీజియన్స్‌లో ఈ పథకాన్ని దృష్టిలో పెట్టుకొని సమగ్రమైన అభివృద్ధి సాధించాలని ప్రయత్నం చేస్తున్నాము. అయితే వరల్డ్ బ్యాంక్ అసిస్టెడ్ ప్రాజెక్ట్ ఏది అయినా అప్పర్ సీలింగ్ రూ. 15 వందల కోట్లకు మించి ఉండదు. అయినప్పటికి మనము లిబరల్‌గా ఎస్టిమేషన్ ఇస్తున్నాము. 15 వందలకే పరిమితముచేసి, మన రాష్ట్రానికే కాకుండా ఇంకా రెండు మూడు రాష్ట్రాలకు సరిపోతే, మన షేరు బహుశా 6 వందల కోట్లకు దాటి ఉండకపోవచ్చునని సూచనప్రాయంగా మనవిచేస్తున్నాను. ఇది ప్రాథమిక దశలో ఉందని కూడా మనవిచేస్తున్నాను. మనము కొన్ని ఎస్టిమేషన్స్ తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాము. అక్కడ స్క్రూటినైజ్ అయిన తరువాత పోస్టు చేయవలసిన అవసరంవుంది. వారికి కావలసిన డీటెల్స్ నా దగ్గర ఉన్నాయి. అవన్నీ ఇక్కడ చదవాలంటే సమయం ఎక్కువ అవుతుంది కాబట్టి చదవాల్సిన అవసరం లేదనుకుంటాను.

శ్రీ జి. యాదగిరిరెడ్డి:- అధ్యక్షా, కృష్ణా, గోదావరి నదులలో తుఫాను వచ్చినప్పుడల్లా జలప్రళయంతో తీరప్రాంత రైతుల వేలాది ఎకరాల పంటలు నష్టమైపోతున్నాయి. అవి గవర్నమెంటు వారు వేసే అంచనాలకు మూడు ఇంతలు నాలుగు ఇంతలు నష్టపడే సంఘటనలు చూస్తున్నాము. తుఫాను వచ్చినప్పుడల్లా వ్యవసాయ కార్మికులు పేద ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారు. దీనిని పరిరక్షించడానికి ఇతర రాష్ట్రాలతో ముడి పెట్టడం జరిగింది. మన రాష్ట్రంలో కృష్ణా, కావేరీ లోయ ప్రాంతాలలో పనులు చేపట్టి సస్యరక్షణ కల్పిస్తారా? తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, మొదట కేంద్ర ప్రభుత్వం వారు కృష్ణా, కావేరీ ఈ రెంటినీ అభివృద్ధి చేయడానికి ఆలోచన చేశారు· ఆ ప్లాన్‌లో ఒక భాగంగానే ఫ్లడ్ కంట్రోల్ అండ్ మేజర్ ఇరిగేషన్ అండ్ మీడియం ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్·అండ్·బి· రోడ్లు, నేషనల్ హైవేస్, రోడ్స్ అండ్ కమ్యూనికేషన్, మునిసిపల్ సర్వీసెస్, రూరల్ వాటర్ సప్లయి స్కీమ్, హౌసింగ్, ఫ్లడ్ కంట్రోల్ ఇవన్నీ కాంప్రెహెన్సీవ్‌గా అన్ని రంగాలను దాదాపు అన్ని ప్రాంతాలకు వచ్చేటట్లు చేస్తున్నాము· వారికి కూడా తెలుసు 1990 మే, 9,10 తారీఖు 8· లలో తుఫానువల్ల కలిగిన బీభత్సం అపారంగా ఉంటే దానిని మిటిగేట్ చేయడానికి వారు ఉ ప్రపంచ బ్యాంకు అసిస్టెన్సు అడిగారు· ఉదారంగా రూపాయి వేల్యూ తగ్గినా కూడా వారు 950 కోట్ల రూపాయలు రమారమి సహాయం అందిస్తూ ఉన్నారు· ఆ సహాయంతో తీర ప్రాంతాల్లో ఇరిగేషను సౌకర్యాలూ, మురుగునీటి పారుదల సౌకర్యాలు, భవనముల మరమ్మత్తులూ, రోడ్లు ఇవన్నీ బాగు చేయడం పెద్ద ఎత్తున జరుగుతూ ఉంది· వీటిని పథకం ప్రకారం 1993 డిశెంబరు నాటికల్లా పూర్తిచేయాలని పట్టుదలతో ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నది· అవి సకాలంలో, సత్వరంగా పూర్తిచేస్తామని తమకు మనవి చేస్తున్నాను·

శ్రీ డి· చినమల్లయ్య:– అధ్యక్షా, గౌరవనీయ ముఖ్యమంత్రి 7–5–92 నాడు కృష్ణా, గోదావరి లోయ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి గురించి 2,600 కోట్ల రూపాయల కార్యక్రమాన్ని చేపడుతున్నామని ప్రకటించారు· మంత్రిగారి సమాధానం ప్రకారం ఈనాటి వరకు ప్రతిపాదనలు తయారకాలేదు, అంటే ఏడు మాసాలు అయినప్పటికీ మంత్రివర్గం ప్రతిపాదనలు తయారుచేయకుండా ఉంది· మళ్లీ మనకు ప్రపంచబ్యాంకు నుండి ఆమోదం ఏనాటికి వచ్చేది, కార్యక్రమాలు చేపట్టేది ఎప్పటికి? ఇప్పటికి అయినా ప్రతిపాదనలు చేపట్టి మనకు వచ్చేటువంటి డబ్బు రాబట్టే ప్రయత్నం చేయగలరా? వచ్చే 600 కోట్ల రూపాయల నుంచి మేము ప్రత్యేకంగా, స్పెసిఫిక్‌గా అడుగుతున్నది ఏమిటంటే కృష్ణా లోయ ప్రాంత సమగ్ర అభివృద్ధికి తగు డబ్బు కేటాయిస్తారా?

మిస్టర్ స్పీకర్:– ఒకటి స్పెసిఫిక్‌గా అడిగారు· ఒకటి జనరల్‌గా అడిగారు·

శ్రీ కె· రోశయ్య:– ఏ రకమైన కాలయాపన లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాలు చేపట్టడానికి చాలా పట్టుదలతో ప్రయత్నాలు చేస్తున్నది· అంచనాలు ప్రాథమిక దశలోనే ఉన్నాయి· రాష్ట్ర ప్రభుత్వం 7–5–92న మంత్రివర్గ సమావేశంలో, ఇందులో రంగారెడ్డి జిల్లా కూడా ఉంది· దాన్ని కూడా చేర్చండని సమాచారం వస్తే చేర్చాము· అన్ని వివరాలు అందులో ఉన్నాయి, అంటే ఏ సెక్టారుకు ఎంత పెట్టాలి ఏమిటన్నది ఉదాహరణకు శ్రీకాకుళం దగ్గర నుంచి నెల్లూరు వరకూ తీసుకుంటే ఇప్పుడు నేను చెప్పినటువంటి వివిధ రకాల పనుల నిమిత్తం అంచనా రూ· 910 కోట్ల 77 లక్షల 4 వేలు అవుతుంది· అలాగే రాయలసీమలో చిత్తూరు, అనంతపూర్, కడప, కర్నూలు జిల్లాల్లో 516 కోట్ల రూపాయల 33 లక్షల 38 వేలు, అలాగే తెలంగాణా జిల్లాల్లో రంగారెడ్డి జిల్లాతో కలిపి 1174 కోట్ల 28 లక్షల 90 వేల రూపాయలు తిగిరి ప్రపంచ బ్యాంకు వాళ్లు పోస్టుచేస్తే ఈ స్కీములో మనకు ఎంత వస్తుంది? ఇవన్నీ ప్రాథమిక అంచనాలు·

అయితే గవర్నమెంటాఫ్ ఇండియాతో మాట్లాడినప్పుడు మనకు ఏమేరకు ఫ్రొసీడౌన్ అవుతాయి అన్నది ఆధారపడి ఉంటుంది. ఒకమాట రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో, శ్రద్ధతో ఈ స్కీముని మనం పుష్‌చేసి మనకు వచ్చే సహాయంతో అభివృద్ధి చేసుకుందాము, ప్రయత్నం చేసుకుందామని మనవిచేస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్ (నర్సంపేట):– అధ్యక్షా, ఈ స్కీములో ఇదివరకు మనం ఆలోచించిన ఇచ్చంపల్లి, ధవళేశ్వరం, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ కూడా చేరి ఉన్నాయా లేదా? ఇప్పుడు 600 కోట్ల రూపాయలు సుమారుగా మనకు వచ్చే షేరు. కాబట్టి దీనితో మీరు ప్రతిపాదించే స్కీము యొక్క స్థూల వివరాలు స్కీములు సభకు అందిస్తారా? ఈ మధ్యన ఈ గోదావరి నీరు తెలంగాణా ప్రాంతాల్లో మాగ్జిమమ్‌గా ఉపయోగపడిన నీరు అంతా వివిధ రకాల పేర్లతో ఇతర ప్రాంతాలకు తరలించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఒక ఆందోళన ఉంది అలాంటి అవకాశం లేకుండా చేస్తారా?

శ్రీ కె. రోశయ్య:– వారు చెప్పినటువంటి ఆందోళన ఉన్నది. దీన్ని కూడా దృష్టిలో పెట్టుకుని మూడు ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. రెండోది 600 కోట్ల రూపాయలు అయినప్పుడు ఏమేమిటని వివరాలన్నీ అడిగారు. ఉదాహరణకు ఏఏ స్కీమ్స్‌కు మనకు ప్రపంచబ్యాంకు ఎంతెంతని అనుమతి, మినహాయింపు యిస్తారో మనకు తెలియదు. ఫర్ ఇన్‌స్టెన్స్ హౌసింగు కూడా కలిపాము. గవర్నమెంటాఫ్ ఇండియా ఒప్పుకుంటుందో లేదో తెలియదు. అందువల్ల ఏ సెక్టారుకు వాళ్ళు సహాయం ఎంత యిస్తారనేది వాళ్లతో చర్చించిన తరువాతనే తెలుస్తుంది.

శ్రీ యం. ఓంకార్:– ఇంతవరకు ఆలోచించిన ఇచ్చంపల్లి, ధవళేశ్వరం అన్నీ కలిసా?

శ్రీ కె. రోశయ్య:– అన్నీ కలిసి ఉన్నాయండీ.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, చాలా చిత్తశుద్ధితో, శ్రద్ధతో ఈ ప్రాజెక్టు చేస్తున్నామని శ్రీ రోశయ్యగారు చెప్పారు. నాకు తెలిసినంతవరకూ చిత్తశుద్ధితో చేసేదేమీ లేదు. ఈ ప్రాజెక్టు గాలిలో మాత్రమే ఉంది. అది మనకు చాలా స్పష్టంగా తెలుస్తోంది. ప్రశ్న చూడండి ముఖ్యమంత్రిగారు అనౌన్స్‌మెంటు చేశారా? వారికి వాస్తవం తెలుసా? డిటేల్స్ అడిగాము. "The final details of the project financing will only emerge after discussions are held with the Government of India". అన్నారు. అధ్యక్షా అవన్నీ ఫైనల్ైజు అయితే తప్పు ఏమీ కాదు. వారు అడిగితే ఇందులో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు ఉందనీ, ఇచ్చంపల్లి, పోచంపల్లి, గోదావరిలో ధవళేశ్వరం, పోలవరం ప్రాజెక్టుల ప్రాంతాల అభివృద్ధికానీ, ప్రాజెక్టులు లేవు ఇందులో. ఇది మీరు....

శ్రీ కె. రోశయ్య:– ఆయా ప్రాంతాల అభివృద్ధికే గానీ ప్రాజెక్టులు లేవు ఇందులో.

శ్రీ వి. నాగేశ్వరరావు:- అందుకని సార్, స్కీమ్‌కి సంబంధించింది. గోదావరి క్రింద ప్రాంతాలూ, కృష్ణా క్రింద ప్రాంతాల్లో డివాస్టేషన్ ఏమైనా కవర్ అవుతాయని, ప్రాజెక్టు ప్రిలిమినరీ స్టేజ్ అత్యంత ప్రాథమిక దశలో ఉన్నదని, ఏదో పబ్లిసైడ్ చేస్తున్నట్లున్నది. మనకు ఏదో 2,500 కోట్ల రూపాయలు ప్రపంచ బ్యాంకు సహాయం యిస్తున్నట్లు, అందులో ఆంధ్రదేశానికి 600 కోట్ల రూపాయలు వస్తున్నట్లు చెబుతున్నారు. మీరు ఇలా చెప్పవలసిన అవసరంలేదు. ఇది ఫైనలైజు అయిన తరువాత చెపితే బాగుంటుంది. ఒకవేళ ఏదైనా ఉంటే ప్రజలకు చెప్పడానికి పేపర్లు, స్కీములు కూడా సభా సమక్షంలో పెడితే బాగుంటుందని, ఇన్‌ఫర్మేషన్ కావాలండీ, దీని గురించి గవర్నమెంటుతోనూ, సెంట్రల్ గవర్నమెంటుతోనూ, ప్రపంచ బ్యాంకుతోనూ ఇంతవరకూ ఏమైనా చర్చించారా? ఒకవేళ జరుగకపోతే ఇకముందు జరుపుతారా? సభా సమక్షంలో చెప్పండి.

శ్రీ కె. రోశయ్య:- వారు చెప్పినటువంటి సూచనతో నూటికి నూరుపాళ్లు ఏకీభవిస్తున్నాను. ఏదో పెద్ద ఆశ కలిగించాలని కాదు. కొన్ని సందర్భాలలో దాని గూర్చి ప్రయత్నం చేస్తున్నాము అంటే దానికి అనుకోకుండా విస్తృత ప్రచారం కూడా వస్తుందని అలా చెప్పడం జరిగింది. మొదట్లోనే నేను చెప్పాను ఇది ప్రాథమిక దశలో ఉంది. ఇంకా ఏమీ షేప్ తీసుకోలేదు. భారత ప్రభుత్వంతో కొంత చర్చించాము, ప్రపంచ బ్యాంకుతో మాట్లాడాలి. తరువాత వాళ్లు ప్రపంచ బ్యాంకును ఫోర్స్‌చేయాలి. అయితే మీకు మరోసారి చెబుతున్నాను. ఇది చిత్తు అంచనా మాత్రమే. మన వూహతో ఇలా అయితే బాగుంటుందని. ఇందులో రహస్యం ఏమీ లేదు మేము ప్రభుత్వమునకు కూడా తెలియజేస్తాము.

## పాఠశాలలులేని మారుమూల ప్రాంతములు

23-

*7309-సర్వశ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్), డి. రాజగోపాల్ (ఆచంట), కె. రాములు (ఇబ్రహీంపట్నం), బి. వెంకటేశ్వరరావు (మధిర), పి. రామయ్య (నిడుమోలు):- ప్రాథమిక, సెకండరీ విద్యాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో పాఠశాలలులేని మారుమూల గ్రామాలు అనేకమున్న విషయం వాస్తవమేనా; అయినచో వాటి సంఖ్య ఎంత;

(ఆ) అట్టి గ్రామాలలో పాఠశాలలను ప్రారంభించుటకు తీసికొనదలచిన చర్యలేవి?

ప్రాథమిక, సెకండరీ విద్యాశాఖామంత్రి (డా. వి.వి. రంగారావు):- (అ) అవునండీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 4650 నివాస స్థానాలలో ప్రాథమిక పాఠశాలలు లేవు.

(ఆ) 1993-94లో 2361 నివాస స్థానాలలో ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయడమవుతుంది. మిగిలిన 2289 నివాస స్థానాలకు సంబంధించి, 1994-95లో

ఆయాచోట్ల ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. భవిష్యత్తులో దశల వారీగా అన్ని నివాస స్థానాలలో ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయడానికి శాఖవద్ద రెండు మార్గాలు ఉన్నాయి. అవేవంటే:–

1. శాఖ ద్వారా ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించడం;

2. నెలకు రూ. 350/–ల గౌరవ వేతనంతో రిజిష్టరు టీచర్లను ఈ నివాస స్థానాలలో పాఠశాలలు ప్రారంభించడానికి అనుమతించడం;

రెండవ పథకాన్ని భారత ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నది.

శ్రీ యస్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, 350 రూపాయలకు పరిశీలిస్తున్నారు. 2c అంతకంటే ఎక్కువ జనాభా ఉన్నటువంటి పల్లెల్లో పాఠశాలలు ఉండాలి. చాలాచోట్ల పల్లెలలో పాఠశాలలు కావాలని ప్రతిపాదనలు వస్తున్నాయి. కనీసం 150, 200 పైగా జనాభావున్న పల్లెల్లో ఈ సంవత్సరంలో కొన్ని అయినా, యిస్తారా? మీరు రెండు రకాల స్కీముల గూర్చి చెప్పారు. ఒకటి భవిష్యత్తులో గవర్నమెంటు యివ్వవచ్చు, యిప్పుడు రిజిష్టర్ స్కీమ్స్ గూర్చి. 350 రూపాయలకు పనిచేసేవాళ్ళు ఆ ఊళ్ళో చదివిన వాళ్ళు ఉండాలి కదా? కాబట్టి ఇది సంభవం కాదు. అసలు అలాంటి చోట సింగిల్ టీచర్ కానీ, డబుల్ టీచర్ కానీ ఉండాలని చెపుతూ, ప్రాథమిక విద్య అందరికీ నేర్పాలని ఒకవైపు చెపుతూ, మన రాజ్యాంగంలో రాసుకున్న దాన్ని మనం ప్రొవైడు చేయలేకపోతే లాభం ఏమిటి? కనుక ప్రభుత్వం యిప్పటికైనా ప్రతి సంవత్సరం ఎన్ని పూర్తి చేయగలుగుతారు? ప్రస్తుతం 4,600 పైన ఉన్నాయని చెపుతున్నారు. ఇన్నేళ్ళకూ ఊరికి బడిలేదు. మీ ప్రభుత్వం వద్ద ప్రణాళిక ఉన్నదంటున్నారు, ప్రతిసంవత్సరం ఎన్ని పూర్తిచేయ్యగలరు?

·.00 డా. పి.వి. రంగారావు:– అధ్యక్షా! గౌరవసభ్యులు నా సమాధానం సాధారణంగ
ఉ. విన్నట్టులేదు. చాలా స్పష్టంగా చెప్పాను. 1993–94లో 2361 నివాస స్థానాలలో ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయడమవుతుంది. మిగిలిన 2289 నివాస స్థానాలకు సంబంధించి 1994–95లో ఆయాచోట్ల ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. మా దగ్గర ఉన్న వనరుల పరిమితిని దృష్టిలో ఉంచుకొని 1993–94లో 2361 నివాస స్థానాలలో ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయడమవుతుంది. సమాధానం స్పష్టంగా ఉంది అని భావిస్తున్నాను. క్యాలెండరు ఇయర్‌కు అకడమిక్ ఇయర్‌కు తేడా ఉంది. కనుక ఈ సంవత్సరం 2361 నివాస స్థానాలలో ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించడం జరుగుతుంది. దానితో 22 జిల్లాలలో పూర్తిచేయడం జరుగుతుంది. మిగిలిన ఒకటి రెండు జిల్లాలలో ఇంకో సంవత్సరంలో పూర్తిచేస్తాము.

శ్రీ డి. రాజగోపాల్:– అధ్యక్షా! ఈ 4,650 జిల్లాల వారీగా సభకు తెలియ చేస్తారా? జిల్లాలో ఎన్ని పాఠశాలలు పెట్టడానికి మీ దగ్గర రిపోర్టు ఉంది. పోస్టులు శాంక్షన్ చేయకుండా బడ్జెటు ఎలాట్‌మెంటు చేయడం సాధ్యం కాదు. మీరు 2361 పాఠశాలలను ఏర్పాటు చేస్తామని అన్నారు. పోస్టులు శాంక్షన్ కాకుండా ఎట్లా మీరు

చేస్తారు? సింగిల్ టీచర్సు స్కూల్సు చాలా ఉన్నాయి· అందుచేత తమరు ఈ ప్రారంభించే పాఠశాలలు అన్ని పోస్టులు కూడా మంజూరు చేస్తే ఆ పాఠశాలలు ప్రారంభిస్తారా? లేకపోతే టీచర్సు పోస్టులు మంజూరు చేయకుండా లోకల్ ఎడ్జస్టుమెంటుతో ప్రారంభిస్తారా? మీరు 350 రూపాయలు గౌరవ వేతనం పథకం ఉంది అని చెబుతున్నారు· ఎంత వ్యవధిలో గవర్నమెంటు ఆఫ్ ఇండియాతో ఆలోచించి ఈ పథకం రూపొందిస్తారు·

డా· పి·వి· రంగారావు:– మొదటి ప్రశ్నకు శ్రీకాకుళం జిల్లాలో 154 పాఠశాలలు, ఈస్టు గోదావరి జిల్లాలో 226 పాఠశాలలు····

మిస్టర్ స్పీకర్:– మీరు 23 జిల్లాల ఇనఫర్మేషన్ చెబితే ఆలస్యమవుతుంది· ఇన్ఫర్మేషన్ అందరికి పంపించండి·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చిన 45 సంవత్సరములు గడిచిన తరువాత 4,650 నివాసస్థానాలలో ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించడం సంతోషం· కాని ఒకే సంవత్సరం ఇన్ని పాఠశాలలు పెడితే నాకు అభ్యంతరము లేదు సంతోషం, వాగ్దానం నిలబెట్టుకొంటే· 100 మంది పిల్లలు ఉన్నా ఇప్పటికి ఒకే ఒక ఉపాధ్యాయుడు ఉన్న పాఠశాలలు చాలా ఉన్నాయి· అదే విధంగా వాళ్లు ప్రమోషన్ వచ్చి పోయిన తరువాత మళ్లా అక్కడ ఉపాధ్యాయులను నియమించని మాట వాస్తవమా? బాండెడె లేబరు 350 రూపాయలకు, అన్న మాట ప్రభుత్వం మానుకొని మళ్లీ బాండెడ్ లేబరును తీసుకువచ్చి పెడితే మరొకమారు కరక్టుగా ·····

డా· పి·వి· రంగారావు:- అధ్యక్షా, పెద్దలు వెంకటేశ్వరరావుగారు బాండెడు లేబరు అన్నారు అది అంతా సమంజసంగా లేదని భావిస్తున్నారు· ప్రాథమిక విద్యకు నిజమే స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా ఇంకా 4,600 పై చిలుకు నివాస స్థానాలలో ప్రాథమిక పాఠశాలలు లేకపోవడం హర్షణీయం కాదు· కాని అయితే ప్రభుత్వం పరంగా రాష్ట్రంలో ఉన్న అన్ని నివాస స్థానాలలో 2 సంవత్సరాలలో అన్ని నివాస స్థానాలలో పాఠశాలలు ప్రారంభించేదానికి పథకం ఉంది· దానికి వనరులు సమకూరుస్తున్నాము· అంతే కాకుండా రిజిస్టర్డు గ్రాడ్యుయేట్సు పథకం క్రింద అన్నీ ప్రభుత్వమే చేయడం సాధ్యం కాదు· నిరుద్యోగులైన విద్యా అర్హతలు ఉన్న ఉద్యోగంలేని ఉపాధ్యాయ వృత్తి స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నవారు ఉన్నారు· కనుక అందరి సేవలు వినియోగించుకోవడానికి ముఖ్యంగా గత సంవత్సరం నుంచి ఆలోచనలో ఉన్నది· కేంద్ర ప్రభుత్వంలో ఉన్న మానవవనరుల శాఖా అధికారులతో చర్చించిన తరువాత ఈ రిజిస్టర్డు టీచర్సు స్కీము వాళ్ళు ప్రపోజు చేయమన్నారు· కాబట్టి నిజానికి వాళ్ళు ప్రపోజ్ చేసింది 205 రూపాయలే దానిని పెంచి 350 రూపాయలు నెలకు గౌరవ వేతనం క్రింద ఇవ్వడం ఆ ఉపాధ్యాయునికి ప్రతి విద్యార్థి దగ్గర 10 రూపాయలు అదనంగా మనూలు చేసే అధికారం ఇవ్వడం, దాని వల్ల దాదాపు 600, 650 రూపాయలు వారికి వేతనం అవడానికి అవకాశం ఉంటుంది· ఇంకా మిగతా సమాచారాన్ని అనుకూలాన్ని బట్టి ప్రభుత్వం మీలును బట్టి ప్రభుత్వం మిగతా చర్యలు తీసుకొంటాము·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, గత సంవత్సరం చర్చ జరిగినప్పుడు 20 వేల మంది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఒక్కొక్క పాఠశాలలో 100 మంది

విద్యార్థులు ఉన్నటువంటి ఒకే టీచరు ఉన్నటువంటి చోట్ల చాలా ఉన్నాయి. మంత్రిగారు గతంలో చర్చ జరిగినప్పుడు చెప్పారు. అదే విధంగా ప్రమోషన వచ్చి వెళ్ళిపోయిన తరువాత పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని ఏమైనా పూర్తి చేసే ఆలోచన ఉందా? లేదా? ఇప్పటి వరకు చాలా మంది ట్రైనింగ్ అయినటువంటి అనేక మంది ఉన్నారు. నిరుద్యోగులు బజారున పడ్డారు. కొన్ని సందర్భాలలో బస్సులు కూడా దోపిడీలు జరుగుతున్నాయి. దయచేసి ఖాళీగా ఉన్నవాటిని భర్తీ చేస్తారా? సమాధానము చెప్పమని కోరుతున్నాను.

డా. పి.వి. రంగారావు:- అధ్యక్షా, 100 మంది విద్యార్థులు ఉన్నచోట, ఏకోపాధ్యయులు ఎన్నో సార్లు, కొన్ని చోట్ల ప్రమోషన మీద మిగతా చోట్లకు వెళ్ళడం జరిగింది. పాఠశాలల్లో ఖాళీలు వేలు అయినంత తొందరగా పూర్తి చేయడం జరుగుతున్నది 20 వేలు ఉపాధ్యాయల ఖాళీలు సంగతి చెప్పారు. జిల్లా సెలక్షు కమిటీలు మేము ఏర్పాటుచేసి ప్రాసెస్ స్టార్టు అయినది. వీలైనంత తొందరగా జిల్లాలో సెలక్షు కమిటిలు ఉద్యోగాల నియామకం జరిగిన తరువాత ఆయాస్థానాలలో తప్పకుండా ఉపాధ్యాయులు ఏర్పాటుకూడా జరుగతుంది. అంతేగాకుండా దాదాపు 4 వేల చోట్ల గదులు లేకుండా
1.10 డి. పాఠశాలలను నడుపుతున్నారు. ఇది హర్షదయకము అని నేను అనడం లేదు. ఆపరేషన్ బ్లాక్‌బోర్డు పథకము క్రింద అలాగే జి.డి.ఎ. నిధులతో ఏ గది లేని చోట ఒక గదిని, ఒక గది వున్న చోట రెండు గదులను ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలలో బహుశ: ఆంధ్ర ప్రదేశ్ అన్ని మారుమూల నివాస స్థానాలలో పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. గదులు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారు ఎక్స్‌ట్రా యిన్ఫర్మేషను కూడ యిచ్చారు.

శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా, ప్రాథమిక విద్యా వ్యవస్థ అస్తవ్యస్థంగా వుంది ఆ పరిస్థితులలో అన్ని గ్రామాల్లో పాఠశాలలు పెట్టి విద్యా వ్యాప్తి చేయాలనే వుద్దేశముతో ప్రశ్న అడిగితే గౌరవనీయ మంత్రిగారు చెప్పిన దానిలో కాంట్రడిక్షను వుంది. 94-95 కల్లా అన్ని చోట్ల పాఠశాలలను ఏర్పాటు చేస్తామన్నారు. ఇక్కడ ఏమిమార్గాలు చూపించారో ఒకసారి చూడండి. మొదటి మార్గానికి సెకండు ప్రయారిటీ యిచ్చి, రెండవ మార్గానికి ఫస్టు ప్రయారిటీ యిచ్చారు. కేంద్ర ప్రభుత్వముతో మాట్లాడాలి. 350 రూపాయలు యిచ్చి ఒకతనిని పెడుతారు. అయన చదువు చెబుతున్నాడా లేదా లనే అజమాయిషీ చేసే పరిస్థితి లేదు. ఈనాడు మినిమం వేజెస్ రోజుకు 25 రూపాయల చొప్పున యిస్తుంటే 350 రూపాయలు యిచ్చి పని చేయమంటే ఎట్లా చేస్తారు? ఎవరు అజమాయిషీ చేస్తారు? అజమాయిషీ లేదు.

మిస్టర్ స్పీకర్:- ఇవి అన్ని బడ్జెటు డిమాండులో మాట్లాడండి, క్వశ్చన్ వేరే వేయండి. అంతేగాని యింతసేపు అడిగితే ఎట్లా?

శ్రీ పి. రామయ్య:- 350 రూపాయలు కూలి యిచ్చి చదువు చెప్పండి అంటే ఎట్లా జరుగుతుంది.

డాక్టర్ పి.వి. రంగారావు:– వారికి ఏ విధమైనటువంటి ధర్మ సందేహం ఉండవలసిన అవసరంలేదు. ఈ కార్యక్రమం దిగ్విజయవంతంగా చేయడానికి సకల ఏర్పాట్లు చేస్తాము.

శ్రీ యం. వెంకటేశ్వరరావు (డిచ్‌పల్లి):– అధ్యక్షా, లేనిపోట యిస్తామని మంత్రిగారు ఒకమాట చెప్పారు. 194–95లో 2,289 పాఠశాలలు యిస్తామన్నారు. వాటికి ఎంత డబ్బు అవుతుంది అనేది దానికి ఇవాళ ప్రపోజలు ఉందా? లెక్కలు ఉన్నావా? ఈ సంవత్సరము అపాయింటు చేస్తామన్న వాటిలో ఎన్ని చేశారు? ఇది విద్యా విధానమునకు సంబంధించిన ప్రశ్న. సమరసింహారెడ్డిగారు కూడా వింటున్నారు. ఇది ఇద్దరికి సంబంధించివుంది. ఆపరేషన్ బ్లాక్ బోర్డు స్కీం క్రింద పోస్టింగ్స్ యిస్తే అక్కడ స్కూల్స్‌లో టీచర్సు పనిచేయడంలేదు. ఇది నేను స్పష్టంగా చెబుతున్నాను. పోస్టింగ్స్ యిచ్చిన ప్లేసెస్‌లో వారు ఉద్యోగములో జాయిన్ కావడంలేదు. మళ్లీ రాజకీయ నాయకులనో, చోటామోటా పైరవీకార్లను పట్టుకునో హెడ్‌క్వార్టర్సు దగ్గరకు వస్తున్నారు. నిజామాబాదు జిల్లాలో 200 పోస్టింగ్స్ దాదాపు వద్దు అన్న తరువాత క్యాన్సిల్ చేసిన విషయం వాస్తవమా? అది రెక్టిఫై చేయడానికి ఏమి చేస్తారని అడుగుతున్నాను.

డాక్టర్ పి.వి. రంగారావు:– అధ్యక్షా, 4,650 పాఠశాలలకు దాదాపు 44 కోట్ల 40 లక్షల రూపాయలు ఖర్చు అయ్యే అవకాశం ఉంది. దానికి అనేక మార్గాలు ఏర్పాటు చేస్తున్నాము. ఎక్స్‌పెండిచర్ జస్ట టు స్టార్ట్ విత్ 8 కోట్ల 88 లక్షల 15 వేలు ఖర్చు అవుతుంది. 5 సంవత్సరాలలో 44 కోట్ల 40 లక్షలు ఖర్చు అవుతుంది. వెంకటేశ్వరరావుగారు అడిగిన మరో ప్రశ్నకు – ఉపాధ్యాయులు పనిచేయడం లేదనే విషయం మా దృష్టికి వస్తే, ఎవరు తీసుకువచ్చినా, తప్పకుండా ఆ పాఠశాలల్లో ఉపాధ్యాయులు పాఠాలు చెప్పే ఏర్పాటు చేస్తాము. కాని కొన్నిసార్లు యం.ఎల్.ఎ.లు చేయడంవల్ల టీచర్సు పని చేయడంలేదు అన్నారు.

శ్రీ యం. వెంకటేశ్వరరావు:– నేను చెప్పేది వినండి. ప్రభుత్వములో ఎవరిది బాధ్యత?

మిస్టర్ స్పీకర్:– మీరు కూర్చోండి.

శ్రీ యం. వెంకటేశ్వరరావు:– ఎంతో ఆవేదనతో చెబుతున్నాను. ఇదేమిటి? చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లు?

మిస్టర్ స్పీకర్:– 9–30 గంటలు అయిపోతుంది. ఇలాగే క్వశ్చన్స్ అడుగుతూ పోతే, ఇదే ప్రశ్నకు, ఎట్లా?

శ్రీ యం. వెంకటేశ్వరరావు:– ఇచ్చిన జి.ఓ.లు పాటించకపోతే ఎట్లా? ప్రభుత్వం జి.ఓ. యిచ్చింది, దానిని వదిలిపెట్టి క్యాన్సిల్ చేస్తారా?

మిస్టర్ స్పీకర్:– కూర్చోండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– అధ్యక్షా, 4,650 గ్రామాల్లో పాఠశాలలు లేవు అంటే – ప్రాథమిక విద్య గురించి రాజ్యాంగ ఆదేశిక సూత్రాలలో చెప్పినప్పటికీ, పాఠశాలలు ఇన్ని గ్రామాల్లో లేకపోతే ప్రజా ప్రతినిధులు తలలు వంచుకోవలసిన అవసరం ఉంది. మంత్రిగారి సమాధానములో యింకా రెండు సంవత్సరాలు తీసుకుంటామని చెబుతున్నారు. దానిని హర్షించమంటున్నారు. ఇది హర్షదాయకం కాదని చెబుతున్నాను. మంత్రిగారి యిబ్బంది వారికి ఉండేది వారికి ఉంది. రాఘవరెడ్డిగారు సంవత్సరం క్రితం వేయవలసిన ప్రశ్న సంవత్సరం తరువాత వేయడం జరిగింది. నిధులను బట్టి పాఠశాలలను ప్రారంభం చేస్తామని మంత్రిగారు చెబుతున్నారు. ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. గౌరవనీయ మంత్రి డాక్టర్ పి.వి. రంగారావుగారు సంశయంగా సమాధానం యిచ్చారు. బడ్జెటు ముఖ్యమంత్రిగారి మీద ఆధారపడి ఉంటుంది. ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఇది చాలా అవమానకరమైనటువంటి విషయం. లిట్రసీ ప్రోగ్రాం క్రింద
1.20 పి. కేంద్ర ప్రభుత్వం కొన్ని జిల్లాలకు 5 కోట్లు ఇస్తే అది పెద్దల కోసం ఖర్చు చేశాము. పెద్దల కోసం ఇన్ని కోట్లు ఖర్చు చేశాం. పంచాయతీరాజ్ జి.ఓ.లు మిగిలిన జి.ఓ.లు ఉపయోగించి గ్రామ గ్రామానికి పెద్దల కోసం తీసుకొనిపోతున్నాము. ఒక సంవత్సరం లోగా ఈ రాష్ట్రవ్యాప్తంగా బడి లేకుండా ఏ గ్రామం ఉండడానికి వీలులేదనే ఎస్యూరెన్సు ముఖ్యమంత్రిగారు రాష్ట్ర ప్రజలకు ఇవ్వాలి. దానివల్ల నమ్మకం కలుగుతుంది. ప్రభుత్వానికి కూడా గౌరవం పెరుగుతుంది. ఇంకా 2,3 సంవత్సరాలు అంటే హాస్యాస్పదంగా ఉంది. ఈ సంవత్సరం బడ్జెటులో నిధులు కేటాయించి ఇన్ని గ్రామాలలో పాఠశాలలు ప్రారంభిస్తామని మంత్రిగారు చెప్పాలి. క్వాలిఫైడ్ టీచర్సు విషయం ఒకటి ఉంది. జిల్లాలలో సెలక్షను కమిటీలు పెడతామని మంత్రిగారు అంటున్నారు. గత 3 సంవత్సరాల నుంచి సెలక్షను కమిటీలు పెడతామనే సమాధానం చెబుతున్నారు. ఇప్పుడున్నటువంటి క్వాలిఫైడ్ టీచర్సును వెంటనే అబ్‌జార్బుచేసి ఇన్ని గ్రామాలలో పాఠశాలలు ప్రారంభిస్తామని ముఖ్యమంత్రిగారు ఈ సభకు ఎస్యూరెన్సు ఇవ్వడం ద్వారా ఈ ప్రభుత్వానికి గౌరవం పెరుగుతుందని మనవిచేస్తున్నాను.

డాక్టర్ పి.వి. రంగారావు:– అధ్యక్షా, గత 5 సంవత్సరాలలో కేవలం 3,800 స్కూల్సు తెరిస్తే గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు మాట్లాడలేదు. ఒక్క సంవత్సరములో 4,650 పాఠశాలలు ప్రారంభిస్తామని సభాముఖంగా హామీ ఇస్తే దానిలో వారికి ధర్మ సందేహాలు అవసరంలేదు. మిగిలిన ప్రాంతాలలో ఎక్కడైతే మారుమూల ప్రాంతాలలో పాఠశాలలు లేవో ఆ ప్రాంతాలలో నిరుద్యోగ ఉపాధ్యాయులను దృష్టిలో ఉంచుకొని వారి ద్వారా రిజిస్టర్డు టీచర్సు పథకం ప్రారంభించి పూర్తిగా ఏర్పాటు చేస్తాము. ఇంకొక 2 సంవత్సరాలు ఓపికపట్టండి. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి ప్రతి మారుమూల గ్రామంలో పాఠశాల ఉంటుంది. దానికి తగిన నిధులు ఇవ్వడం జరుగుతుంది. ఇందులో ఏవిధమైన సందేహానికి తావులేదు. 2వ ప్రశ్న – క్వాలిఫైడ్ టీచర్సు విషయం. నేను ఇంతకుముందే ఈ సభలో గౌరవనీయులైన సభ్యులందరికీ విన్నవించాను. ఇక్కడ నేను, మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్ధనరెడ్డిగారు హామీ ఇచ్చిన విధంగా ఈ క్వాలిఫైడ్ టీచర్సుకందరికీ డిస్ట్రిక్టు సెలక్షను కమిటీలలో ప్రత్యేకమైన ఏజ్ ఎగ్జంప్షను ఇచ్చి, మీరు, మేము, ప్రతిపక్ష సభ్యులు అనుకున్న విధంగా రాయితీలు ఇచ్చి సహాయం చేయడం జరుగుతున్నది.

కాని మేము సెలక్షను కమిటీ ముందు ఇంటర్‌వ్యూకు హాజరు అయినాము కనుక ఆ మొత్తం 6 వేల మందికి, 8 వేల మందికి, 12 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వాలి అంటే అది సాధ్యం కాదు· పబ్లిక్ సర్వీసు కమీషను సంగతి మీకు తెలుసు· వెయ్యి పోస్టులు ఉంటే లక్ష మంది ఎప్పియర్ అవుతారు· వెయ్యి పోస్టులు ఉంటే వెయ్యి పోస్టులు నింపుతాము· మేము పబ్లిక్ సర్వీసు కమీషనుకు ఇంటర్‌వ్యూకు ఎప్పియర్ అయినాము కనుక మేమంతా క్వాలిఫైడ్ ఆఫీసర్సు అని వారు అనుకుంటే మిగిలిన 99 వేల మందికి ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వడం ఎట్లాగ సాధ్యం కాదో they are qualified to become teachers but they are not qualified teachers; they are not teachers at all. They are qualified to become teachers. ఇదే విషయం నేను ఇంతకుముందు చెప్పాను· చాలా స్పష్టమైన, సున్నితమైన భేదం ఉంది· మీరు మేధావులు, మీకందరికి తెలుసునని అనుకుంటాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఇది కాంప్లికేటెడ్ అన్నరు· గౌరవనీయులైన మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్· జనార్ధనరెడ్డిగారు ఎస్యూరెన్సు ఇచ్చారు· సెలక్షను కమిటీ లేకుండానే ఆ 4 వేల మందిలో 2 వేల మందిని ఇదివరకు అబ్జార్బు చేశారు· ఆ 2 వేల మందిని ఖచ్చితంగా అబ్జార్బు చేస్తామని అన్నారు· ఈనాడు ఇన్ని గ్రామాలలో పాఠశాలలు ప్రారంభించవలసిన అవసరం ఉంది· వారిని తీసుకోండి·

Mr. Speaker:- You hear him.

Sri Ch. Vidyasagar Rao:- We have to strengthen the hands of the Hon'ble Minister. I therefore, request the Hon'ble Chief Minister to answer. ముఖ్యమంత్రిగారు ధైర్యం ఇస్తే బాగుంటుంది - He will go ahead. That is the problem.

డాక్టర్ పి·వి· రంగారావు:- నేను ఇచ్చిన సమాధానంలో ఎటువంటి కాంప్లికేషను లేదు· మాకందరికీ తెలుసు· శాసనసభలో ఉన్నటువంటి ప్రతి శాసనసభ్యుడు - He is qualified to become the Chief Minister. But he cannot clall himself to be a qualified Chief Minister.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- మేము ప్రతి టీచరును ముఖ్యమంత్రిని చేయమనో, ప్రతి టీచరును డాక్టరు పి·వి· రంగారావుగారి మాదిరి విద్యాశాఖ మంత్రిని చేయమనో అనడంలేదు· వారి జీవితం నడవడానికి కనీసం 390 రూపాయలు అయినా ఇమ్మని అన్నాము, డెయిలీవేజెస్ మీద అప్పాయింటు చేయమని అన్నాము· Are they not qualified to accept those posts? What is the qualification, they are required to possess?

Mr. Speaker:- He has given a very good example.

Sri Ch. Vidyasagar Rao:- They are qualified to become teachers. Alright. You post them in the villages. With the same qualification, they are working. పబ్లిక్ సర్వీసు కమీషను ఎగ్జాం పుల్ దీనికి వర్తిస్తుందని అన్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ప్రభుత్వ వైఫల్యంవల్ల వారు అబ్జార్బు కాలేదు. కాకపోతే వారు అబ్జార్బు అయ్యేవారు. ఎవరైతే క్వాలిఫైడ్ టీచర్సు ఉన్నారో వారి సేమ్ క్వాలిఫికేషనుతో ఇతర టీచర్సు పని చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- వెయ్యి పోస్టులను నింపడానికి వెయ్యి మందిని తీసుకున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- పోస్టులు నింపని కారణంగా సంబంధిత జిల్లాలలో యంత్రాంగం విఫలం అయింది. దానివల్ల వీరు అబ్జార్బు కాలేకపోయారు. క్వాలిఫై కాక కాదు. They require only one qualification, that they are acquired. They are completed it. వారికి ఒకటే క్వాలిఫికేషను అవసరం, అది వారు పూర్తిచేశారు. మంత్రిగారు రెండవ క్వాలిఫికేషను కావాలని అంటున్నారు, ఏమిటో అర్థం కావడంలేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, స్టేట్‌మెంటు ఆఫ్ ఫ్యాక్టు కరక్షను జరగాలి. Every M.L.A. is qualified for the Chief Ministership? అని అంటున్నారు. అధికారపక్షంలో ఉన్నటువంటి శాసనసభ్యులే క్వాలిఫై అవుతారు. డిసిడెంట్సు క్వాలిఫైకారు. ప్రతి శాసనసభ్యుడు cannot become the Chief Minister. ప్రతి రూలింగు ఎమ్.ఎల్.ఎ. కావడానికి ఉంది. అది స్టేట్‌మెంటు ఆఫ్ కరక్షను.

మిస్టర్ స్పీకర్:- నేను అర్థం చేసుకున్నది ఏమిటంటే - ఎవరి రూలింగు పార్టీ ఎమ్.ఎల్.ఎ. అనే బదులు every qualified teacher has to become a teacher అని.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మాకేమీ అభ్యంతరంలేదు.

Sri C. Narsireddy (Makthal):- Every citizen can become a Chief Minister ఎమ్.ఎల్.ఏ.లందరే కాదు, పౌరులందరూ చీఫ్ మినిస్టరు కావచ్చు.

Sri Ch. Vidyasagar Rao:- Sir, Point of Order. Hon'ble Chief Minister is not an M.L.A.

Mr. Speaker:- Mr. Narsi Reddy, every citizen can become a Chief Minister. It is over. శ్రీ నర్సిరెడ్డిగారు దానికి జవాబు చెప్పారు.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు, శ్రీ విద్యాసాగరరావుగారు చెప్పిన దానికి క్లారిఫికేషను ఉంది. దానిలో ఒక విషయం ఉంది. క్వాలిఫైడ్ టీచర్స్ సందర్భంలో మేము పదేపదే లేవదీసినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్ధనరెడ్డిగారు ఒక ఎస్యూరెన్స్ ఇచ్చారు. ఏజ్ రిలాగ్జేషను ఇస్తామని, సెలక్షనులో కొన్ని మార్కులు ఇస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఒక సూచన ప్రభుత్వానికి చేస్తున్నాను. ఇప్పుడు మంత్రిగారు చెప్పారు - 390 రూపాయల వేతనంతో కొంత మందిని అప్పాయింటు చేస్తామని. ఆ టీచర్సును కన్సిడర్ చేయండి. అప్పుడు సెలక్షను జరగక వారికి అన్యాయం జరిగింది. వారు ఆవేదనతో ఎక్కువ రోజులు నిరాహారదీక్షచేసి రికార్డు సృష్టించారు. వారు గిన్నీస్ బుక్‌లోకి ఎక్కాలి. కనుక వారికి ఆ కన్సిడరేషను ఇవ్వాలని కోరుతున్నాను. ఆ ప్రకటన చేయాలని మనవిచేస్తున్నాను. ఈవేళ రాష్ట్రంలో 16 వేల టీచర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మీరు విచిత్రమైన క్లారిఫికేషను ఇచ్చారు. జి.ఓ. 40 క్లారిఫికేషను చేస్తూ బి.ఇ.డి., ఎమ్.ఇ.డి. ఉత్తీర్ణులైన వారు అర్హులు కాదు, కేవలం టి.టి.ఐ. ఉన్నవారు అర్హులు అని మీరు ఒక క్లారిఫికేషను ఇచ్చి వారిని నిషేధించారు. You can put those questions also to the B.Ed. and M.Ed. candidates. It looks silly if a 10th class passed T.T.I. student overrides the B.Ed. and M.Ed. teachers. టి.టి.ఐ. పాస్ అయినవారు అర్హులు అయి, బి.ఇ.డి., ఎమ్.ఇ.డి. చదివిన వారు అనర్హులు అని అనడం చాలా ఆశ్చర్యకరంగా ఉంది. అందులో టి.టి.ఐ. చదివినవారు 4 వేల మందే ఉన్నారు. బి.ఇ.డి., ఎమ్.ఇ.డి. పాస్ అయినవారు దాదాపు 50 వేల మంది ఉన్నారు. కనుక దయచేసి మీరు వెంటనే ఈ జి.ఓ. క్లారిఫికేషను ఏదైతే ఇచ్చారో అది సవరణ చేయండి. టి.టి.ఐ. కన్నా బి.ఇ.డి., ఎమ్.ఇ.డి. ఎక్కువ. కావాలని అంటే ఏదైతే టి.టి.ఐ. కోర్సు ఉందో ఆ పరీక్ష వారికి కూడా పెట్టండి. అందుచేత దీనిని కన్సిడరు చేయాలనేది ఒకటి. మనం ప్రాథమిక విద్య గురించి కోట్ల రూపాయలు ఎయిడ్ స్కూల్సు గురించి యిస్తున్నాము. దయచేసి ముఖ్యమంత్రిగారు కూడా వినాలి. ఇది కోట్ల రూపాయలకు సంబంధించినటువంటి విషయం. ఎక్కువగా గ్రామాలలో చాలా స్కూల్సు బిల్డింగ్సు లేకుండాను, పూరితాటాకు గుడిసెలలోను ఉంటున్నాయి. గుడిసెలు, బిల్డింగ్సులేని చోట్ల చెట్ల క్రింద కూర్చోబెట్టి పాఠాలు చెబుతున్నారు. ఒక టీచరు మూడు స్కూల్సు నడుపుతున్నాడు. ప్రతి స్కూలులో టీచరు లేడు కాబట్టి I would like to draw the attention of the Hon'ble Minister that crores of rupees have been given as aid of thousands of schools. But no teachers reside in the schools. That is why the Government is facing heavy loss and proper education is not being imparted. Even if the C.M., wanted enquiry about this, the same may be got conducted by the Collector but not with Education Department Officers and Teachers. Because they are polluted with the managements and doing great injustice to the Government. అందుచేత దయచేసి తమరు దర్యాప్తు జరిపించి - ఎక్కడైతే సవ్యముగా నడుపుతున్నారో అక్కడ కంటిన్యూ చేయండి. లేనిచోట్ల ప్రభుత్వ స్కూల్సు నడపండి. మీరు ఒక రూముగాని,

9.30 ఉ.

రెండు రూమ్సుగాని కట్టించే విషయంలో ఆపరేషను బ్లాకుబోర్డు ద్వారా చేయించండి. వీటన్నింటిని సవరించడానికి తగు చర్యలు తీసుకుంటారా? 200 పిల్లలకు ఇద్దరు టీచర్సు ఉండాలి. Whereas in Missionery Schools and aided schools, whereever there is necessity for a third post, they should be filled up. గవర్నమెంటు పర్మిషను ఇచ్చి - జిల్లా కలెక్టరుగాని, డి.ఇ.ఓ.గాని వ్రాసిన చోట పోస్టు ఇవ్వడానికి ఆదేశాలు యిస్తారా? నేను మంత్రిగారికి తమ ద్వారా పిటిషను అందచేస్తున్నాను.

(సభాపతికి పిటిషను అందచేశారు)

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రపురం):- టు క్వశ్చన్సు అడుగుతున్నాను. విద్యాధరరావుగారు రెండు క్వశ్చన్సు వేశారు. ఏద్వైతే ఎస్యూరెన్సు యిచ్చారో - క్వాలిఫైడ్ టీచర్సు విషయంలో మార్కుల్సు, ఏజ్ రిలాక్సేను యిచ్చానారో - దీని విషయంలో ఆనరబుల్ చీఫ్ మినిస్టరుగారు మీటింగు కన్వీన్‌చేసి చెప్పిన మాట మీద ఏమి చేసినారు? ఆనాడు మీటింగులో నేను, విద్యాధరరావుగారు, ముఖ్యమంత్రిగారు చర్చల్లో పాల్గొన్నాము. ఆ చర్చలు అసంపూర్తిగా ఉండిపోయినవి. అది ఎంతవరకు వచ్చినది. హయ్యరు ఎడ్యుకేషను క్వాలిఫికేషను బి.ఇ.డి., యం.ఇ.డి. పనికిరాదని యిప్పుడు ఆదేశాలు ఎందుకు ఇవ్వ వలసి వచ్చింది? అయితే యం.బి.బి.యస్. డాక్టర్సు యం.డి.లు అయి ఉన్నారు. వారిని కూడా అనర్హులుగా ప్రకటిస్తారా? గత 15 సంవత్సరముల నుంచి ఉన్నటువంటిది ఎందుకు రిమూవ్ చేశారు. దీని వలన లక్ష మంది నిరుద్యోగులు బాధపడుతున్నారు. ఇటువంటి ఉత్తర్వులు ఎందుకు యిచ్చినట్లు - యిటువంటి ఉత్తర్వుల వలన లాభం లేదు. బయట ఏజిటేషను వస్తుంది. గత 15 సంవత్సరాల నుంచి ఉన్నటువంటిది పెట్టమనండి. లక్ష మంది నిరుద్యోగులు హయ్యరు ఎడ్యుకేషను కలిగినటువంటి వీరు చాలా బాధతో ఉన్నారు. ప్రతి జిల్లా కలెక్టరు ఆఫీసు ముందు ఏజిటేషను చేస్తున్నారు. ప్రతి జిల్లా కలెక్టరుకు, డి.ఇ.ఒ.కు మెమోరాండములు యిచ్చానారు. దీనికి ముఖ్యమంత్రిగారిని జవాబు చెప్పమనండి. Sir, when instructions were given to the Director of School Education, the same will be applied to all the related deparments.

శ్రీ కె. విద్యాధరరావు:- 15, 20 సంవత్సరాల నుంచి ఉన్నటువంటి ఆల్ ఆఫ్ సడన్ ఎందుకు ఈ విధముగా చేయవలసి వచ్చింది? హయ్యర్ క్వాలిఫికేషనుకు అర్హత లేకుండా పోయింది. తక్కువ క్వాలిఫికేషను వారికి అర్హత ఉండడము ఏమిటి? ఎక్కువ క్వాలిఫికేషను ఉన్నవారికి అర్హత లేకపోవడం ఏమిటి? ముఖ్యమంత్రిగారు దీని మీద పట్టుదలకు పోకుండా వారిని ఆన్సరు చేయమనండి. Sir, we appeal to the Hon'ble Chief Minsiter. This is a small matter Sir.

Mr. Speaker:- The concerned Minister will answer. He has got the portfolio. Is it not? Let him answer.

Sri K. Vidyadhara Rao:- Sir, the Minister can answer but no action has been taken. There were only 4000 people i.e., approved T.T.I. Teachers - whereas there are 50,000 students.

Mr. Speaker:- Half a dozen meetings took place and I have attended a couple of them also.

శ్రీ కె. విద్యాధరరావు:- వారు యిచ్చిన ఉత్తర్వుల వలన - వీరికి అర్హత లేక పోవడం ఏమిటి? వీరికి అర్హత ఉండడం ఏమిటి -

మిస్టర్ స్పీకర్:- అన్నరు చెబుతారు - మంత్రిగారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- వారు యిచ్చిన ఉత్తర్వులు ఏమిటి - ఆ నిర్ణయం మీద ఏమి చెబుతారు. ఎస్యూరెన్సు యిచ్చానారు, క్వాలిఫైడ్ టీచర్సు విషయంలో... ఆరు మీటింగులు జరిగినవి. మీటింగులలో మంత్రిగారు లేరు. అప్పటి ముఖ్యమంత్రిగారు అప్పట్లో సంబంధిత అధికారుల్లకు ఆదేశాలు యిచ్చినారు. 2000 పోస్టుల విషయంలో ముఖ్యమంత్రిగారు హామీ యిచ్చినారు. తరువాత ఆ ముఖ్యమంత్రిగారు పదవి నుంచి తప్పు కున్నారు. 2000 పోస్టుల నియామకం కలిగిస్తామని అప్పటి ముఖ్యమంత్రిగారు ఎస్యూరెన్సు యిచ్చినారు కాబట్టి ఈ ప్రభుత్వం ఆ ఎస్యూరెన్సు పుల్‌ఫిల్‌చేస్తే ప్రభుత్వానికి గౌరవం దక్కుతుంది. విలువ పెరుగుతుంది.

(ఇంటరప్షన్స్)

డాక్టర్ పి.వి. రంగారావు:- పెద్దల ప్రశ్నలు - ఉపన్యాసాలు - ఉపోద్ఘాతాలు బంగాళాకాతం అంత అయినది.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ఈ క్వశ్చను ఏమో - స్కూలు బిల్డింగుస్కు సంబంధించినది. ఇంకొక వైపుకుపోతూ ఈ క్వశ్చను మీద సభ్యులు సప్లిమెంటరీలు వేస్తున్నారు...

ముఖ్యమంత్రి (శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి):- ఈ మధ్యనే టి.ఇ.డి., యం.ఇ.డి. పాసు అయినవారు వచ్చి నన్ను కలిశారు. దీని మీద ఆలోచన చేస్తున్నాము. రెండు మూడు రోజులలో చెబుతాను.

Sri K. Vidyadhara Rao:- Sir, I would like to invite the attention of the Hon'ble Chief Minister that already the selection processes are commenced. Already the selection is on Sir. ఇప్పుడు ఆలోచనచేసే దానికి - I am trying to draw the attention of the Hon'ble C.M., that the selection is already on.

Mr. Speaker:- This question even does not pertain to that.

శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి:- ఆలోచన చేసి డెసిషను చేయకుండా చెప్పమంటారా? డెసిషనుకు వస్తే వాళ్ళకు అవకాశం కల్పించవలసిన అవసరం ఉంది. కల్పిస్తాము. అది పెద్ద సమస్య కాదు. మేము, ఆఫీసర్సు కూర్చుని డెసిషను తీసుకుంటాము. కల్పించవలసి ఉంటే అవకాశం — తప్పకుండా అవకాశం కల్పించుతాము.

శ్రీ కె. విద్యాధరరావు: వారి ఆలోచనలు ఏమిటి... చెప్పమనండి— ముఖ్య మంత్రిగారిని.

శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి: ఆ ఒక్క ఇస్యూకు చెప్పాను. అన్నింటికి చెప్ప మంటారా?

డా. పి.వి. రంగారావు: క్వాలిఫైడ్ టీచర్సు విషయంలో I must be permitted to answer. I have no choice Sir. They have insisted me to answer.

Mr. Speaker:- Now he will give a written answer for your questions.

1.40 పి. శ్రీ కె. విద్యాధరరావు:- మంత్రిగారు సమాధానం చెబుతానని లేచినప్పుడు వద్దనడం యిది సాంప్రదాయం కాదు........ మంత్రిగారిని చెప్పమనండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి) : కనీసము బ్యాక్‌బెంచెస్ కయినా సప్లిమెంటరీస్ వేయడానికి ఎలౌ చేయండి అధ్యక్షా. వెనకవాళ్ళకు ఛాన్సు రావడం లేదు.

మిస్టర్ స్పీకర్: యూ ఆర్ కరెక్ట్. బ్యాక్ బెంచెస్ వారికి సమయం ఇవ్వకపోయడం పొరపాటే. ఇస్తాను.

డా. పి.వి. రంగారావు: విద్యాధరరావుగారు చాలా చక్కగా చెప్పారు. టి.టి.సి. లేకుండా ఇటీజ్ ఇన్స్ట్రెక్ — ఉదాహరణకు టైపిస్టు పోస్టుకు కనీసం లోయర్ గ్రేడు టైపింగ్ క్వాలిఫికేషన్ అయినా వుండడం ఎలా అవసరమో, ఎం.ఏ., పి.హెచ్.డి. తీసుకున్న వారికి .. (బెల్) .. ముందు నా ఆన్సర్ విన్న తరువాత, వరికి ధర్మ సందేహాలుంటే అడగమనండి. ఈ విధంగా టైపిస్టు పోస్టుకు లోయర్ గ్రేడు టైపింగ్ క్వాలిఫికేషన ఏవిధంగా నయితే అవసమో ...

(ఇంటరప్షన్స్)

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఏ గ్రామంలో స్కూల్సు వున్నాయో అవి చెప్పమని అంటే, మంత్రిగారి ఆన్సర్ ఎక్కడికి పోతున్నదో చూడండి.

Mr. Speaker: I know that the answer is also not necessary and question is also not necessary.

## నారాయణ్‌ఖేడ్ తాలూకాలో విద్యుత్ సరఫరా

21-

*7462-(టి)-సర్వశ్రీ పి. కిష్టారెడ్డి, (నారాయణఖేడ్) పి. నరసింహారెడ్డి, (జహీరాబాద్), సి. దామోదర్ రాజనరసింహ (అందోల్), ఎ. విఠల్‌రెడ్డి (రామాయంపేట), ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నారాయణ్‌ఖేడ్ తాలూకాలో విద్యుత్ సరఫరా సక్రమంగాలేని విషయం వాస్తవ మేనా;

(ఆ) విద్యుత్ కొరతను అధిగమించుటకు నారాయణ్‌ఖేడ్‌కు 132 కె.వి. లైనును వేయు ప్రతిపాదన యేదేని కలదా;

(ఇ) అయినచో, దానిని ఎప్పటి నుండి ప్రారంభిస్తారు?

శ్రీ కె. రోశయ్య:- (అ) లేదండీ. నారాయణ్‌ఖేడ్ ప్రాంతంలో విద్యుచ్ఛక్తి సరఫరాలో కొన్ని అంతరాయాలు ఉన్నాయి.

(ఆ) అవునండీ.

(ఇ) నారాయణ్‌ఖేడ్ 132/33 కె.వి. సబ్‌స్టేషన్ మరియు 133 కె.వి. మిన్‌పూర్ నారాయణ్‌ఖేడ్ లైనులు 1993 ఆగస్టునాటికి పనిచేయడం ప్రారంభించగలవని ఆశించవచ్చును.

శ్రీ పి. కిష్టారెడ్డి:- నాకు సరియైన సమాధానము రాలేదు. ఎ-క్వశ్చన్‌లో నేను స్పెసిఫిక్‌గా అడిగాను. Whether it is a fact that there is no regular power supply in the Narayanakhed Taluq. అని అడిగాను. మంత్రిగారు ఏమి చెప్పారంటే కొన్ని అంతరాయాలు ఉన్నాయని, రెగ్యులర్ సప్లయి లేదని అన్నారు. గత మార్చి బడ్జెటులో నేను చెప్పాను. వారి రిపోర్టు ప్రకారం చూస్తే, గత ఒక నెల నారాయణ్‌ఖేడ్‌లో పవర్‌లేని పరిస్థితి ఉండింది. Is the Minister going to give an assurance for regular supply in Narayankhed till the 132 KV sub-station is commissioned? రెండవది, 132 కె.వి. లైను శాంక్షన్ అయిందని అన్నారు. అయితే వాటి పనులు ప్రారంభమయ్యాయా? టెండర్లు పిలిచారా? ఎంతవరకు పని అయింది? దీన్ని - to mitigate the situation,

can the Hon'ble Minister give an assurance in the House for regular power supply to Narayankhed?

శ్రీ కె. రోశయ్య:– ఇందాకనే మనవిచేశాను. నారాయణ్‌ఖేడ్‌లో 132/133 కె.వి. సబ్ స్టేషన దాదాపు పూర్తి కావస్తున్నది. మిన్‌పూర్, నారాయణ్‌ఖేడ్‌కు 132 కె.వి. లైను అది నిర్మాణములో ఉంది. వాటన్నింటిని ఆగస్టు 1993 నాటికి పని ప్రారంభించడానికి ప్రయత్నము చేస్తాము. అంతేకాకుండా, అంతవరకు ఆల్టర్‌నేటివ్ సరఫరాకు జాగ్రత్త పడడం కోసము, నిజాంసాగర్ 132 కె.వి. సబ్‌స్టేషన్ నిర్మాణము అయింది. అయితే, అక్కడ మొట్టమొదట చికాకులు కలిగాయి. ఇవన్నీ 1992 సెప్టెంబరు 15–16 తేదీలలో సప్లయి కూడా బాగుచేయడం జరిగింది. ఇప్పుడు అటువంటి ఇబ్బందులు ఏమీ ఉండవు.

## ప్రాథమిక స్థాయిలో ఇంగ్లీషు మీడియం పాఠశాలలు

25–

*7297–సర్వశ్రీ సిహెచ్. విద్యాసాగరరావు, టి. పురుషోత్తమరావు (వరంగల్లు):– ప్రాథమిక, సెకండరీ విద్యాశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రాథమిక మరియు సెకండరీ స్థాయిలో ఇంగ్లీషు మీడియం పాఠశాలలను ప్రారంభించరాదన్నది ప్రభుత్వ విధానమను మాట వాస్తవమేనా;

(ఆ) ప్రభుత్వోద్యోగుల పిల్లలకు అట్టి విద్యకు అయ్యే ఖర్చును ప్రభుత్వం తిరిగి చెల్లించుచున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) ప్రాథమిక మరియు సెకండరీ స్థాయిలలో ఇంగ్లీషు మీడియం విద్యకు అయ్యే ఖర్చును తిరిగి చెల్లించుటను ప్రభుత్వ నిలుపు చేయునా; లేనిచో ఎందుకు?

డాక్టర్ వి.వి. రంగారావు:– (అ) అవునండీ. ప్రాథమిక, సెకండరీ విద్యాస్థాయి లలో ఇంగ్లీషు మీడియం పాఠశాలలను ప్రారంభించకూడదన్నదే ప్రభుత్వ విధానంగా ఉంది.

(ఆ) లేదండీ. బోధనా మీడియంతో సంబంధం లేకుండా 23–8–1983 తేదీ గల విద్యాశాఖ ఎం.ఎస్.నెం. 345, జి.ఓ. ప్రకారం నాన్ గెజిటెడు ఆఫీసర్ల (ఎన్.జి.ఓ.ల) పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ. 105/–ల ఒకే విధమైన రేటు చొప్పున విద్యాపరమైన రాయితీలను మాత్రమే ఇవ్వడమవుతున్నది.

(ఇ) విద్యకయ్యే వ్యయాన్ని తిరిగి చెల్లించే విధానమేదీ లేనందున ఈ ప్రశ్నకు తావులేదు. ఎన్.జి.ఓ.ల పిల్లలకు విద్యాపరమైన రాయితీని మాత్రమే ఇవ్వడమవుతున్నది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఎన్.జి.ఓ.ల పిల్లలకు ఏడాదికి రూ. 105లు ఇస్తున్నామని మంత్రిగారు అన్నారు. మంచిదే. కానీ ఎన్.జి.ఓ.ల పిల్లలకు ఒకరికి లేక ఇద్దరుంటే ఇస్తున్నారా లేక 10–15 మంది ఉంటే కూడా రూ. 105ల చొప్పున ఇస్తున్నారా

రెండవది జి·ఓ· 524 ఉంది· ఈ క్వాలిఫ్కేడు టీచర్స్ విషయం చూస్తే ఎంత దారుణమ్కో పోతున్నదో – మంత్రిగారు మరల చెబితే ఉపోద్ఘాతము బంగాళాఖాతమంత ఉందని అంటారు· ఆ విధంగా అనకుండా, 524 జి·ఓ· ప్రకారం ఫీ షెడ్యూలు ఇస్తున్నారు· ఈ పట్టణంలో ఇంగ్లీషు మీడియం స్కూళ్ళు, ఫీ షెడ్యూలు మీరిచ్చిన జి·ఓ· 524 ప్రకారం కాకుండా, దానికి భిన్నంగా వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారు· చట్టబద్ధంగా వసూలు చేస్తున్నట్లుగా వసూలు చేస్తున్నారు· ఎంతో కష్టపడితే, ఒక్కసారి నోటీసు ఇవ్వగలిగారు· ప్రయివేటు ఇన్‌స్టిట్యూషన్స్ తిప్పి కొట్టారు· భయపడి వారి మీద చర్యలు తీసుకొనే పరిస్థితి లేదు· జి·ఓ· 524 ప్రకారం ఫీ షెడ్యూల్ ఇంప్లిమెంట్ చేస్తేనే, మీరిచ్చిన రూ· 105లు ఇచ్చేదానికి ఉపయోగపడుతుంది· కాని దానికి భిన్నంగా వాళ్ళు విచక్షణారహితంగా ఫీ వసూలుచేసే అవకాశాన్ని మీరు కలిగించారు· కనుక ఈ 524 కాంప్లికేటెడ్ జి·ఓ·ను మీరు ఉపసంహరించుకొంటారా, లేక ఇందాక చెప్పినట్లుగా అందుకు భిన్నంగా ఫీ వసూలుచేస్తున్న వారి మీద చర్యలు తీసుకుంటారా?

డాక్టర్ పి·వి· రంగారావు:– ప్రభుత్వ జి·ఓ· ప్రకారం ప్రయివేటు స్కూళ్ళు, అనెయిడెడ్ స్కూళ్ళలో జరుగుతున్నట్లు కొన్నిసార్లు మా దృష్టికి వచ్చాయి· కాని సాక్ష్యము ఇవ్వడానికి సిద్ధంగా పిల్లలుగాని, పిల్లల తల్లిదండ్రులు గాని, పెద్దలు గానీ ముందుకు రావడంలేదు· ఎవరూ గానీ మాకు కంప్లెయింట్ ఇవ్వలేదు· కంప్లెయింటు నాకు ఇవ్వండి· చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాను·

Sri Ch. Vidyasagar Rao:- On my own complaint, notices were issued to the institutions.

Mr. Speaker:- There cannot be a second supplementary.

డాక్టర్ పి·వి· రంగారావు:– పాఠశాలలకు సంబంధించినంతవరకు అనేక పాఠశాలలు మేము ఇచ్చిన ఫీజు స్ట్రక్చరును వాళ్ళు ఫాలో అవుతున్నారు· 524, 526 జి·ఓ·ల మీద అనేక అభిప్రాయాలు వెలువడ్డాయి· కొన్ని రోజుల క్రిందట ప్రభుత్వము వాటిని పరిశీలన చేయాలని, జి·ఓస్· 524 మరియు 526 లను తగిన విధంగా సవరించి, కొత్త జి·ఓ·ను ఇష్యూ చేయడానికి ప్రయత్నం చేస్తాము· అందులో మీకు తెలియనిది ఏముంది· కుటుంబ నియంత్రణ పాటించిన వారికి ఎంత మంది పిల్లలుంటే వారికే ఇస్తారు· కుటుంబ నియంత్రణ పాటించని వారికి 10–15 పిల్లలున్నా అందరికి ప్రభుత్వము ఇవ్వక తప్పదు·

## గుర్రంపూర్ ఎం·డి·ఓ· కార్యాలయంలో నిధుల దుర్వినియోగం

26–

*7009–శ్రీ ఎం· రఘుమారెడ్డి:– పంచాయతీరాజ్ శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నల్గొండ, గుర్రంపూర్ ఎం·డి·ఓ· కార్యాలయంలో 1990 నుండి నిధులు అపహరణ జరిగిన విషయం వాస్తవమేనా;

హ్యాస్టళ్లను నడుపుతున్నారు. అయితే సెంట్రల్ గవర్నమెంట్ వారు డబ్బులు ఇవ్వడం లేదు. మన రాష్ట్ర ప్రభుత్వం వారేమో వీటిని రెగ్యులర్ బడ్జెట్‌లో తీసుకొనక, ఒక జిల్లా నుంచో, లేకపోతే ఇంకొక జిల్లా నుంచో ఒక హాస్టల్ నుండి మరొక హాస్టల్‌కో అడ్జస్ట్ చేస్తున్నారు. ఆ అడ్జస్ట్ కూడ ఆరు నెలలకు ఒకసారి కూడ జరగడం లేదు. దాని వల్ల ఈ రెండు పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు జీతాలు లేక, ప్రయివేటు వ్యక్తుల దగ్గర నుండి అప్పు తెచ్చుకొని, బియ్యం, కాయగూరలు, పాలు తెచ్చుకొని నడుపుతున్నారు. వారు దీని మీద పెద్ద అల్లరి చేస్తున్నారు. నేను రాత్రి వరంగల్ నుండి వచ్చాను, ఈ విషయాలు తెలుసుకొన్నాను. పై రెండు ఆశ్రమ పాఠశాలలకు ఇంతవరకు బడ్జెట్ రిలీజ్ కాలేదు. దీనికి తోడు పిల్లల సంఖ్య పెరుగుతూ ఉంది. ఆ విధంగా విద్యార్థులను చేర్చుకోవడానికి తగిన విధంగా వసతి, అందుకు అనుమతి ఇవ్వడం లేదు. టీచింగ్ స్టాఫ్ కూడ తక్కువగా ఉంది. ఈ విషయంపై కూడ ఎట్టి చర్య లేదు. ఇదంతా చూస్తూ ఉంటే, ఈ స్కూల్స్‌ను మూసివేస్తారేమోనన్న అనుమాన వాతావరణం కనపడుతున్నది. దయచేసి మంత్రిగారు అవి మూతపడకుండా చూచి, స్కూల్స్ విద్యార్థుల సంఖ్య, టీచింగ్ స్టాఫ్ అవసరమైన విధంగా పెంచమని, రెండవది, బడ్జెట్‌ను వెంటనే రిలీజ్ చేసి, ఉపాధ్యాయులను ఆదుకోమని కోరుతున్నాను.

శ్రీ యస్. చంద్రశేఖర్:- గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకొన్నాను. దానికి సంబంధించిన అధికారులతో చర్చించి, తగిన చర్య తీసుకొంటాము.

శ్రీ యన్.వి. కృష్ణయ్య (సిరిసిల్ల):- అధ్యక్షా, ఏ ఉద్దేశ్యం కొరకు "జీరో అవర్" పెట్టారో ఆ ఉద్దేశ్యం నెరవేరడం లేదు. ఎందుకంటే నేను ఇప్పటికి రెండు ప్రశ్నలు జీరో అవర్‌లో వేసాను. ఒకటి సిరిసిల్ల నియోజకవర్గంలోని వేములవాడ పర్యాటక ప్రాంతం, అక్కడ ఇప్పటి వరకు ప్రభుత్వాసుపత్రి లేదు అని ఇంతకుముందు మంత్రిగారు 7 రోజులలో ఏర్పాటు చేస్తామని చెప్పారు. సార్ రోశయ్యగారు ఇక్కడే ఉన్నారు. ఇంతవరకు ఏర్పాటు చేయలేదు. రెండవది ఒంగోలులో జిల్లా అంతటా ఆర్.టి.సి. వర్కర్స్ స్ట్రైక్ చేస్తున్న దాని మీద ప్రశ్న వేశాను. ఏ సమాధానం లేకపోతే ఎందుకు ఈ "జీరో అవర్", దాని ప్రయోజనం ఏమిటి?

ఇక అసలు విషయానికి వస్తే అధ్యక్షా, వరంగల్ పట్టణంలో అజాంజాహి మిల్స్ ఉన్నది. ఒకప్పుడు 10 వేల మంది కార్మికులతో నడిచిన ఈ సంస్థ ఈ రోజు 750 మంది వర్కర్లతో నడుస్తున్నది. దీని మీద అఖిలపక్ష కమిటీలు ఏర్పడ్డాయి. అనేక ఆందోళనలు కార్మికులు చేశారు. రాస్తారోకోలు, బంద్‌లు, రైళ్ల నిలిపివేత మొదలైన ఆందోళనలు వారు చేశారు. పోయిన నెలలో ప్రధానమంత్రిగారు మా అందరికీ హామీ ఇచ్చారు, ఇప్పుడు అక్కడ ఉన్న యన్.టి.సి. వారు వాలంటరీ రిటైర్‌మెంట్ స్కీమ్ మొదలుపెడుతూ, కార్మికు లందరినీ ఖాళీ చేయించుతున్నారు. వరంగల్ జిల్లాలో గల ఒకే ఒక్క పెద్ద సంస్థ అయిన దీనిని కూడ మూసివేస్తే – అధ్యక్షా మీకు కూడ తెలుసు వరంగల్ ఏరియా చాల సెన్సిటివ్ ఏరియా అని – కార్మికులందరూ అడవులకు, కొండలకు పోయి ఆయుధాలు ఎత్తుకో మంటారా? లేక మీరు దీనిని సీరియస్‌గా ఆలోచించి పరిష్కారం చేస్తారా? అధ్యక్షా ఇది

మీకు కూడ సంబంధించిన విషయం. కాబట్టి ప్రధనమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టు కొంటారా? ఛీఫ్ మినిష్టరు ఇచ్చిన హామీని నిలబెట్టుకొంటారా? లేకపోతే వారందరూ ఉపాధి కోల్పోయి, ఇక మార్గం లేదని చెప్పి, ఎన్ని మీటింగ్‌లు పెట్టినా, ప్రధానమంత్రి, చీఫ్ మినిస్టరు దగ్గరకు పోయినా మార్గం లేదు కాబట్టి వాళ్ళలో కొంతమంది అయినా కొండలకు, అడవులకు ఆయుధాలు పట్టుకొనిపోయే ప్రమాదం ఉంది, కాబట్టి ప్రభుత్వం తప్పనిసరిగా మూవ్ కావాలి. అది చెప్పలేదు.

ఛైర్మన్:- ఈ విషయం నోట్ చేసుకొంటారు.

శ్రీ యన్.వి. కృష్ణయ్య:- సార్ నోట్ చేసుకోవడం కాదు సార్, హామీలు ఇచ్చిన తరువాత కూడ వాటిని నెరవేర్చకపోతే ఎట్లా? కార్మికులందరూ తీవ్రంగా ఆందోళన చేస్తున్నారు, బాధపడుతున్నారు.

శ్రీ టి. రాజేశ్వరరావు (వర్ధనపేట):- ఈ విషయంపై ఇంతకుముందు ప్రభుత్వం ఎస్యూరెన్స్ ఇచ్చింది సార్.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- చీఫ్ మినిష్టర్ ఎస్యూరెన్స్ ఇచ్చారు. తప్పనిసరిగా దీని విషయంమై సీరియస్‌గా ఆలోచించి, చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

Smt. Christine Lazarus (Nominated):- Sir, it pertains to the Minister for Secondary Education. I would request the Secondary Education Minister to please intimate whether to the fact that the Deputy D.E.O., Smt. Nalini David rushed into the class rooms of Saint Francis Schools of 7th and 10th and snatched away the question papers from the students. This is an extreme step and I wish the Minister to please clarify.

Dr. P.V. Ranga Rao:- Because of the recent developments and disturbances in the Twin Cities the Government decided that the half-yearly examinations should be conducted in the month of January instead of December. We received complaints that some of the Schools - private and fully-aided schools - were disobeying this order because the students are put to a lot of difficulty and the parents are put to a lot of difficulty. All other schools in the State - not only in the Twin Cities but in the entire State of Andhra Pradesh - obeyed and they will conduct half-yearly examinations in January, 1993.

శ్రీమతి కె. ప్రతిభాభారతి (ఎచ్చెర్ల):- సార్ ఎగ్జామ్స్ ఆల్‌రెడీ అయిపోతున్నాయి. ఇంకా రెండే ఎగ్జామ్స్ ఉన్నాయి. 16వ తేదీ నుండి ప్రారంభమయ్యాయి.

Dr. P.V. Ranga Rao:- The Government, in its wisdom, decided that the half-yearly examinations of the 7th Class should be postponed. To this effect, T.V. announcement was made. In all the Newspapers also it was announced that

half-yearly examinations should be conducted in the month of January and not in the month of December.

శ్రీమతి వి. రత్నకుమారి (విజయవాడ-తూర్పు):- అధ్యక్షా, విజయవాడలో జరిగిన 11-10 ఉ.
సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రిగారు వెంటనే టెక్నికల్ కమిటీ ఎంక్వయిరీ వేసి బాధితుల కుటుంబాలను ఆదుకున్నందుకు మీ ద్వారా వారికి ధన్యవాదాలర్పించుకుంటున్నాను. అలాగే ఈ వాటర్ ట్యాంక్ కూలడం వల్ల మనం దెబ్బతిన్న కుటుంబాలకు కొంతమటుకు సహాయం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముందుకు వచ్చాం. ఈ దుర్ఘటనవల్ల పక్కాయిళ్లకు, మధ్యతరగతి వారి యిళ్లకు కూడ దెబ్బ తగిలింది. వాళ్లకు ప్రభుత్వం తరఫున ఎటువంటి సహాయచర్యలు మనం చేపట్టలేదు. దానిని వెంటనే చేపట్టవలసిందిగా కోరుతున్నాను. అలాగే 6 ఇళ్లవారికి పక్కాయిళ్ళ యిస్తామని డిక్లేర్ చేయడం జరిగింది. ఈ 6 యిళ్లలో అద్దెలకు వున్నవారితో కలసి సుమారు 15 మంది వున్నారు. ఈ 15 కుటుంబాల వారు కూడ ఈ సంఘటనలో పూర్తిగా నష్టపోయారు. కాబట్టి మిగతా వారిని కూడ కన్సిడర్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అధ్యక్షా, ఈ సంఘటన జరిగిన తర్వాత విజయవాడలో మిగతా వాటర్ ట్యాంకులను నేను స్వయంగా పరిశీలించడం జరిగింది. 1985 సంవత్సరంలో కట్టిన యింకొక ట్యాంకు గత నెల రోజులుగా ధారాపాతంగా లీక్ అవుతున్నా ఎటువంటి చర్య తీసుకోలేదు; యిప్పటివరకూ. అక్కడి స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. గత 30, 40 సంవత్సరాల క్రితం కట్టిన ట్యాంకులకు ఈ రోజు వరకు ఎటువంటి కంప్లయింట్సు లేవు. 1983 తర్వాత కట్టిన వాటి విషయంలో యిటువంటి కంప్లెయింట్సు వున్నాయి. ఈ రాష్ట్ర ప్రభుత్వం తరఫున 1983 తర్వాత కట్టిన వాటర్ ట్యాంకులన్నీ చెక్ చేసి అవన్నీ సరిగా వున్నాయో లేదో ఎంక్వయిరీ వేయవలసిందిగా కోరుతున్నాను. అందుకు ప్రభుత్వం తగు హామీ యివ్వాల్సిందిగా కోరుతూ ఆ ట్యాంకును వెంటనే సరిచేసి ప్రజలందరి భయాందోళనలను తీర్చవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను అధ్యక్షా.

శ్రీ కె. రోశయ్య:- గౌరవనీయ శాసనసభ్యురాలు చేసిన సూచనను దృష్టిలో పెట్టుకుని అధికారులు దాని మీద పరిశీలన చేయవలసిందిగా మనవిచేస్తున్నాను.

ఛైర్మన్:- త్రీనాట్ ఫోర్।

(ఛైర్మన్‌గారు 304 అనగానే గౌరవ సభ్యులు శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్, శ్రీ బద్దం బాల్‌రెడ్డి, శ్రీమతి ఇ. సీతారామమ్మ లేచి మాట్లాడబోయారు)

ఛైర్మన్:- నేనెవర్నీ అనుమతించడం లేదు. మీరంతా కూర్చోండి. నేను చెప్పేది వినండి. శ్రీ నరేంద్రగారు మాట్లాడినప్పుడు కృష్ణప్రసాద్ హత్యకు సంబంధించిన విషయం తప్ప దాని తర్వాత మాట్లాడిన పరస్పర నిందారోపణలు, రసూల్‌ఖాన్‌గారు, వారు మాట్లాడినవి గాని, ఆ నిందారోపణలు మొత్తం రికార్డుల నుంచి తొలగించడం జరుగుతుంది. దయచేసి నిశ్శబ్దంగా వుండండి. ఇప్పుడు 304.

రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు:

(1) నాగార్జునసాగర్ ఎడమకాలువ నుండి కృష్ణాజిల్లాకు నీళ్ళు వదలడంలో జాప్యాన్ని గూర్చి

శ్రీ ఎం. రత్నబోస్ (గన్నవరం):– అధ్యక్షా, కృష్ణాజిల్లాలో జగ్గయ్యపేట, నూజివీడు, గన్నవరం, నందిగామ, మైలవరం, తిరువూరు, తాలూకాలలో నాగార్జునసాగర్ ఎడమకాలువ ద్వారా 1979–85ల నాటికి నీరు విడుదల చేయాల్సివుంది. అయితే నేటికీ కూడ ఈ లెఫ్ట్ కెనాల్సు ద్వారా నీరు లభించక మా ప్రాంతం రైతులు మొత్తం చాలా తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. కొన్ని చోట్ల కాల్వలు త్రవ్వడం పూర్తయింది. అయితే నీరు మాత్రం యివ్వడం లేదు. మరి కొన్ని చోట్ల పనులు అసంపూర్తిగా వున్నాయి. కాలువల పని పూర్తయినవి గళ్ళు పడిపోతూ రైతులు చాలా తీవ్రమైన నష్టానికి గురవుతున్నారు. అయితే ఈ అసంపూర్తి పనులు పూర్తి కావడానికి కేవలం 20 కోట్ల రూపాయలు మాత్రం అవసరం అవుతాయి. కృష్ణాజిల్లాలో లెఫ్ట్ కెనాల్సు పనులు పూర్తి చేయాలంటే గత 5 సంవత్సరాల నుంచి నిధులు విడుదల చేయక, వారికి కేవలం ఆఫీసుల నిర్వహణకు, ఉద్యోగుల జీతభత్యాలకు, వాహనాలకు, ఆఫీసు అద్దెలకు మాత్రమే నిధులు యిస్తూ, కాల్వల నిర్మాణానికి గాని, త్రవ్వకానికి గాని, ఒక్క రూపాయి కూడ గ్రాంటు యివ్వకపోవడం వల్ల ఈ జిల్లాలో యిబ్బంది పడుతున్నారు. కృష్ణా జిల్లాలో 5 డివిజన్లు వున్నాయి. వీటిలో స్టాఫ్ మొత్తం కేవలం జీతభత్యం తీసుకుంటూ కాలక్షేపం చేస్తున్నారు. పనులు మాత్రం ఉండటం లేదు. ఈ 5 డివిజన్లు కేవలం కృష్ణా జిల్లాలో అవసరం లేదు. రెండు డివిజన్ల ద్వారా పెండింగు పనులు పూర్తి చేయవచ్చు. మిగతా 3 డివిజన్సు వారినే వేరే డివిజన్లకు డైవర్టు చేసినట్లయితే ఆ 3 డివిజన్లకూ యిచ్చిన డబ్బులతో మా ప్రాంతంలో వున్న బ్యాలన్సు పనులు సుమారు 20 కోట్ల రూపాయలతో పూర్తి చేసుకోవచ్చు. 4 సంవత్సరాలలో ఈ పనులన్నీ పూర్తి చేసుకోవచ్చు. ఆ రకంగా చేసినట్లయితే మా బాపనపాడు మేజరుగాని, మాధవరం మేజరు గాని, వేంపాడు మేజరు గాని, తద్వారా వచ్చే మైనరు కెనాల్సు గాని, కేసరపల్లి మైనరు, గొల్లపల్లి మైనరు, సూరంపల్లి మైనరు, ముస్తాబాద మైనరు గాని పూర్తవుతాయి. మాకున్న 6 తాలూకాలు జగ్గయ్యపేట, నందిగామ, మైలవరం, నూజివీడు, తిరువూరు, గన్నవరం సస్యశామలం అయ్యే అవకాశం వుంది. కృష్ణాజిల్లాలో దాదాపు సగం జిల్లాలో సంగం తాలూకాలు ముఖ్యంగా మెట్టప్రాంతాలు కేవలం నాగార్జునసాగరుపై ఆధారపడి వున్నారు. ప్రభుత్వం అధికారులను సరైన విధంగా ఆదేశించి వెంటనే సంవత్సరానికి 5 కోట్ల రూపాయల చొప్పున ఈ నాగార్జునసాగరు లెఫ్ట్ కెనాల్సుకు విడుదల చేయడానికి తగిన నిధులు విడుదల చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– మేము దీని మీద నోటీసు యిచ్చాం.

శ్రీ ముక్కపాటి వెంకటేశ్వరరావు (నందిగామ):– నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్సు విషయంలో రత్నబోస్‌గారితో నూరుశాతం ఏకీభవిస్తాను. డాక్టర్ కె. ఎల్. రావుగారు దీనిని

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయములు : (1) నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుండి కృష్ణాజిల్లాకు నీళ్ళ వదలడంలో జాప్యాన్ని గూర్చి.



ఏ ఆశయంతో నిర్మాణం చేశారో ఆ సిస్టం పాడైపోయిందీవేళ. 1980 నుంచి ఈనాటికీ మెయింటెనెన్సు సరిగా లేదు. ఆ డిపార్టుమెంటు దురదృష్టం ఏమిటో గాని 4 - 5 మాసాలలో రిటైరయ్యే ఛీఫ్ ఇంజనీర్లను, ఎస్.ఇ. లను అక్కడ వేయడం, వాళ్ళు రిటైరు కావడం జరుగుతోంది. ఎన్నోసార్లు చెప్పాను. కనీసం లెఫ్టు కెనాలుకి ఒక రోజు, రైట్ కెనాల్‌కి ఒక రోజు మీటింగుపెట్టి పార్లమెంటు సభ్యులను, లెజిస్లేటర్లను పిలిచి దానికి సంబంధించిన డిపార్టుమెంటు వ్యక్తులను పిలిచి వీటిని ఎలా పరిష్కరించాలో ఆలోచించమని చెప్పాను. మన దగ్గర డబ్బు లేదు. లేనప్పుడు వరల్డు బ్యాంకుని రిక్వెస్టు చేయుమని. ఇన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినా ప్రతి సంవత్సరం ఎకరానికి 5 వేలు, 6 వేలు రైతులు నాశనం అయిపోతున్నారు. ఈవేళ నీరు వస్తూ వుంది. మళ్ళీ కొంతమంది పెద్దల వత్తిడి వల్ల ముఖ్యమంత్రిగారు 2 లక్షల 50 వేల ఎకరాలకు మళ్ళీ రెండవ పంట వేసు కోవడానికి మంజూరు యిచ్చారు. వీర్లపాడు; కనికిచెర్ల మండలాలు ఎంత దారుణమైన పరిస్థితిలో వున్నాయో ఇరిగేషన్ సెక్రటరీకి చెప్పాను. ముఖ్యమంత్రిగారికి చెప్పాను. ఇంకా ఎవరికి చెప్పాలి? ఎస్.ఇ.తో ప్రతి 48 గంటలకు ఖమ్మంలో మాట్లాడుతూ వున్నాను. నీరు రాదు. రైతులు వాలంటరీగా క్లోజ్ చేసుకోడానికి కూడ అసలు రిజర్వాయరులో ఎంత నీరుండాలో వారికి తెలియదు. ఎస్.ఇ. ఖమ్మం - టేకుడుపల్లిలో వుంటాడు. సి.ఇ. ఇక్కడ వుంటారు. వాళ్ళకు గైడెన్సు లేదు. మిస్ గైడెన్సు చేస్తున్నారు సి.ఇ.సి. 100 క్యూసెక్కుల నీరు పెడుతూంటే 120 క్యూసెక్కులు పెడుతోందని అంటున్నారు. ఈ ఉదయం అనేకమంది సర్పంచిలు, ప్రైమరీ సొసైటీ ప్రెసిడెంట్లు, రైతులు వచ్చారు. ముఖ్యమంత్రిగారికి వినతిపత్రం యివ్వడం జరిగింది. ఈ బర్నింగ్ ప్రాబ్లంతో రైతుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాం. ఈవేళ కాటన్, మిర్చి, పసుపు పూర్తిగా ఎండి పోతున్నాయి. వినే నాథులు లేదు. స్వయంగా ఫోను చేసి కలెక్టరును ఎంక్వయిరీ చేశాను. డ్రైటుగా ప్రకటించాలంటే ప్రకటించరు. నీళ్ళు యివ్వరు. ఈ అయోమయ పరిస్థితిలో రైతు ఏమి చేయాలో ఆలోచించవలసిందిగా మీ ద్వారా సి.ఇ. వగైరా అందరినీ రిక్వెస్టు చేస్తున్నాను. ఈవేళ మనం రెమిడీ కనుక్కోవాలి. సంవత్సరానికి 5 కోట్లో 6 కోట్లో రైటు, లెఫ్టు కెనాల్సుకి యిచ్చి వాళ్ళు పని చేయాలంటే అభ్యంతరం లేదు. కాని మన వద్ద డబ్బు లేదు. ఏ రైతునైనా సిల్టు తీసుకోమని చెప్పినా బాగుంటుందని అభిప్రాయపడుతున్నారు. బోడేపూడి వెంకటేశ్వరరావుగారు, పువ్వాడ నాగేశ్వరరావుగారు యిందాక తమ ఆందోళన వెలిబుచ్చారు. దీనికి పార్టీతో పని లేదు. అన్ని పార్టీలలో రైతులున్నారు. ఈవేళ రైతు వ్యవసాయం చేయాలో అక్కరలేదో నూటికి 90 మంది లెజిస్లేటర్లకు తెలుసు. కొత్త ప్రాజెక్టులక్కరలేదు. ఉన్న ప్రాజెక్టులను సద్వినియోగం చేసుకోవాల్సివుంది. ఇక్కడ పార్టీల పనిలేదు. రోశయ్యగారు కూడ రైట్ కెనాల్ ఆయకట్టు కింద వున్నారు. లెఫ్టు, రైటు కెనాల్సుకి చెందిన లెజిస్లేటర్లను పిలిచి, దీనికి శాశ్వతమైన పరిష్కారం ఆలోచించవలసిందిగా కోరుతూ ఇది ఎంతో అవసరమైందని మనవిచేస్తున్నాను. మనం ఎ.సి.లలో కూర్చుని తీర్మానాలు తీసుకున్నంతమాత్రాన రైతులు హర్షించరని మనవి చేస్తూ దీనికి ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా వుందని మనవిచేస్తూ్న్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, తమ అనుమతితో, ఈ ఎడమకాలువకు నీరు వదలడంలో జాప్యం జరిగినందువలన, టెయిలెండ్ ఏరియాలకు నీరు అందని విషయాన్ని ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను. నాగార్జునసాగర్ ఎడమకాలువకు 500 క్యూసెక్కుల నీరు వదలడం వలన వేంపాడు మెయిన్ బ్రాంచ్ కెనాల్‌కు 69వ కిలోమీటరు వద్ద బ్రీచ్ అయిందని ప్రభుత్వం యిచ్చిన నోట్‌లో స్పష్టంగా ఉంది. అందువలన బ్రీచ్ రిపేర్ చేయడం కోసం క్లోజ్‌చేయడం వలన జరిగిన జాప్యం మూలంగా నీరు వదలడంలో ఆలస్యం జరిగిందని సమాధానం చెప్పారు. ఇంకో విషయం కూడా మంత్రిగారి దృష్టికి తెస్తున్నాము. వేంపాడు హెడ్ నుండి నాగార్జునసాగర్ డ్యామ్ 117 కిలోమీటర్లు ఉంది. 117 నుండి వేంపాడు హెడ్ ద్వారా 2700 క్యూసెక్కుల నీరు విడుదల చేయవలసి ఉంది. ఇది ఖమ్మం, కృష్ణా జిల్లాలనుండి సరఫరా కావాల్సిన పరిస్థితి. 1200 క్యూసెక్కుల నీరు విడుదల చేయగానే కాలువ బ్రీచ్ అయింది. అందుకని 21 మెయిన్ బ్రాంచ్ కెనాల్ ఎటువంటి పరిస్థితిలో ఉందో మంత్రిగారు గమనించవలసి ఉంది. అక్కడ జరగవలసిన రిపేర్లు సక్రమంగా జరపని కారణంగా ఫుల్ కెపాసిటీతో నీరు విడుదల అయితే, కెనాల్ తీసుకునే పరిస్థితిలో లేదు, తెగిపోయే ప్రమాదం ఉంది కాబట్టి 1200 క్యూసెక్కుల మీద విడుదల చేసినట్లుగా మంత్రిగారు సమాధానం ఉంది. అయితే 2700 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తే టెయిల్‌ఎండ్ ఏరియాలకు నీరు అందుతుంది అని స్టేట్‌మెంట్ దిగువన సమాధానం యిచ్చారు. 2700 కెపాసిటీ అయితే, కేవలం 1200 క్యూసెక్కుల అంటే సగం కూడా లేకుండా తగ్గించి యిస్తే ఏ విధంగా సరిపోతుందని యిచ్చారో ఆలోచించాలని కోరుతున్నాను. అందుకు మంత్రిగారిని అడిగేది, 52 కిలోమీటర్లలో యు.టి. స్ట్రక్చర్ ఉంది. దానిని వెంటనే మరమ్మతు చేయాలి. ఇంతవరకు దీనికి మెయిన్‌టెనెన్స్ లేదు. దానికి కారణం 25 మంది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు మెయింటెనెన్స్ డివిజన్‌లో నాగార్జునసాగర్ కాలువమీద ఉండాలంటే ప్రస్తుతం ఒక్కరు కూడా లేదు. ఎడిషనల్ చార్జిగాని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ లేని కారణంగా మెయిన్‌టెనెన్స్ జరగలేదు. వెల్చూరు మేజర్ కెనాల్ క్రింద గత ప్రభుత్వం సుమారు 36 వేలు ఖర్చుపెట్టి నర్సరావుపేట వద్ద డీప్‌కట్ ఆ కొలాప్స్‌డ్ కెనాల్‌, రిపేరు తరువాత రిజర్వాయరు త్రవ్వడం జరిగింది. ఆ కాలువల నుండి ఒక్క చుక్క నీరు కూడా రైతాంగానికి యివ్వడంలేదు. కొలాప్స్ అయిన వెంటనే సి.ఆర్.పి. వర్క్స్‌కు ఇన్‌క్లూడ్ చేయవలసిన అవసరం ఉంది. కానీ, అలా చేయకుండా నిర్లక్ష్యంగా ఇక్కడ వదిలివేయడం జరిగింది. అదే విధంగా ఇంకో ముఖ్యమయిన విషయం కూడా ఉంది. కొండపల్లి మేజర్ క్రింద ఈనాడు 8 వేల ఎకరాలు బంజరు భూమి ఉంది. 10 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి సెకండ్ జనరేషన్ ఎస్టిమేట్స్ ప్రకారం కాలువ ఎస్టాబ్లిష్ చేస్తే 8 వేల ఎకరాలకు నీరు అందుతుంది. అయితే ఆ 10 లక్షలు మంజూరు చేయని కారణంగా నీరు రావడంలేదు. గత మూడు సంవత్సరాలుగా ఎడమకాలువ మెయిన్‌టెనెన్స్ కానీ, కొలాప్స్ అయిన కాలువల రిపేర్‌గానీ, డీసిల్టింగ్ గానీ చేయలేదు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ లైనింగ్ గానీ, అందులో కొన్నిచోట్ల నాపరాళ్లు, స్టోన్స్ కూడా పోయాయి. ఈ లైన్ మొత్తం ఫెయిల్ అయిపోయింది. మెయిన్‌టెనెన్స్ బాగాలేదు. రిపేర్లు చేయడం లేదు.

బడ్జెట్‌లో ఈ 21వ మేజర్ బ్రాంచ్ కెనాల్‌కు 113 కిలోమీటర్ల లైనింగ్ ఛేకప్ ప్రపోజ్ చేస్తారా? ఈ విధంగా అయితే కాలువల కెపాసిటీ పెరుగుతుంది. వర్క్ కనస్ట్రక్షన్ మెయిన్ టెనెన్స్ చేయడానికి, కొలాప్స్ అయిన వాటికి, డీసిల్టింగ్ చేయవలసిన వాటిని తీసుకోబోయే చర్యలు ఏమిటి? ప్రస్తుతం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు లేదు. 25 పోస్టులుంటే ఒక్కరు లేరు ప్రస్తుతం. స్టేట్‌లో 435 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల పోస్టులు ఉంటే 258 పోస్టులు ప్రస్తుతం వేకెంట్‌గా వున్నాయి. దీనివలన ఈ పరిస్థితి వచ్చింది కాబట్టి వెంటనే ఈ సంవత్సరం నుండే, ఈ బడ్జెట్ నుండే కనీసం ఈ ఎడమకాలువకు 20 కోట్ల రూపాయలు కేటాయించితే తప్ప లాభం లేదు. ఇంకో లక్ష ఎకరాలు సాగులోకి తేవాల్సి ఉంది. దానికి రు. 22 కోట్లు అవసరం అని ముఖ్యమంత్రిగారికి లెటర్ రాశాము. ఏడు నెలలయింది రాసి. ఇంతవరకు వారి దగ్గర నుంచి సమాధానం లేదు. కనీసం లెటర్ ఏమయింది? డీటెయిల్స్ గురించి ఏమిటి? సభకు యిచ్చి వివరాలు దృష్టిలో పెట్టుకొని తగుచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది కాబట్టి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, నాగుర్జునసాగర్ ఎడమకాలువకు సంబంధించి నంతవరకు, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రెండు కాలువలు కూడా ఈనాడు అత్యంత దయనీయమయిన స్థితిలో ఉన్నాయి. ఒక్కో కాలువ క్రింద 11 వేల క్యూసెక్కుల నీరు వదలాలి. కుడికాలువ గానీ, ఎడమకాలువ గానీ సిస్టం, డిజైన్ బాగాలేనందున వీటి కెపాసిటీ ఎంత ఉందో అంత నీరు ఈ కాలువలు తీసుకోలేని పరిస్థితి. కాలువలలో మొత్తం సిల్ట్ పేరుకుపోవడం, వీటికి తగిన చర్యలు తీసుకోని కారణంగా ఈ రెండు కాలువల చివరి వరకు నీరు పోవాలంటే, ఇంకో 12 వేల క్యూసెక్కుల నీరు యిస్తే తప్ప లాభం లేదు. 11 వేల క్యూసెక్కులు పూర్తిగా యిస్తేనే జరుగుతున్న పరిణామాలు ఈ విధంగా ఉన్నాయి. కాలువల లైనింగ్ సరిగా ఉండడంలేదు. కాలువలు సరిగా ఉండకపోవడంలో 4 సంవత్సరాల నుండీ సరిగా నీరు వదలని పరిస్థితి, ఆ వదిలే నీటికి కూడా కాలువలు గండ్లు పడడం జరుగు తోంది. నాగార్జునసాగర్ ఎడమకాలువను మీరు నల్గొండ దగ్గరనుంచి చూస్తే అది నాపరాయితో లైనింగ్ చేస్తే ఇప్పుడు ఒక్క రాయిలేదు. గోడ కూలిపోయింది. అదేవిధంగా ఈ బ్యాంకుల కన్సాలిడేషన్ ఏ మాత్రం బాగాలేదు. అనేక సందర్భాలలో కూడా బోర్డు మీటింగ్‌లో చెప్పాను. భీమకుట్టినట్లయినా లేదు; ఈ ప్రభుత్వానికి. బ్యాంక్ బేస్‌మెంట్స్ దగ్గర 5, 6 మీటర్లు ఎత్తులోనయినా, బ్యాంకుదగ్గర అండర్‌టన్నెల్ ఉంటే బాగుంటుంది. సిమెంట్, ఇసుక పెట్టి కట్టించాల్సిన లైనింగ్ రేగడిబురద పెట్టి కట్టించారు. రేపు 23వ తేదీ మీటింగ్ పెడతామన్నారు. అది దేనితో కట్టారో ఆ మెటీరియల్‌ను అధికారుల ముందు 11.30 ఉ
ప్రదర్శనకు పెట్టదలచుకున్నాను చీఫ్ ఇంజనీర్ కూడా ఉంటారు కాబట్టి. సమాధానంలో ఎర్ర సిమెంట్ అని అన్నారు కానీ దానిని పట్టుకు వచ్చి మీకు చూపిస్తాను. ఈ పరిస్థితి వల్ల ఇది అధ్వాన్నంగా ఉన్నదని చెప్పి మేము గత 6, 7 సంవత్సరాల నుంచి తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పటినుంచి కూడా మేము మొత్తుకున్నాము. రాజారావుగారు చీఫ్ ఇంజనీర్‌గా ఉన్నప్పుడు మేము ఆయనను అడిగాము "అయ్యా, ఇంకా డబ్బులు ఎన్ని కావాలి" అని.

 రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయములు : (1) నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుండి కృష్ణాజిల్లాకు నీళ్ళ వదలడంలో జాప్యాన్ని గూర్చి.

ఇప్పటికి 650 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టబడ్డాయి. అటు కాని, ఇటు కాని, మరొక 75 కోట్లు, 75 కోట్లు చొప్పున రు. 150 కోట్ల రూపాయలు ఖర్చు పెడితే గాని, చివరి దాకా నీళ్ళ ఇవ్వడం గాని, డ్రైనింగు జరగడం కాని, అక్రమంగా ఉన్నవాటిని సరిదిద్దడం గాని సాధ్యం కాదని చెప్పారు. 1989లో అటు 14 కోట్లు ఇటు 14 కోట్లు చొప్పున ఇస్తామని అన్నారు మరి 14 కోట్ల రూపాయలు ఇవ్వలేదు. దయచేసి, కొంచెం నోట్ చేసుకోవాలి అని కమాండ్ ఏరియా మంత్రిగారికి నేను మనవిచేస్తున్నాను. అయితే, ఈ రకమైన పరిణామాలవల్ల, మెయింటెనెన్సుకు డబ్బు ఇవ్వనందువల్ల, అదనపు నిధులు కేటాయించనందువల్ల, దయనీయమైన పరిస్థితి ఏర్పడింది.

ఎడమ కాలువ క్రింద, ఫస్ట్ జోన్, సెకండ్ జోన్, థర్డ్ జోన్ అని మూడు జోన్స ఉన్నాయి. ఈ సెకండ్ జోన్‌లో ఐ.డి. క్రాప్‌లకు ఇవ్వాలి, దాంతో గట్టుకు కూడా ఇవ్వాలి. అదే విధంగా పైన కూడా ఉంది. కాని అత్యధిక భాగం కృష్ణా జిల్లాకు సంబంధించినంతవరకు మూడవ జోన్‌లో ఉంది. ఆ మూడవ జోన్‌కు నవంబరు నెల నుంచీ నీళ్ళ ఇవ్వాలి. ఈ నవంబరు నెల నుంచి నీళ్ళ ఇవ్వాల్సి వస్తే, ఏ సంవత్సరం కూడా నవంబరు మొదటి వారం నుంచి ఇవ్వలేదు. చివరలో మేము నీళ్ళ ఇస్తున్నాము కాబట్టి తెగిపోతాయని చెబుతారు. దయచేసి తమరు సానుభూతితో వినాలని నా విజ్ఞప్తి.

1991-92లో నవంబరు మొదటి నుంచి ఫిబ్రవరి ఆఖరువరకు 5 చోట్ల గండ్లు పడ్డాయి. మూడవ జోన్‌లో మునేరు దాటిన తరువాత, 72వ కిలోమీటరు నుంచి, 76వ కిలోమీటరు వరకు 4 చోట్ల గండ్లు పడ్డాయి. మిర్యాలగూడెం దగ్గర ఒకచోట పడింది. 5 సార్లు గండ్లు పడ్డాయి. సగటున ఈ గండ్లు పూడ్చడానికి 10 రోజులు సమయం తీసుకుంటుంది. అయిదు పదులు 50 రోజులు ఈ గండ్లు పూడ్చడానికే సమయం సరిపోతుంది. నేను ఇంతకుముందు ఇదే సమావేశాలలో చెప్పాను, మీరు విన్నారు. రైతులు ఒక్కొక్క ఎకరానికి 3 వేలు, 4 వేలు రూ.ల చొప్పున ఖర్చుపెట్టుకొని, వేరుశనగ వేసుకున్నారు. ఆ రైతులు కళ్ళనుంచి నీళ్ళకు బదులు రక్తపు బొట్లు కార్చారు. మళ్ళీ ఈ సంవత్సరం ఎడమ కాలువ క్రింద ఇప్పటికి 3 సార్లు గండ్లు పడ్డాయి. నేను వెళ్ళి చూచాను. 76వ కిలోమీటర్ వద్ద పెద్ద గండి పడింది. అది పూడ్చడానికి 10 రోజులు పట్టింది. నవంబరు 4వ తేదీన గండి పడితే, నవంబరు 15వ తారీఖు వరకు నీళ్ళ ఒదలలేదు. 45వ కిలోమీటర్‌లో మళ్ళీ గండి పడింది. దానికి కూడా 5 రోజులు పట్టింది. మళ్ళీ 55వ కిలోమీటర్‌లో గండి పడ్డింది. ఇప్పటికి 3 సార్లు నవంబరులో గండి పడింది. ఐ.డి. క్రాప్స్‌కు నేరు పోవలసిన ఆ కాలువ ఇప్పటికి 3 సార్లు గండి పడింది. అది పూర్తి అయ్యేటప్పటికి ఎన్నిసార్లు గండి పడుతుందో కూడా మేము చెప్పలేము. అదే విధంగా కుడి కాలువ క్రింద మాచర్ల దగ్గర, నెం. 20, 29 కిలోమీటర్ల దగ్గర ఎప్పుడూ గండ పడుతుంది. దీని మీద వీర్రాజు కమిటీ అనే ఒక కమిటీ వేశారు. ఆ కమిటీ రిపోర్టు

ఇచ్చింది. మేము కూడా అక్కడకు పోయాము. అయ్యా, మాకు కంఠశోష వద్దు, మీరు ఎక్స్‌పర్ట్ కమిటీ వేసి, దీనికి ఎన్ని నిధులు కావాలో తేల్చండి. ఇప్పటికే మీరు అప్పులు చేస్తున్నారు, ఇంకా కాస్త అప్పు చేయండి, రు. 650 కోట్లు ఖర్చు పెట్టారు, ఇది దుర దృష్టకరం, నీరు అందడంలేదు, రైతులు ఏడుస్తున్నారు అని చెబితే ప్రభుత్వం పెడ చెవిని పెట్టింది. ఈవేళ పరిస్థితి ఎట్లా వచ్చింది అంటే, మన పల్లెటూళ్లలో ఒక సామెత ఉన్నది. తిన్న కుక్క తినిపోతే, కన్న కుక్కను కట్టేసి కొటినట్లు, ఇవ్వాళ మీరు నిధులు ఇవ్వరు, ఎవ్వరో అధ్వాన్నంగా కట్టిపోయారు, నిధులు దుర్వినియోగమయ్యాయని. మెయింటెనెన్సు చెయ్యాల్సి వచ్చేటప్పటికి అధికారులకు ఏమీ చాతకావడంలేదు పాపం. వారు ఏమీ చేయలేరు. మీరు డబ్బులిస్తే కదా వారేమైనా చేసేది. మీరు రెండు కోట్లు రూపాయలు ఇచ్చారు. ఇది దయనీయమైన పరిస్థితి ఈ రెండు కోట్లలో జీతభత్యాల క్రింద పోను, 113 లక్షల రూపాయలు ఇచ్చారు ఎడమ కాలువ క్రింద. అదే కుడి కాలువ క్రింద మిగతా భాగం అదీ జీతభత్యాల క్రింద పోయాయి. రు. 1 కోటి, 60 లక్షలు పాత పనులకు ఇవ్వలేదు. ఆ మొత్తాన్ని మీరు ఇంతవరకు ఇవ్వకపోవడంతో మన పరపతి పోయింది. ఏ కాంట్రాక్టరు ముందుకు రావడం లేదు. నాగార్జునసాగర్ పని అంటే, ఎవరూ మేము చేయమని, పారిపోతున్నారు. ఇప్పటికి నాలుగేళ్లు అయింది వాళ్లకు ఇవ్వాల్సి వచ్చి. మీరు రెండు కోట్లు రూపాయలిచ్చి బాగు చేయమంటే ఏమి బాగు అవుతుంది?

మెయింటెనెన్సు గురించి రోశయ్యగారు పోయిన సమావేశాలలో చెప్పారు పాపం, ఎకరానికి రు. 40/- లు ఇస్తున్నామని. నా విజ్ఞప్తి ఏమిటంటే, మీరు ఎన్ని రూపాయలైనా ఇవ్వండి, జీతభత్యాలతో మీరు ముడి పెట్టకండి, అలా ముడి పెడితే, వాళ్లకు మిగిలేది ఎకరానికి అర్ధరూపాయి మాత్రమేనని చెప్పడం జరిగింది. నైజాం గవర్నమెంటు కాలం నుంచి, ఈ గవర్నమెంటు వచ్చేటప్పటికి కూడా ఈ పరిస్థితి ఇలాగే ఉంది. ఎకరానికి 10 రూపాయల చొప్పున అదనపు మెయింటెనెన్సుకు ఇవ్వండి, మెయింటెనెన్సుకు కేటాయించండి, జీత భత్యాలతో ముడి పెట్టకండి అని చెప్పాము. ఈ ప్రభుత్వానికి చెవికి ఎక్కదు, ఆలోచించే సమస్యే లేదు, ఆలోచించడానికి వీళ్లకు అవకాశం దొరకదు. ఇకపోతే చిన్న ప్రాజక్టులు కానీ, పెద్ద ప్రాజెక్టులు కానీ, మెయింటెనెన్సు పేరుతో ఇచ్చే గ్రాంట్స్ తోనే పరిష్కారం కాదు. అప్పుడప్పుడు కొన్ని అదనపు నిధులు కూడా ఇవ్వాలి. అదనపు నిధులు ఇస్తే తప్ప కాలువలు బాగుపడవు. అందుకని, ఇందాక విద్యాధరరావుగారు చెప్పినట్లు లక్ష ఎకరాలకు ఇంకా నీరు పోలేదు. ఆ కాలువ పూర్తి కాలేదు. వేంపాడు మేజర్, వగైరా, వగైరా అన్నీ కలుపుకుంటే. అందుకని నా విజ్ఞప్తి ఏమిటంటే, రేపు మీరు 23వ తేదీన పెట్టబోయే మీటింగుకు అధికారులందరిని పిలవండి, సమయం తీసుకోండి, చర్చించండి. ఇది ఒక వేడుకకోసమని కాకుండా, మీరు ఒక టీమును వెయ్యండి, అధికారులతో, అనధికారులతో, ఇది ఒక మ్యాటియం క్రిందనే పనికి వస్తుంది – నాగార్జునసాగర్ నీరు, అందుకని నా విజ్ఞప్తి ఏమిటంటే, అదనపు నిధులను ఇవ్వాలి. దాంతోపాటు అధికారులు వేరు కాబట్టి, వారిని కూడా నియమించాలి. తెలుగుదేశం

ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఒక సూపర్‌వైజర్‌ను బంధించి పారేసి, కాలువలు దిగగొట్టి పెట్టు కున్నారు. ఇంజనీర్లు పోయినా ఏమీ చేయలేరు. అందుకని, రెవిన్యూ అధికార్లు, ఇంజనీర్లు, పోలీసు అధికారులు కలిసి, ఒక జాయింట్ టీం వేసి చివర భూములకు నీళ్ళు ఇవ్వాలని ఒక నిర్ణయం తీసుకుంటే, దానిని పాటించే దిక్కే లేదు. రెవిన్యూ అధికారులు పట్టించుకోరు. ఈ రకమైన స్థితిలో ఉంది. అందుకని నా విజ్ఞప్తి ఏమిటంటే, మీరు ఉన్నత స్థాయిలో అధికారులను పిలిపించండి. 23వ తారీఖున మీటింగు ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు. దీని మీద ఒక శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోండి. ఇప్పటికి దేశం అప్పుల పాలయ్యింది. ఇంకా కాస్త అప్పులు చేయండి, లేదు, రైతుల మీద వేయండి. కాని రైతులను అర్చవద్దని నేను మనవిచేస్తున్నాను. ఆ రకమైన చర్యలు తీసుకుంటే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదని చెప్పి, దీనికి ప్రభుత్వం సరియైన రీతిలో స్పందించాలని, ఆ రకమైన చర్య తీసుకోవడం ద్వారా రైతులను ఆదుకోంటారని మనవి చేస్తూ, మీరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెబుతూ ముగిస్తున్నాను.

శ్రీ ఎన్. రఘురాం:– అధ్యక్షా, మా కృష్ణాజిల్లాలో, ఈ కృష్ణ అనేది ఈ జగ్గయ్య పేట, నందిగామ, మైలవరం, అలాగే నూజివీడు గన్నవరం తాలూకాలలో క్రింది ప్రాంతం. నాగార్జునసాగర్ లెఫ్ట్ కమాండ్ ఏరియా క్రిందకు వస్తుంది. నిజంగా మాకు ఈ నీళ్ళు రావడమనేది 15 సంవత్సరాలనుంచి కూడా ఒక ప్రధానమైన సమస్య. మొదట నుంచి ఇప్పటివరకు మేము చూస్తున్నాము, ఈ సమస్య ఏ సంవత్సరానికా సంవత్సరం పరిష్కారం అవుతుందనే ఆశతో ఎదురు చూడడం, చివరకు వచ్చేటప్పటికి అది పరిష్కారానికి నోచుకోకుండా, ఈ వెస్ట్ కృష్ణా యావత్తు కూడా దీని క్రింద ఉన్నటువంటి రైతాంగం చాలా ఇబ్బంది పడడం, ఆందోళనకు గురి కావడం జరుగుతోంది. నేను ఎం.ఎల్.ఎ. అయిన ఈ 8 సంవత్సరాల నుంచి చూస్తూనే ఉన్నాను. ప్రతి సంవత్సరం, ఇది ఏదో పరిష్కరించలేని ఒక తీరని సమస్యగా తయారైంది. ఈ సంవత్సరం మరీ చాలా ఇబ్బందికర మైనటువంటి పరిస్థితి ఏర్పడింది. ఈ సంవత్సరం ఉన్నటువంటి వర్షాభావ పరిస్థితులు – నీళ్ళు కూడా చాలా లేట్‌గా ఇవ్వడం జరిగింది ఈ సెకండ్ జోన్‌కి. ఈ జగ్గయ్యపేట, నందిగామ తాలూకాలు వచ్చేటప్పటికి సెకండ్ జోన్‌లో ఉన్నాయి. మూడవ జోన్‌లో మైలవరం అవతలి ప్రాంతాలు ఉన్నాయి. ఈ సెకండ్ జోన్‌కు నీరు చాలా ఆలస్యంగా ఇచ్చారు ఈ సంవత్సరం. అది కూడా నందిగామ బ్రాంచ్ కెనాల్ నుంచి ఉన్న 90 వేల ఎకరాలకు గాను, దాంట్లో కేవలం 54 వేల ఎకరాలకు మాత్రమే అటు వెట్‌కు కానివ్వండి, ఇటు డ్రైకు కానివ్వండి. ఈ రోజున పంటలు వేయడం జరిగింది; మిగిలిన 50 శాతం ఈ రోజుకు కూడా ఏ విధమైన పంటలకు కూడా నోచుకోలేదు – ఏదో సన్‌ఫ్లవర్ లాంటి వాటిని ఇప్పుడిప్పుడే వేసుకుంటున్నారు. ఇదీ ఇక్కడ ఉన్న పరిస్థితి. ఈ మధ్య విజయ భాస్కర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజుకు రెండు మూడు రోజులు పట్టిన తుఫానులవల్ల చాలా చోట్ల వర్షాలు పడ్డాయి. కాని అక్కడ మా జగ్గయ్యపేట, నందిగామ ప్రాంతాలలో కనీసం ఎటువంటి వర్షాలు పడలేదు. ఆ కారణంగా ఇంకా

తీవ్రమైనటువంటి పరిస్థితి అక్కడ నెలకొనిఉంది. ఇక్కడి ఏలూరు మేజర్, నందిగామ బ్రాంచ్ కెనాల క్రింద కానివ్వండి, నందిగామ, ఛెంబురప్పాడు మండలాలలక్ష కానివ్వండి, అలాగే దాములూరు మేజర్, అంటే, బోనకలుల బ్రాంచి కెనాల్ క్రింద ఉన్నటువంటి వత్సవాలు, పెనుగండిపోలు మండలాలలో చాలా తీవ్రమైనటువంటి నీటి ఎద్దడి ఉన్నది. ఇక్కడ ముఖ్యంగా గమనించవలసిన విషయం – ఈ నాగార్జునసాగర్ డిస్ట్రిబ్యూషన్‌కు, మెయింటినెన్సుకు సంబంధించి అక్కడ చాలా ఇబ్బందికరమైనటువంటి పరిస్థితి ఉన్నది.

జగ్గయ్యపేటలో ఒక డివిజన్ ఉన్నది. అక్కడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టు ఖాళీగా ఉన్నది. అయితే టీకులపల్లి మొత్తం కూడా ఒక సర్కిల్‌గా ఉన్నది. నా ఉద్దేశ్యం, ఈ నందిగామ సెకండ్ జోన్, ఫస్ట్ జోన్, అలాగే, మూడవ జోన్, వీటన్నిటిని దృష్టిలో 11·40
పెట్టుకుని, మళ్ళీ ఈ సర్కిల్ మొత్తాన్ని మెయింటినెన్సు పరంగా రీ-డివిజన్ చేయాలని ఉ. కోరుతున్నాను. చాలా సంవత్సరాలబట్టి రిపేర్లకు నోచుకోకుండా ఉన్న మా జగ్గయ్యపేట, నందిగామా తాలూకాలలో శనగపాడు మేజర్ వన గాని టూ గాని, దాములూరు మేజర్, ఏలూరు మేజర కానివ్వండి వీటన్నిటికి ఎక్కువ నీరు కేటాయించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కుడపూడి ప్రభాకరరావు:– 9-6-1992న ఖమ్మంలో జరిగిన ఖరీఫ్ వర్కు షాపులో తీసుకున్న నిర్ణయం ప్రకారం 3వ జోనుకు అంటే నాగార్జునసాగరు ఎడమకాలువ ద్వారా కృష్ణా జిల్లాలోని ఆరుతడి పంటలకు స్థిరీకరించిన ప్రాంతానికి 1-11-1992 నుండి నీటిని విడుదల చేయాలని ప్రతిపాదించడం జరిగింది. అయితే, నైరుతి ఋతుపవనాలు ఆలస్యంగా ప్రారంభం కావడంవల్లను, అందువల్ల శ్రీశైలం, నాగార్జునసాగరు రిజర్వాయర్లలోకి ఆగష్టు నెల మొదటి పక్షం వరకు తగినంగా ప్రవాహాలు రానందువల్ల 16-8-1992 వరకు నాగార్జునసాగరు ఎడమ కాలువ క్రింద పూర్తి నీటి అవసరాలను తీర్చడానికి సరిపడా కావలసినంత నీరు శ్రీశైలం, నాగార్జునసాగరు రిజర్వాయర్లలోకి చేరలేదు. అందువల్ల, 15-7-1992 నుండి ఆయకట్టు ఒకటవ జోను 11వ భాగం వరకు నీటిని విడుదల చేయడం జరిగింది. 22-8-1992 నుండి ఒకటవ జోనులోకి మిగిలిన భాగాలకు, 25-8-1992 నుండి 2వ జోను అంతటికీ నీటిని విడుదల చేయడం జరిగింది. రిజర్వాయరు నీటిమట్టాల పరిస్థితి మెరుగు పడనప్పటికీ, నాగార్జునసాగరు ఎడమ కాలువ ఒకటవ జోనులో నీటి విడుదలకు ఫ్రీఫ్లో పరిస్థితివల్ల ఆటంకం కలుగుతున్నది. కనీసం ఒకటవ జోను ఆయకట్టుకు కావలసిన నీటి విడుదలను కొనసాగించడం కూడా సాధ్యపడలేదు.

దీని పర్యవసానంగా, వ్యవసాయ కార్యకలాపాలు మందకొడిగా జరిగి, ఆగష్టు చివరివారంలో మాత్రమే వేగాన్ని పుంజుకున్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని 1వ జోను, 2వ జోను, 3వ జోనులలో నాగార్జునసాగరు ఎడమ కాలువతో నీటిని క్రమబద్ధం చేయడాన్ని మరల సమీక్షించి, నీటిని విడుదలచేసే తేదీలను సవరించడం జరిగింది. ఆ

ప్రకారంగా, సాగునీరు, ఆయకట్టు అభివృద్ధి (వి.డబ్ల్యు) నాగార్జునసాగారు ప్రాజెక్టు II (2) శాఖ, జి.ఓ.ఆర్.టి. నెం. 817 ననుసరించి 3వ జోనుకు అంటే నాగార్జునసాగారు ఎడమ కాలువ క్రింద కృష్ణా జిల్లా ఆయకట్టుకు 8-11-1992 నుండి నీటిని విడుదల చేయాలని నిర్ణయించడమయింది.

అయినప్పటికీ, 1992, నవంబరు 5వ తేదీ, 6వ తేదీ మధ్య రాత్రి 21వ ప్రధాన బ్రాంచి కాలువకు 69449 కిమీ. వద్ద గండి పడింది. అందుచేత, 8-11-92న తొలుత నిర్ణయించినట్లుగా 3వ జోనుకు నీటిని విడుదల చేయడానికి వీలుపడలేదు. కృష్ణా జిల్లాకు వర్తించే విధంగా 3వ జోనుకు 22-11-1992 నాటికి నీటిని విడుదల చేసేందుకు వీలుగా గండిని పూడ్చే పనులను యుద్ధ ప్రాతిపదికపై చేపట్టడం జరిగింది. పని పూర్తి అయింది. నీటి విడుదల సాపేక్షికంగా మొదట తక్కువగా వున్నప్పటికీ, ఈ విడుదలలు క్రమేణా పెరిగాయి. నీటి ప్రవాహం 7-12-1992 నాటికి 1200 క్యూసెక్కులకు చేరుకుంది. 21వ ప్రధాన బ్రాంచి కాలువలో ప్రస్తుతం నీటి విడుదల సమారు 1200 క్యూసెక్కులకు పెరగడంతో చివరి భూములకు కావలసిన నీటి అవసరాలను కూడ స్వల్ప వ్యవధిలోనే తీర్చడమవుతుంది. నిన్న సాయంత్రం అంటే 20వ తారీఖు సాయంత్రం నాటికి 1167 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. 1200 క్యూసెక్కులు చేయాలని ఉద్దేశం. అలాగే ఈ బ్రీచ్ 69.45 కి.మీ. దగ్గర 30 మీటర్లదాకా బ్రీచ్ పడింది. 12 రోజులు పని పూర్తి చేయడం జరిగింది. ఒక యు.టి. దగ్గర అంటే క్రింద మెంసంట్రీ వాల్‌లో రెండు స్టోన్స్ ఊడిపోవడం వల్ల అక్కడ అకస్మాత్తుగా సింక్ అయిపోవడం అంటే కాలువలోంచి నీరు క్రిందకు పోవడం జరిగింది. అక్కడే లెఫ్టు బాంక్‌లో బ్రీచ్ పడడంవల్ల విపరీతంగా నీరు క్రిందకు పోడంవల్ల టైల్ ఎండ్‌కి నీరువెళ్ళే పరిస్థితి రాలేదు. ఇక్కడ ఉంటే కొంతమంది గౌరవనీయసభ్యులు మనవి చేస్తున్నట్లుగా కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. అది వాస్తవం. ఈ కెనాల్స్ అన్నీ కూడా బాగా సిల్ట్ఆప్ అయిన మాట వాస్తవం. అలాగే బాన్క్స్ అన్నీ ఉండే స్టాండర్డ్స్ లేదు. మాక్జిమమ్ సప్లయ్ ఆఫ్ వాటర పోవడానికి భేర చేసే కెపాసిటీ లేదని తెలుస్తుంది. banks are not up to the standard. అలాగే బాన్క్స్ రైజ్ చేయవలసిన అవసరం ఉంది. డీసిల్టింగ్ చేసే అవసరం ఉంది. యు.టి.స్. కూడా రిపేరు చేయవలసి ఉంది. దీనికి తోడు కొన్ని మనుషులు చేసిన సమస్యలున్నాయి. అప్పర్ రీచస్‌లో కొన్ని స్ట్రక్చర్స్‌కి టాంపరింగ్ చేస్తున్నారు. కొన్ని చోట్ల కావాలని తప్పడు ఉద్దేశ్యంతో కొంత మంది స్ట్రక్చర్స్ పాడు వేయడం జరుగుతుంది. వాటిని విరగొట్టడం జరుగుతుంది, తీసివేయడం కూడా జరుగుతుంది. కొన్ని చోట్ల డ్రాప్ష్ ఫ్యాయిస్ వేసిన చోట్ల వాటిని బ్రేక్‌చేయడం జరుగుతుంది. ఈ విధమయిన సమస్యలు కేవలం సహజంగా కొన్ని ఇబ్బందులవల్ల జరిగేవి కాకుండా కొన్ని మనుషులు సృష్టించిన సమస్యలు అదే కొన్ని స్వార్థంతో కొంత మంది అప్పర్ రీచస్‌లో ఉండేవారు తమ నీరు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో పొరపాట్లు చేయడంవల్ల లోయర్ రీచస్‌లో ఉన్నవారికి ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇవన్నీ దృష్టితో పెట్టుకొని గౌరవసభ్యులు కోరారు. పటువంటి సమస్యలపై ఆరోపణలు చేయడానికి బదులు అందరమ్

కలిసి అంటే ఆఫీసర్లు, ఎమ్.ఎల్.ఏలు కూర్చుని మాట్లాడుకుంటే బాగుంటుందని ఇందాక అధ్యక్షులవారు చేసిన సలహా మేరకు 23వ తేదీ 3 గంటలకు కమిటీ రూములో సమావేశము ఒకటి సంబంధిత చీఫ్ ఇంజనీర్లు, సంబంధిత ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీగారు అలాగే మన సభానాయకులు రోశయ్యగారిని రిక్వెస్ట్ చేయడం జరిగింది. వారు కూడా అప్పుడు ఫైనాన్స్ మినిస్టర్‌గా ఉన్నారు కాబట్టి వారుకూడా సభలో ఉంటే బాగుంటుందని వారిని ఆహ్వానించాను. వారు తప్పకుండా వస్తామన్నారు. కాబట్టి 23వ తారీకు మధ్యాహ్నం 3 గంటలకు జరిగే సమావేశంలో ఏ ఏ సమస్యలు నివృత్తి చేయవలసి ఉంటుందనే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మిమ్ములనందరిని అంటే ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ పార్టీస్, పాలిటిక్స్ మనమంతా ఇంఫార్మియల్‌గా అక్కడ రైతుయొక్క శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని మాట్లాడదాము, వీలయినంతవరకూ అక్కడ చేయగలిగింది చేద్దాము. మరికొన్ని రిసోర్సెస్ పెంచడానికి కావలసిన నిర్మాణాత్మకమయిన సూచనలిస్తే బాగుంటుందని ఎంతసేపూ విద్యాధరరావు లాంటివారు మామీద బెడ్డలు మాత్రమే విసరకుండా కొన్ని పువ్వులు కూడా విసరడానికి ప్రయత్నం చేయండి. కొన్ని నిర్మాణాత్మకమయిన సలహాలు ఇవ్వడానికి ప్రయత్నం చేయండి.

(అంతరాయం)

నేను కూడా రైతునే. వినడానికి నాకు బాధగా ఉంది. ఇందాక చీఫ్ ఇంజనీర చెబుతున్నారు. సుమారుగా 30 కోట్ల రూపాయలకు పైబడి ఎంతో ఇస్తుంటే దాదాపు ఇదంతా జీతాల క్రింద పోతుంది. ఈ స్ట్రక్చర్ రిపేరు చేయడానికి ఎక్కడ ఉంది? డీసిల్టింగ్ ఆపరేషన్స్‌కి డబ్బు ఎక్కడ ఉంటుంది. బండ్స్ రైజ్ చేయడానికి డబ్బు ఎక్కడ ఉంది. ఇటువంటి విషయం అంటే ఎప్పుడో ఇక్ష్వాకుల కాలనాటికి నియమించిన పన్నులు పద్ధతులు కొన్ని మార్పులు చేసి మనము కూడా కొన్ని నిర్మాణాత్మక సలహాలు ఇచ్చి ప్రభుత్వానికి మనము సహకారాన్ని అందివ్వడానికి ప్రయత్నం చేయాలని, సలహాలను తప్పకుండా ఇవ్వాలని కొంతమంది సభ్యులు ఇక్కడ లేనివారికి తమకు తెలిసినవారు తెలియజేసి వారిని అందరిని సభలోకి వచ్చేట్లు చేయాలని, మీరు చెప్పే సలహాలు తప్పకుండా ప్రభుత్వపరంగా మన సమావేశమయిన తర్వాత ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చి వీలయినంతవరకు మేలు చేయ 11-5
డానికి మనము సహకరిద్దామని మనవిచేస్తూ, తమరు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు ఉ. తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ యం. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, 20వ తారీకు రాత్రి 12 వేల క్యూసెక్కుల నీరు వదిలారని మంత్రిగారు చెప్పారు.

శ్రీ కె. ప్రభాకరరావు:- లేదు లేదు అలా అనలేదు 12 వేల దాకా వదిలే వీలు అవకాశం ఉన్నదని చెప్పాను.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయములు : (1) నాగార్జునసాగర్ ఎడమ కాలువ నుండి కృష్ణాజిల్లాకు నీళ్ళు వదలడంలో జాప్యాన్ని గూర్చి.

శ్రీ యం. వెంకటేశ్వరరావు:- అలా జరగలేదు. కమాండ్ ఏరియా వాళ్ళ క్రింద ఉంది కాబట్టి దయచేసి కమాండ్ ఏరియా ఇది కాబట్టి ఇరిగేషన్ సెక్రటరీని, లెఫ్ట్, రైటు సి.ఇ.లను కూర్చోబెట్టుకొని ఈవేళ మాధవరం రిజర్వాయర్ (రెండు మూడు జోన్‌లకి) సి.ఇ. జగ్గయ్య పేట వారికి ఫోన్ చేస్తే మూడు అడుగుల వాటర్ ఉంది అధ్యక్షా. మూడు అడుగుల వాటర్ అంటే అసలు క్రిందకు వెళ్ళడానికి వీలు లేదు అధ్యక్షా మాధవరం ట్యాంకు పరిస్థితి అదే. మాధవరం డ్యామ్‌లో వాటర్ ఓవర్ ఫ్లో అవుతోంది. కేవలం అఫీషియల్స్ అశ్రద్ధ వల్ల ఈ అప్ అండ్ డౌన్‌లు జరుగుతున్నాయి. నవంబరులో విడువ వలసిన నీరు డిసెంబరులో ఇచ్చారు. జోన్ 2కి వాటర్ వస్తుందనే నమ్మకం పోయింది. ఇప్పటి వరకు రైతు ఎకరానికి 5 వేల రూపాయల వరకు ఖర్చు పెట్టాడు. కాటన్‌కి, మిర్చికి, పసుపు వగైరాలకు. ముందు చూపు లేకుండా నల్గొండ జిల్లాలో రెండు లక్షల యాభైవేల ఎకరాలకు సెకండ్ క్రాప్‌కు వాటర్ ఇచ్చారు. డెప్యూటీ కెనాల్ అంటే అదే కెనాల్ నుండి వాటర్ రావాలి. జోన్ 1, 2, 3 కి లెఫ్ట్ కెనాల్ నుండి రావాలి. ఒక వైపు కృష్ణా జిల్లా అప్ ల్యాండ్‌లో డా. కె. యల్. రావుగారి పుణ్యమా అని 3 సంవత్సరాలు సక్రమంగా వచ్చాయి. ఈ 25, 30 సంవత్సరాల నుండి మేము మినిస్టర్‌గా ఉన్నప్పటికి యం.ఎల్.ఏ.గా ఉన్నప్పటికి ఎంత ప్రయత్నం చేసినప్పటికి కూడా కొన్ని సందర్భాలలో సక్సెస్ అవుతోంది. రెండు అఫీషియల్స్‌లో కో ఆపరేషన్, కో ఆర్డినేషన్ లేకపోవడం. 23వ తారీకున జరిగే మీటింగ్ హైదరాబాదులో కాకుండా నందిగామా, నూజివీడు ప్రాంతాలలో జరపండి, మీ ఇష్టము వచ్చిన కెనాల్ తీసుకొని చర్చ జరపండి. రైతులు అన్ని పార్టీలకు చెందిన వారు ఉన్నారు. రైతాంగముతో మనం చెలగాటం ఆడుకోవద్దు, అసలే వాళ్ళు సర్వ నాశనము అయిపోయారు. ఏ ప్రభుత్వము వాళ్ళను ఆదుకోవడం లేదు. వారిలో ఏ పార్టీని గెలిపించినా మనకు ఫలితం లేదనే నిస్సహాయ స్థితి నెలకొని ఉందని మనవి చేస్తున్నాను. కాబట్టి తాలుకా హెడ్ క్వార్టర్స్‌లో కానీ, మండల హెడ్ క్వార్టర్స్‌లో కానీ మీటింగ్ పెట్టుకోండి. నాగార్జునసాగర్ అఫీషియల్స్ ఎవరైనా సి.ఇ. దగ్గర నుంచి ఇరిగేషన్ సెక్రటరీ వరకు అందరినీ వాళ్ళ ఇష్టము వచ్చిన కెనాల్ వరకు తీసుకువెళ్ళండి. ఈ విధంగా రైతాంగాని ప్రాణాలతో చెలగాటమాడడం ఒకసారి ఆలోచించమని మనవిచేస్తున్నాను.

ఛైర్మన్:- మంత్రిగారూ మీరు క్లారిఫికేషన్ ఒకసారే ఇస్తారా? ఇప్పటికిప్పుడే సమాధానం చెపుతారా?

శ్రీ యం. రత్నబోసు:- అధ్యక్షా తాటి చెట్టు ఎందుకు ఎక్కావురా అంటే దూడ మేతకని చెప్పినట్లుగా ఉంది. సాగర్ నీరు అందడం లేదు మీరు ఎప్పుడో నవంబరు ఫస్టుకి ఇస్తామన్నారు కానీ ఇంతవరకు సరిగా రావడం లేదు. ఈశాన్య ఋతుపవనాలు రావడం ఆలశ్యం అయినందువల్ల నీరు ఇవ్వలేకపోతున్నామని లేక వర్క్‌షాప్‌లో నిర్ణయం తీసుకొన్నాం నెం. 1 కి ఇవ్వడానికని ముడిపెడితే ఎట్లా? అసలు మీరు నిర్వహణకు పోను నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్‌కి మంజూరు చేశారు? ఇది నా ప్రధానమైన ప్రశ్న. అదీ కాక మీరు వ్యవసాయపనులు చేసుకోండని నాట్లు వేసుకోండని అనౌన్స్ చేస్తున్నారు ప్రతి

సంవత్సరము కంటిన్యువస్‌గా గండు పడుతున్నాయి? దీనికి బాధ్యులెవరు? అధికారులు ఏమాత్రము బాధ్యత వహిస్తున్నారు? అసలు రైతులకు నష్టపరిహారము ఇస్తున్నామా? ప్రభుత్వాన్ని నమ్ముకొని వారు పంటలను వేసుకోవడం, విత్తనాలు వేసుకోవడం జరుగు తోంది రైతులు ఈ విధంగా బాధపడుతూ ఉంటే మనము కనీసం సానుభూతి చూపకపోవడం మంచిది కాదు. గండ్లను పూడ్చడానికి, ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వడం, మైన్‌టెనెన్స్‌కి జీతాలు ఇస్తున్నాము తప్ప అసలు కాలువలు పూర్తి చేయడానికి రైతులకు సరిగా నీరు ఇవ్వడానికి ప్రయత్నము చేస్తున్నామా అని అడుగుతున్నాను. అదేకాక మా ప్రాంతములో బాబులపాడు బేసెస్ క్రింద కేసనపల్లి అనే ప్రధానమైన మైనర కాలువ ఉంది. దీనితో దాదాపు 12 వేల ఎకరాలు సాగులోకి వస్తాయి. దాదాపు 11 సంవత్సరాల నుండి దీని నిర్వహణ కోసం అయిదు లక్షల రూపాయలు కూడా ఖర్చు పెట్టడం జరుగలేదు. నా కృష్ణా జిల్లాలో అయిదు డివిజన్‌లు ఉన్నాయి లెఫ్టు కెనాల్‌లో భాగంగా వారు పనిచేస్తున్నారు వాళ్ళ జీతాలు తీసుకోవడం కాకుండా కనీసం వేళ్ళు 5 లక్షల రూపాయలు పని అయినా చేపడుతున్నారా అని మంత్రిగారిని అడుగుతున్నాను. మా దగ్గర గన్నవరం తాలుకా బ్రహ్మలింగ చెరువు 14 వందల ఎకరాల చెరువు ఉంది ఈ చెరువులోకి నాగార్జునసాగర్ జలాలు ఛానల్లైజ్ చేసి ఈ చెరువును నింపడం జరిగింది. ఇది ఇరిగేషన్‌కి కానీ డ్రింకింగ్ పర్పస్‌కి గానీ మా నియోజకవర్గంలో 35 గ్రామాలకు సకాలంలో త్రాగడానికి సాగు నీరు అందివ్వ గలుతాము.

శ్రీ కె. ప్రభాకరరావు:- ఆ డిబేట్స్ అన్నీ 23వ తారీకున మీటింగ్‌లో మాట్లాడవచ్చు.

శ్రీ యం. రత్నబోసు:- మనము ఈ సమస్య మీద ఇక్కడ చర్చిస్తున్నాము కాబట్టి ఈ హౌస్‌లోనే అస్యురెన్స్ ఇవ్వాలి. మీరు సకాలంలో నీరు అందించాలి లేకపోతే రైతులు వేలాది రూపాయలు వేరుశెనగ మొదలైన పంటల మీద ఖర్చు పెట్టడం జరిగింది.

ఛైర్మన్:- మీరు కూర్చోండి.

శ్రీ యం. రత్నబోసు:- దయచేసి నా బాధ అర్థము చేసుకోండి, సకాలంలో నీరు ఇస్తామని మంత్రిగారు సభలో అస్యురెన్స్ ఇవ్వమనండి.

ఛైర్మన్:- ప్లీజ్ టేక్ యువర్ సీట్.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా నేను చేసే సూచనలు ఏమంటే రెండు కాలువలకు సంబంధించిన సి.ఇ.గారిని యస్.సి.గారిని పిలిపించి మీటింగ్‌లో చర్చించాలి. సమావేశం ఏదో మొక్కుబడిగా ఉండకూడదు. ఈ మీటింగ్‌లో అన్ని వివరాలు చర్చించడానికి సిద్ధముగా రావాలి అని, ముఖ్యమంత్రిగారు కూడా వస్తే బాగుంటుందని, లేకపోతే సభానాయకుడు 12.00
అయిన ఆర్థిక శాఖామంత్రిగారు తప్పకుండా రావాలని అడుగుతున్నాను. అధ్యక్షా ఎప్పుడు మ.
అధికారులను కాల్వలనుండి నీరు రావడంలేదని అడిగినా యిక్కడ వున్నటువంటి ప్రధాన మైనటువంటి సమస్య నాగార్జునసాగర్ కెనాల్ మీద వున్నటువంటి బాలన్సింగ్ రిజర్వాయర్,

పోలేరు రిజర్వాయర్ ఫుల్ లెవల్ రావడం లేదనీ, అందుకే నందిగామ, డోర్నకల్ బ్రాంచి కెనాల్‌కూ యివ్వలేకపోతున్నామని, అధికారులు చెపుతున్నారు. రైతులు అడిగినా యిదే చెపుతున్నారు. దీని మీద చర్యలు తీసుకోవడానికి మంత్రిగారు ఒక మీటింగు పెడతామనీ దానిలో చెపుతామని అన్నారు. కాని తక్షణమే ప్రధానమైనటువంటి సమస్య పోలేరు రిజర్వాయరు ఎందుకు నిండలేదని ఆ పైన జోన్‌లోనో, లేదా బెడ్స్ నుంచి ఏదైనా ముఖ్యమైన ప్రాబ్లెమ్స్ వున్నాయా? మరి వాటిని గూర్చి తెలుసుకుని బాలన్సింగ్ రిజర్వాయర్ పూర్తి కెపాసిటీ వచ్చేటట్లు చేస్తారా? చూస్తారా? అని అడుగుతున్నాము. ముఖ్యంగా రెండు వేల రూపాయలకు పైగా అన్నారు. దానికి అదనపు నిధులు యిస్తారా? దీని విషయమై 23 తేదీ సమావేశంలో సమగ్ర చర్చ జరిపి పరిష్కారం చేస్తారా?

Sri Kudupudi Prabhakar Rao:- Sir, I would like to meet the points. అధ్యక్షా, మొట్టమొదటి విషయం నేను కేవలం శాసనసభా సమావేశంలో ఈ సబ్జెక్టుకు సమాధానం యిస్తున్నాను. మొత్తం విషయాన్ని గూర్చి అవగాహన చేసుకుని మీకు సమాధానం యిచ్చే పరిస్థితి నాకు లేదు. ఒక విషయం. మరి బోసుగారు కళాకారులు ఎన్నో సామెతలు ఆయన చెప్పగలరు. కాని వాస్తవానికి నేను చేయగలిగింది ఏమిటి అంటే వింటాను. శాసనసభ్యులతో, యం.పిలతో వచ్చినట్లయితే వారు ఈ నాగార్జునసాగర్ లెఫ్ట్, రైట్ కెనాల్స్‌కు సంబంధించినటువంటి అందరు ప్రజా ప్రతినిధులు మరియు చీఫ్ ఇంజనీర్, ఫైనాన్స్‌కు సంబంధించిన సెక్రెటరీ, అలాగే శాసనసభ నాయకుడు, మన ఫైనాన్స్ మినిష్టరు శ్రీ రోశయ్యగారు అంతా మీటింగుకు వస్తారు. ఆ మీటింగులో మనం అంతా చర్చించి మీ అందరి సలహాలు తీసుకుని తరువాత ముఖ్య మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చి తరువాత ఒక సమగ్రమైన నిర్ణయం తీసుకునే ప్రయత్నం చేయడం జరుగుతుంది. అంతే కానీ ఏదో నిమిషాల మీద హామీ యివ్వాలని అంటే కుదరదు. యాక్ట్ అనీ టుడే రిజర్వాయర్‌లో వుంటే పొజిషను 590 అడుగులు వుండ వలసింది. అయితే అదృష్టం కొద్దీ 580.80 అడుగుల నీటి లెవలు వున్నది. నీటి లెవలు అయితే వున్నది కానీ టెలెంట్ దాకా సప్లై చేయాలంటే అనాదిగా వచ్చే సమస్య ఏమిటంటే కాలువ స్లీప్ అవడానికి పార్షియల్‌గా యు.టి.లు పని చేయకపోవడం, ముఖ్యంగా కెనాల్‌లో మీరంటున్న 2 వేల క్యూసెక్కుల నీరు రాదు అంతవాటర్ రాదు. 12 వందల క్యూసెక్కులకే

గట్లు పోర్లిపోతున్నాయి. కాబట్టి యిక బాంక్స్ కూడా రైజ్ చేయవలసిన అవసరం వుంది. ఇవన్నీ వున్నటువంటి ప్రాబ్లెమ్స్. కాబట్టి ఒక నిముషంలో ప్రేస్తాను చేయను అనడానికి వీలులేదు. కాబట్టి వాస్తవాన్ని దృష్టిలో పెట్టుకుని 580 అడుగుల నీరు ఈ రోజు రిజర్వాయరులో వుంది. There is no problem to push through the water to the tail end. But, unfortunately, the bunds are not to the standards. Unless we raise the standards of the bunds and unless we desilt the canals, it is not possible to push through the water to the tail end. These are the practical prlblems. యివన్నీ కూడా మనం ఒక వాస్తవిక దృక్పథంతో రేపు 23వ తేదీన మనమందరం. సభానాయకుడు, ఫైనాన్స్ మినిష్టరుగారూ అంతా కలిసి కూలంకషంగా చర్చిస్తామని చెపుతూ ఎక్కడెక్కడి పరిస్థితులను పరిశీలించవలసి వుంటుందో ఆయా ప్రాంతాలకు రేపు ఈ సెషన్స్ అయిన తరువాత మీతోబాటు నేను కూడా వస్తాను అక్కడ అందరం చర్చిద్దాము, ఎందుకంటే నేను గోదావరి ప్రాంతంవాడిని కనుక ఈ ప్రాంత పరిస్థితుల సమస్యల అవగాహన చేసుకునేందుకు మీ అందరితో కలసి వస్తానని చెపుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ (సుజాతానగర్):- లాస్ట్‌యియర్ పెద్ద గండి పడింది. యిదే కాలువకు, యిదే కాలువ 3 జిల్లాలకు ఫీడ్ చేసే కాలువ. యిది నల్గొండ, ఖమ్మం, కృష్ణా జిల్లాలు. ఈ వర్క్‌షాప్‌పై ఒక సుదీర్ఘమైన చర్చలు జరిగాయి మీరు దాని మినిట్స్ ఆధారంగా తీసుకోండని మంత్రిగారు మీకు పురమాయించారు. యిప్పుడు యిందులో మీకు ఎక్స్‌పీరియన్స్ చాలా అవసరం. నేను చెప్పేది ఏమిటంటే లాస్ట్ ఇయర్ మినిట్స్ అధ్యయనం చేస్తే సమస్యా పరిష్కారానికి మూలం అవుతారని. కనుక దీన్ని గమనించండని నేను చెపుతున్నాను. ఖమ్మంలో జరిగింది యిది వర్క్‌షాప్ చీఫ్ ఇంజనీర్ వచ్చారు, కన్సర్న్ మినిష్టర్ దాన్పైన చాలా ఎక్కువగా చెప్పారు. లాస్ట్‌యియర్ కూడా మూడు గండ్లు పడ్డాయున్నారు. అది రెఫర్‌చేసి, కోట్ చేసుకోండి. దానివల్ల మీకు పరిష్కారం దొరుకుతుంది. ప్రపంచ బ్యాంకు నిధులను మీరు అడగాలి. ఇది పెద్ద ప్రాజెక్టు. ఇంత

పెద్ద ప్రాజెక్టులను మీరు దగ్గర పెట్టుకుని మీరు అలక్ష్యం చేస్తున్నారు. ఏవో కాకమ్మ కథలు చెప్పి సమాధానం అంటే కాదు, అవి సమస్యలను తీర్చవు. గండ్లు పడి రైతుల పంటలు సర్వనాశనమై, వారు ఇబ్బందులు పడతారని నేను చెపుతున్నాను.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:- సమస్యను దాట వేసే ప్రసక్తే లేదు. ఇంతవరకూ నేను మంత్రినికాను, యిప్పుడు మంత్రిని. ఎవ్వరీ మాన్ హాస్ హిజ్ ఓన్ స్టైల్ ఆఫ్ ఫంక్షనింగు ఒక్కొక్కరి తరహా ఒక్కొక్కలా వుంటుంది. అందుకే నేను వారినడిగి నా కార్యక్రమం చేశాను.

ఛైర్మన్:- పోయిన సంవత్సరం జరిగిన మీటింగులోని ప్రొసీడింగ్స్‌ను తీసుకుని చేయమని తెలియజేస్తున్నారు.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:- అలాగేనండీ.

(2) అన్సారీ కమీషన్ నివేదికలోని సిఫారసుల అమలును గూర్చి

శ్రీ పి. అశోక గజపతి రాజు:- అన్సారీ కమిషన్ రిపోర్టు తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. Before we go to that, I would like to bring a few points to your kind notice. The first point is, neither the Home Minister nor the Chief Minister is present here. Besides that, a summary of the Report of the Ansari Commission was placed before the House. I would like to bring to your notice as per the explanation to Sub-Section (5) of Section 3 of Commissions of Inquiry Act, the report includes interim report and all proceedings of the Commission. Nothing of that sort was placed before us. When we glanced through the Report, there is a mention of one report of Mr. Shivashanker.

(Interruptions)

Mr. Shivashanker's Report was also relied upon by the Commission. That is also not placed before us. The Addl. Superintendent of Police, Nalgonda has also.....

(Interruptions)

Sri Gade Venkat Reddy :-Sir, On a point of order.

Chairman:- Sir, he is raising a point of order on the same issue.

Sri P. Ashoka Gajapathi Raju:- Allow me to complete. I am in between my submission. Why do you throw the House into pandemonium?

The report of the Addl. Superintendent of Police, Nalgonda, on which the Commission of Inquiry has relied upcn heavily, has also not been made available to us. Volume 2, which is also part of the Report, has also not been made available to us. I would like to further draw your attention to one aspect. Whenever anything is sought to be note disclosed......

Sri P. Ashok Gajapathi Raju:-The secrets of the State 12·
are endangered in public safety. This is the parameter. మ·

(Interruptions)

Sri P. Ashoka Gajapathi Raju:-Sir, my submission is in-complete.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా! అన్వార్ కమీషన్ రిపోర్టు మీద యాక్షన్ తీసుకోవడం జరిగింది దీని మీద మనం హౌస్‌లో డిస్కస్ చేయడానికి అథారిటీ ఉందా లేదా అనేది మనం ఆలోచించాలి. ఈ రిపోర్టు మీద చర్చకు మీరు అనుమతి ఇస్తున్నారా? మీరు రూలింగ్ ఇవ్వాలి. అని కోరుతున్నాను.

This report which has been given to us is incomplete.

Sri P. Ashok Gajapathi Raju:- There are only two aspects.

Chairman:- Please resume your seat.

Sri P. Ashoka Gajapathi Raju:- Allow me to complete my submission.

Sri G. Venkata Reddy:- Point of order.

Sri P. Ashoka Gajapathi Raju:- I have got a right to make my submission.

Chairman:- Definitely you have right. Please resume your seat now. I will give you opportunity later.

Sri G. Venkata Reddy:- Under the Commission of Inquiries Act.. అన్సారీ కమీషన్ రిపోర్టు మనకు ఇవ్వడం జరిగింది. దానిని సభకు సమర్పించారు. దాని మీద ఏమీ యక్షన్ తీసుకొన్నారో సభాముఖంగా ఉన్నది. చర్చించే అవకాశం ఉందా లేదా అనేది ఇంతవరకు చరిత్రలో ప్రిసిడెంటు లేదని అనుకొంటున్నాను. ఏ రూలు ప్రకారం దీనిని చర్చకు అనుమతించారో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

Sri P. Ashok Gajapathi Raju: Sir, if you are taking it seriously you ascertain the opinion of all the opposition members.

Chairman:- Please resume your seat. Let me answser it.

Sri. P. Ashoka Gajapathi Raju:- Can I have my submission? The Hon'ble Member has sought a ruling from the Chair. Before you give a ruling you seek our opinion also because the Chair's ruling affects the working of the House.

Chairman:- I will come to that. నేను పాయింటు ఆఫ్ ఆర్డర్‌కు రూలింగ్ ఇవ్వాలి కదా? You confine yourself to the point of order raised by him.

Sri P. Ashoka Gajapathi Raju:- Allow me to make my submission. Sir, I will confine myself to the point of order. This House has namerous occasions in the past where even judgements coming out of the Hon'ble High Court and of the Hon'ble Supreme court and their merits were discussed. We never brought disrepute or sought to allege against the report of any commission of inquiry. Moreover, ....

(Interruptions)

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, allow me to say.

(Interruptions)

Chairman:- No. I take objection for it. Please take your seat. I have not allowed you. Please take your seat.

(అంతరాయం)

No. You should not have talked like that. Please take your seat. ఇంప్లిమెంటేషన్ ఆఫ్‌ది అన్సారీ కమీషన్ రిపోర్ట్సు మీదనే ఈ రోజు 304 అలౌ చేసినారు. అంతవరకు పరిమితంగా చర్చకి అనుమతి ఇస్తున్నాను. అంతా కన్నా మిగతా విషయాలలోకి నేను పోను. అన్సారీ కమీషన్ మీదనే చర్చించండి.

Now, the issue is discussion on the implementation of the recommendations of the Ansari Commission.I have no objection.

Sir P. Ashoka Gajapathi Raju:- Sir, from our Party Mr. Muddukrishnam Naidu will talk. Before him I want to bring to your notice one thing which is very clear. The Ansari Commission report was placed before us. I am not going into the merits of it. It is the summary of the report. According to Section 3 read with Sub-Section (5) of the Commission of Inqurie's Act a report includes an interim report and all the proceedings of the Commission. Sir, a report.....

(Repeated interruptions)

Chairman:-Nothing will go on record.

Sri P. Ashoka Gajapathi Raju:-I have clearly brought to your notice.

చైర్మన్:- మీరు డిబేటు చేయాలన్నా ప్రశాంత వాతావరణం ఉండాలి మొదలు మీరు అందరూ కూర్చోండి. తరువాత మీకు అవకాశం ఉంది.

Sri P. Ashoka Gajapathi Raju:- I want to bring some relevant points to your notice. మీరు ప్రొవోక్ చేస్తున్నారు.

Chairman:- One minute. నేను ప్రొవోక్ చేస్తున్నానా, మీరు బిజినెస్ అడ్వైజరీ కమిటీలో అంగీకారం ప్రకారంగా 304 రూలు క్రింద డిస్కస్ చేస్తున్నారు. అన్సారీ కమీషన్ రిపోర్ట్సు మీదనే డిబేటు చేయడానికి అవకాశం ఉంది. ఆ పరిమితిలో దానిని మాట్లాడడానికి అవకాశం ఇచ్చినాను. ఈ సందర్భంగా మరి ఏమి చేయాలో చెప్పండి. I cannot provoke.

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 1992."

(Pause)

The motion was adopted, and the Bill was introduced.

శ్రీ పి. మాధవరెడ్డి:- ఓటింగ్ పెట్టండి.

మిస్టర్ స్పీకర్:- బిల్ మూవ్‌చేశాక ఓటింగ్ ఉండదు. మీరు ముందే అడిగి ఉండవలసింది. You ought to have been asked before. Now all the things had happened. This has become a mini-Assembly. నేను ఆ విషయాలకు పోకుండా 304లో, రిపోర్టు యొక్క ఇంప్లిమెంటేషన్ విషయంలో.....

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సభ ముందు ఉంచాలా, వద్దా అనే విషయంలో హౌస్ ఒపీనియన్ తీసుకోండి.

Sri K. Rosaiah:- He is perfectly right. We agree to his demand. తమరు టైం ఫిక్స్ చేసి ఓటింగ్ పెట్టండి.

Sri Ch. Vidyasagar Rao:- Hon'ble Speaker had adjourned the House only for this purpose as to whether to take it or not.

(Interruptions)

I request the Speaker to straight away put for voting.

శ్రీ కె. రోశయ్య:- స్పీకర్‌గారు ఏ రూలింగ్ యిచ్చినా క్వశ్చన్ చేసేది లేదని ఉదయం చెప్పారు. ఇప్పుడు ప్రతిపక్షం నుండి విద్యాసాగరరావుగారు కూడా 'సభముందు వదలండి' అని అంటే అందుకు మాకు అభ్యంతరం లేదు. ఫలానా విషయం గురించి ఫలానా టైమ్‌లో ఓటింగ్ ఉంటుందని టైమ్ ఫిక్స్-చేయండి. మేము అందుకు సిద్ధంగా ఉన్నాము.

## రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము

## అన్సారీ కమీషన్ నివేదికలోని సిఫారసుల అమలు గురించి

శ్రీ ఎ. రాంబాబు:- అధ్యక్షా, మేము ప్రీవియస్‌గా అడిగిన దానిమీద కూడా మాట్లాడుటకు అనుమతించాలి.

మిస్టర్ స్పీకర్:- బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో ఒప్పుకున్న ఒప్పందం ప్రకారం ఈ రిపోర్టు యింప్లిమెంటేషన్ ఎంత వరకు వచ్చిందనేది 304 క్రింద డిస్కస్ చేస్తున్నాము.

శ్రీ ఏ. రాంబాబు:- అధ్యక్షా, నేను నోటీసు యిచ్చాను.

మిస్టర్ స్పీకర్:- మీరు 2 రిఫరెన్సులు యిచ్చారు. రేపు చూడాలి. ఇప్పటి వరకు నా నోటీసుకు రాలేదు.

శ్రీ ఏ. రాంబాబు:- రెండూ ఒకేసారి చర్చించడానికి అనుమతి యివ్వండి. మీరు బి.ఎ.సి.లో మాట్లాడే వచ్చారు. రెండూ రేపు యివ్వవచ్చు కదా.

మిస్టర్ స్పీకర్:- మీ నోటీసు చూసి రేపు యిమ్మంటే, యిస్తాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్. ఇందులో వున్న సీరియస్‌నెస్‌ను గమనించాలి.

మిస్టర్ స్పీకర్:- మీటింగ్‌లోనే వచ్చాయి. నా నోటీసుకు ప్రాపర్ ఫారంలో రాలేదు. ప్రాపర్ ఫారంలో వుంటే అడ్మిట్ చేస్తాను. You are making a statement right from the beginning which is not in the right path.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- జాయింట్ రెస్పాన్సిబిలిటీనా, లేక జాయింట్ యిర్రెస్పాన్సిబిలిటీనా?

Mr. Speaker:- There cannot be joint irresponsibility. Responsibility will always be there.

Sri Ch. Vidyasagara Rao:- Sir, I will confine to the Council of Ministers.

మిస్టర్ స్పీకర్:- ఇంప్లిమెంటేషన్ విషయంలో ఏదయినా వుంటే నోటీసు యివ్వండి. దాని ప్రకారం చేద్దాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- పదేపదే రికార్డులోకి వచ్చిన ఈ రిపోర్టు, జస్టిస్ 3.10 శ్రీరాములు కమీషన్ రిపోర్టు చర్చించాలని వచ్చింది. ఈ రిపోర్టులో చాలా స్పష్టంగా మ. వుంది. ఇది కేవలం ఒక పార్టీకి చెందిన కార్యకర్తలు, తెలుగుదేశం, బి.జె.పి. తదితర

పార్టీల వారిపైన చేసిన దౌర్జన్యం అని స్పష్టంగా ఉంది. That is in no way connected.

మిస్టర్ స్పీకర్:- అడ్మిట్ చేస్తే వద్దు అనరాదు కదా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- డిస్కషన్ వచ్చినప్పుడు కౌంటర్ క్రాస్ చెయ్యడానికి, ప్రభుత్వంలో ఉన్నారు కనుక దోషులు.....

(ఇంటరప్షన్స్)

The ball is in your court. You are humiliating the other party workers. నా మనవి ఏమంటే వెంటనే చర్చ ప్రారంభించండి.

శ్రీ ఏ. రాంబాబు:- విద్యాసాగరరావుగారు చెప్పారు.

మిస్టర్ స్పీకర్:- ఆయనకు నేను చెబుతాను. మీరు చెప్పేది చెప్పండి.

శ్రీ ఏ. రాంబాబు:- మూడు రోజుల క్రితం వారు 304 నోటీసును అడ్మిట్ చెయ్యమని, అన్సారీ కమీషన్ నివేదికపై చర్చకు అవకాశం ఇవ్వమని అడిగిన దానికంటే ఒక రోజు ముందే మేము ఇచ్చాము. అయితే దీనిని 304 రూల్ క్రింద చర్చించవచ్చా, లేదా, ఏ విధంగా చర్చించాలనేది తెలియడానికి పూర్వపు సాంప్రదాయాలు లేవు కనుక నోటీసు ఇచ్చాము. తరువాత బి.ఎ.సి.లో మాట్లాడుకుని 304 రూల్ క్రింద ఎలవ్ చేస్తామని అనుకుని చేశారు. మొదట చర్చకు వారు ఇస్తే రిజెక్ట్ చేస్తే, 304 క్రింద ఇచ్చారు. అంతకు ముందే మేము 3 కమీషన్స్ మీద చర్చించాలని ఇచ్చాము. దానిపై 304 క్రింద ఎలవ్ చేసినా, మరొక రూపంగా ఎలవ్ చేసినా అభ్యంతరం లేదు. వారి కంటే ముందు మేము నోటీసు ఇచ్చాము కనుక న్యాయంగా ముందు మేము ఇచ్చిన నోటీసుపై చర్చించిన తరువాత, వారిది తీసుకోవడం ధర్మంగా ఉంటుంది. అట్లా కాకపోతే రెండూ కలిపి ఒకే రోజు చర్చకు తీసుకోవడం ధర్మంగా ఉంటుంది. మాకంటే తరువాత ఇచ్చిన వారి నోటీసును చర్చకు తీసుకున్న తరువాత మాది చర్చించడం మాకు బాగుండదు. అన్నీ కలిపి ఈ రోజే తీసుకున్నా అభ్యంతరం లేదు. అన్సారీ కమీషన్‌పై చర్చించడానికి మాకు అభ్యంతరం లేదు. ప్రభుత్వం కూడా సమాధానం ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది. రెండూ కలిపి ఈ క్షణంలోనే ప్రారంభించవచ్చును.

మిస్టర్ స్పీకర్:- మీరు ఇచ్చిన 304 నోటీసు నాకు అందలేదు. ఈ రెండూ కూడా ఆ రూపంలోనే అడ్మిట్ చేయాలని డిస్కషన్ అయింది. ఈ 304 నోటీసు అయిన తరువాత చెయ్యండి, లేదా ఒకేసారి చెయ్యండి అని బి.ఎ.సి.లో అన్నారు. ప్రాపర్ ఫార్మ్‌లో వస్తే అడ్మిట్ చేస్తామని చెప్పడం జరిగింది. 304 క్రింద నోటీసు అప్పుడు అక్కడ ఇచ్చారు. కొందరు క్వశ్చన్‌గా అనే, కొందరు 304 క్రింద అనే అన్నారు. బి.ఎ.సి. ముందు వస్తే 304 క్రింద ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ది రిపోర్ట్ ఆఫ్ అన్సారీ కమీషన్ అని చర్చించాలని

నిర్ణయించడం జరిగింది. మీది కూడా ఏదయినా వచ్చి ఉంటే వేస్తాను. ఇంతవరకూ నా వద్దకు రాలేదు. ఐ హ్యావ్ నాట్ రిసీవ్డ్ నో ఫార్.

శ్రీ పి. సుధీర్ కుమార్:– నాట్ రిసీవ్డ్ అంటే? మీరా? ఆఫీసా?

మిస్టర్ స్పీకర్:– ఆఫీసుకు కూడా రాలేదు.

శ్రీ ఏ. రాంబాబు:– పూర్వం ఒక ప్రత్యేకమయిన ప్రొసీజర్ ఎస్టాబ్లిష్ అయి ఉంటే, ఆ ప్రొసీజర్ ప్రకారంగా వచ్చేవారం, ప్రెసిడెంట్ లేక కేవలం నోటీసు ఇచ్చాము. ఆల్‌రెడీ ఇచ్చాము మల్లెల బాబ్జీకి సంబంధించి.....

మిస్టర్ స్పీకర్:– మూడు గంటలకు వస్తే.....

శ్రీ ఏ. రాంబాబు:– ప్రొసీజర్ ప్రకారం ఇవ్వమని అడిగారు. అంతకు ముందు ప్రొసీజర్ లేకపోవడం వల్ల, కమీషన్ రిపోర్టుపై ఏ విధంగా అవకాశం ఇస్తారన్నది తెలియకపోవడం వల్ల ఈ పరిస్థితి వచ్చింది.

మిస్టర్ స్పీకర్:– దానికి ఏం చెయ్యాలి? నోటీస్ ఇవ్వండి. వేస్తాను. ఇచ్చి ఉంటే తెప్పించి చూస్తాను. ఇప్పుడు ఎట్లా తెప్పించాలి?

(ఇంటరప్షన్స్)

ప్రొసీజర్ తెలియదు అనే మాట సభలో రారాదు. ఇప్పటికే చాలా సమయం ఇచ్చాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:– రాంబాబుగారు సెపరేట్ గ్రూపుతో ప్రెషర్ తెచ్చారు. వారికి రైట్ ఉంది. కానీ ప్రాపర్ ఫార్మ్‌లో ఇవ్వాలి. ఎజెండాలో ఉన్నది ఇప్పుడు తీసుకోవాలి. అది ఎలవ్ చెయ్యడంపై తరువాత ఆలోచించవచ్చును.

మిస్టర్ స్పీకర్:– ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ది రిపోర్ట్ ఆఫ్ అన్నారీ కమీషన్ ... జస్టిస్, కమీషన్ విషయాలకు పోకుండా ఉంటే ఎలవ్ వేస్తాను. దాటిపోయి మాట్లాడితే నేను రికార్డు నుంచి తొలగిస్తే బాధపడకూడదు. చంద్రబాబునాయుడుగారూ మాట్లాడండి.

శ్రీ కె. విద్యాధరరావు:– ముందు ముద్దుకృష్ణమనాయుడుగారు మాట్లాడుతారు. వారు మొత్తం రాష్ట్రానికి సంబంధించి మాట్లాడుతారు. జిల్లాలలో కూడా అభిప్రాయాలు చెప్పడం జరిగింది. డిస్ట్రిక్ట్‌వైజ్ రిపోర్టు ఇచ్చారు. వాటిపై మేము మాట్లాడుతాము.

మిస్టర్ స్పీకర్:– 35 మంది సుమారు ఉన్నారు. అంతా మాట్లాడుతారా? ఒక ప్రిన్సిపుల్‌కు రండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– 35 అని కాదు. తృప్తికరంగా సమాధానం వచ్చేవరకూ మాట్లాడుతాము. వీలయినంత తగ్గించుకుని సౌలభ్యం కోసం సహకరిస్తాము. మీ ద్వారా మెంబర్‌ని ఒప్పించే వరకూ మాట్లాడుతాము.

శ్రీ ఏ. మాధవరెడ్డి:– న్యాయం తొందరగా చేస్తే ఇద్దరితోనే ముగిస్తాము.

మిస్టర్ స్పీకర్:– మాధవరెడ్డి తప్ప ఎవరూ న్యాయం చెయ్యరు అంటే ఎవరేం చేస్తారు? ఇంప్లిమెంటేషన్ తప్ప మిగతా వాటిలోనికి పోకూడదు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– అధ్యక్షా, సమరసింహారెడ్డిగారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ తీశారు.....

(ఇంటరప్షన్స్)

రూలింగ్ ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్:– ఇచ్చాను. మీరు వినరు. ప్రొసీడింగ్స్ స్టాల్ చెయ్యాలి చూస్తారు..

శ్రీ గాదె వెంకట రెడ్డి:– కోదండ రెడ్డి పర్లమెంట్ పాయింట్ అడుగుతున్నారు. బి.ఎ.సి.లో నిర్ణయం చేశారు కాబట్టి దీని మీద చర్చకు ఇచ్చారు. సాంప్రదాయ పద్ధతి ప్రకారం వచ్చింది కనుక చేశారా? రూలింగ్ ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్:– బి.ఎ.సి.లో రిపోర్టు ఇంప్లిమెంటేషన్ చర్చిస్తే తప్పు లేదని అక్కడి మెంబర్స్ చెప్పారు కనుక చేశాము. ఆ ప్రకారం ఇంప్లిమెంటేషన్ చర్చ జరుగుతుంది. ముద్దుకృష్ణమనాయుడుగారూ మాట్లాడండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):– అధ్యక్షా, రాజీవ్‌గాంధీగారి
3.20 ఎసాసినేషను తరువాత ఈ రాష్ట్రములో జరిగినటువంటి విధ్వంసకాండ మీద ప్రభుత్వము
మ. అన్సారీ కమీషన్‌ను వేయడం జరిగింది.....

మిస్టర్ స్పీకర్:ఐ నేను తిరిగి రిక్వెస్ట్ చేస్తున్నాను. ప్రొవొకేషనులోకి పోకండి. అన్సారీ కమీషను రిపోర్టు మీద కానీ, జడ్జిమెంటు మీద కాని పోకండి. ఇంప్లిమెంటేషను ఆఫ్ రిపోర్టు తప్ప యిక దేనిమీద మాట్లాడకండి.

(యింతలో చాలామంది తెలుగుదేశం పార్టీ సభ్యులు లేచారు)

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడు నాకు కావలసింది నలుగురు లేవాలని.....

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– ఆవిధముగా అనుకుంటే హౌస్ ఎడ్జర్న్ చేసుకుని పోదాము. యిది ఒక మేజరు ఇష్యూ..... కోట్ల రూపాయలు విలువ చేసే అస్తులు

తెలుగుదేశం, సి.పి.ఐ., సి.పి.ఎం., బి.జె.పి. పార్టీలకు చెందిన వారి ఆస్తులు ధ్వంసము చేసినారని కమీషను రిపోర్టులో చెప్పడం జరిగింది. అందులోనూ కాంగ్రెసు పార్టీ వర్కర్సు పార్టిసిపేట్ చేసి తెలుగుదేశం నాయకుల యొక్క ఆస్తులను విధ్వంసము చేయడం జరిగిందని చాలా స్పష్టముగా చెప్పడం జరిగింది. రిపోర్టులో "But the fact that Congress Workers were actively involved in all the incidents and the attack by them was against members of the Opposition Parties, especially the Telugu Desam Party supports the view that the incidents were politically motivated." ఫస్ట్‌లో అన్వారీ కమీషనులో వైలెన్సు అంతా పొలిటికల్ మోటివ్‌తో తెలుగుదేశం పార్టీ వారి మీద కాంగ్రెసు పార్టీ వారు చేయడం జరిగిందని పేర్కొన్నారు. పోలీసు వారు – The police were also guilty of dereliction of duty in their failure to maintain law and order in Suryapet and Khammam District.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఏ. రాంబాబు:– కమీషను రిపోర్టులోని పోర్షను చదివి వినిపించుతున్నారు...

Mr. Speaker:– Whether it is to be expunged or not, I will look into it. ఎక్స్‌పంక్‌కు సంబంధించి ఏది వచ్చినా అన్నీ ఎక్స్‌పంక్ చేస్తాను. Except the words pertaining to implementation report.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– కంప్లీటుగా పోలీసు యంత్రాంగం అంతా ఫెయిల్ అయినది. కాంగ్రెసు పార్టీ విధ్వంసము సృష్టించారని స్పష్టంగా చెప్పబడింది. ఈ కాంగ్రెసు పార్టీకి పరిపాలించే హక్కు లేదు. ఈ కాంగ్రెసు ప్రభుత్వాన్ని డిస్‌మిస్ చేయాలని నేను సభాముఖంగా తెలియజేస్తున్నాను.

(షేమ్, షేమ్ అని తెలుగుదేశం పార్టీ సభ్యులు కేకలు వేశారు)

(శ్రీ కె. ఎర్రన్నాయుడు అధ్యక్ష స్థానములో వున్నారు)

అన్వారీ కమీషను రిపోర్టులో క్లియరుగా ఉంది కూడాను. They have no right to rule the State. It is to be dismissed immediately.

(Interruptions)

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, పాయింటు ఆఫ్ ఆర్డరు. అధ్యక్షా, తమరు ఆసీనులు కాబోయే ముందు అంతకు ముందు ఉన్నటువంటి స్పీకరుగారితో జరిగినటువంటి ఒప్పందము ప్రకారం అన్వారీ కమీషను నివేదిక ఇంప్లిమెంటేషను మీద పరిమితంగా డిస్కస్

చేయాలి, అంతవరకే నేను అనుమతిస్తున్నాను అనే మాట చెప్పారు. మేము అందరం విన్నాము. కాని యిక్కడ చర్చ ప్రారంభించిన తీరు, చర్చకు ప్రాతిపదికగా తీసుకున్న అంశము కాని యిక్కడ చర్చనీయాంశము కాదు. దీనికి తమరు అనుమతిస్తున్నారా? యిది నివేదిక మీద చర్చా? లేకపోతే ఇంప్లిమెంటేషను పోర్షను మీద చర్చ అనే దానిమీద తమరు రూలింగు యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– నేను ఒప్పుకుంటున్నాను. యిది ఇంప్లిమెంటేషను మీదనే చర్చ అని. కమీషనరు రిపోర్టు మీద లోతుకు పోయి అటు యిటు చర్చించాలని లేదు.

శ్రీ కె. రోశయ్య:– లోతుకు కాదు. దయచేసి రికార్డ్సు తీసి చూడండి. నాయుడు గారు అన్నారే కమీషను రిపోర్టులోని ఒక పోర్షను తీసి చదువుతున్నారు. వారు చదివినటు వంటిది ఏమిటి? కాంగ్రెసు పార్టీ.......

శ్రీ పి. నాగేశ్వర రావు:– ఏది, ఇంప్లిమెంటు కాలేదంటే – అది చెప్పాలంటే – అది స్పెట్ చేయాలి కదా. అది కావాలి అని అన్నారు.

శ్రీ కె. రోశయ్య:– నాగేశ్వరరావుగారు మీరు పెద్దలు. నేను ఆర్గ్యుమెంట్‌లోనికి పోదలుచుకోలేదు. స్పీకర్‌గారికి మరల మనవి చేస్తున్నాను. అన్నారే కమీషను రిపోర్టు గాని, మరొక ఎంక్వైరీ రిపోర్టు గాని చర్చనీయాంశము కాకూడదని అనుకుని మరల మీకు చెప్పాలంటే చదవాలి కదండి అని అంటే నేను ఏమి ఆర్గ్యుమెంట్ చేస్తానండీ. పరిమితంగా మనం చర్చ చేసుకుందామని అనుకున్నది ఆన్ ది పోర్షను ఆఫ్ ఇంప్లిమెంటేషను. అది వదలిపెట్టి ఏదైనా చెప్పాలంటే స్పెట్ చేయాలని చెబితే దానికి ఎండ్ ఎక్కడ ఉంటుంది. దానికి ఎండ్ ఉండదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఇంప్లిమెంట్ చేయలేదు అని అంటున్నారు. ఏది ఇంప్లిమెంటు చేయలేదో చెప్పాలి కదండి.

శ్రీ కె. రోశయ్య:– బిగినింగ్ ఏది ఉందో చూడాలి కదా, దయచేసి అది ఉందని – ఆ మాటే చెబితే నాకేమీ అభ్యంతరం లేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఇంప్లిమెంటు చేయనిది మేము తప్పకుండా చెబుతాము.

శ్రీ కె. రోశయ్య:– అన్నారే కమీషను నివేదికలో వచ్చిన అంశాలు ఇంప్లిమెంటు చేయడంలో ఏ పార్టీ చేయాలి, ఏ పార్టీ చేయకూడదని అని ఉందండీ? దయచేసి తమరు మొదటనే చెప్పారు ప్రొవోక్ చేయకూడదని. ప్రొవోక్ అని కాదు. మొదట వచ్చిన అంశము మీద కాంగ్రెసు పార్టీ మీద తీవ్రంగా విమర్శ చేయడానికి మేము అడ్డుకునే వారము కాము. కాని దాని మీద ఏవిధంగా చర్చ చేసుకుందాము అని అందరూ అంగీకరించిన అంశానికి దయచేసి మీరు మేము కట్టుబడి ఉందాము. దాని మీద చర్చించండి. లేదు

కోర్చు ఏదైనా తీసుకోండి. కాంగ్రెసు పార్టీ ఈ రాష్ట్రంలోనే కాదు, ఈ దేశంలో ఉండకూడదని చెప్పండి. అసలు మీ పార్టీని రద్దు చేసుకోండి అని మీరు సలహా యివ్వండి.....

శ్రీ కె. విద్యాధరరావు:– మీరు సలహా యిచ్చినారు కదా, మీ సలహా ప్రకారం పోతాము.....

శ్రీ పి. నాగేశ్వరరావు:– మీ ద్వారా నో కాన్ఫిడెన్సు మోషను పెట్టించి బలం ఉంది కదా అని ఆరు నెలల పాటు ఉండాలని కోరుతున్నారు – అది కోరుకోవడం లేదు.

ఛైర్మన్:– నాన్ ఇంప్లిమెంటేషను మీద చర్చింపండి. మనకు యిక్కడ రెండు పేపర్సు పెట్టారు. అన్సారీ కమీషను రిపోర్టు. ఇంప్లిమెంటేషను రిపోర్టు పెట్టారు. కమీషను రిపోర్టు ఫాలో అవుతూ – ఇంప్లిమెంటేషను రిపోర్టులోపోర్షను చెబుతూ కోట్ చేయండి. ఇంప్లిమెంకటేషను మీద చెబుతూ ఆ రిపోర్టులో ఉండే వాక్యాలు ఏ విధంగా ఉన్నాయో చెప్పండి తప్ప ఎలాబొరేట్ చేయవద్దు. లీడరు ఆఫ్ ది హౌస్ చెప్పినారు. ఇంప్లిమెంటేషను రిపోర్టు మీద కన్ఫ్యూజన్ అయి బేన్ అయి ఏదైనా కోట్ చేయండి.

శ్రీ కె. విద్యాధరరావు:– ఇంప్లిమెంటేషను రిపోర్టు చదివి కోట్ చేయమన్నారు. చదివి జరగలేదని – కోట్ చేసి ఇంప్లిమెంటేషను జరుగలేదని చెప్పినా రెండూ ఒక్కటే. ఇక్కడ కొన్ని పదాలు వాడడం జరిగింది. యిందులో ఈ పదము వాడారు. మీ మెమోరాండంలో అది లేదని కోట్ చేస్తున్నారు. అది చెప్పి యిది లేదు. యిది చెప్పి అది లేదు. Whatever has been said in the Ansari Commission Report and not implemented, that we are pinpointing.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– రోశయ్యగారు చెప్పినట్లుగా – ఇంప్లిమెంటేషను రిపోర్టులో పేజి 2లో సెక్షను 3లో పోర్షను చూడండి. ఈ గవర్నమెంటు ఎంత వేరియస్‌గా చేసిందో – మసిపూసి మారేడుకాయ చేసింది. డైవర్టు చేసినది. In some cases, the action of the police is open for criticism. కమీషనరు గారు చెప్పిందే చెబుతూ వచ్చారు. 44 పేజి పేరా 7 ఇన్ టోటో కాపీ చేశారు. Sir, please refer page 44 and para 7 of the Commission's Report. It rus thus "....However in some cases the action of the police is open to criticism. Especially in respect of the incidents which occured in Hyderabad City, particularly the attack on the cinema theatres and hotel located in the N.T.R. Estate the police must be held to be guilty of dereliction of duty. The Commissioner of Police, Hyderabad ought to have taken action

on the basis of the report of the Additional Commissioner of Police Sri Shiv Shankar. He should have also taken action against the two M.L.As Sri Mukesh and Sri Sudhir Kumar.' అని చెప్పి యిక్కడ యిస్సే -- అక్కడ దీనిని వక్రీకరించారు.

**On Page 8 of the Report:-**

"He admitted on the basis of the FIR in Crime No. 67/91 of Nampally, Police Station...." This refers some other incident. మల్లప్ప స్కైకిల్ షాప్‌కు దానికి సంబంధించిన కేసు. శివశంకర్ రిపోర్టులో దీని మీద ఈ కేసులో యిస్సే - కమీషనరు రిపోర్టులో యిస్సే - సెక్షనులో క్రైం నెంబరు యిచ్చి కోట్ చేశారు. ఎడిషనల్ కమీషనరు రిపోర్టు మీద ఆధారపడి ఉన్నది. సుధీర్ కుమార్, ముఖేష్‌గార్లు క్లియర్‌గా చేశారు. వారు గేటు దగ్గరనే ఉన్నారు. యిందులో క్లియరుగా ఉంది. శివశంకర్ రిపోర్టు బయట పెట్టండి. యిద్దరు ఎం.ఎల్.ఏ.లు
3.30 నాయకత్వము వహించి థియేటర్లు తగులబెట్టినట్లుగా క్లియరుగా ఉంది కాబట్టి శివ
మ. శంకర్ రిపోర్టు బయట పెట్టండి. రిపోర్టులో ఇద్దరి ఎం.ఎల్.ఏ.ల పేర్లున్నాయి. వారు రిజైన్ చేస్తారా లేదా మేము రిజైన్ చేస్తాము వి విల్ క్విట్ ఎం.ఎల్.ఏ. సీటుకు. వారిద్దరు రెస్పాన్సిబుల్ అని, వారి వల్లనే జరిగిందని, వారు పోలీసులను అప్‌సెట్ చేశారని, పోలీసులను అప్‌సెట్ చేశారు కాబట్టి వారు వెళ్ళిపోయారని చెప్పి అందులో క్లియర్‌గా ఉంది. వెంకటేశ్వరరావునుగాని, సుభాష్ చతుర్వేది, రమేష్, కృష్ణారెడ్డి అన్న ఎస్.ఐ.లు వారి యొక్క పోలీసులను కూడా వెనక్కు తీసుకోమని బెదిరించారు కాబట్టి..... కమీషన్ రిపోర్టులో వ్రాసారు సార్, పేరా 6లో. పేరా 6 చూడండి.

"According to Sri Siva Shankar's Report he had gathered all the relevant facts from the Police Officers deputed for bandobast duty at the N.T.R. Estate and also from civilians connected with these establishments. According to him three police platoons which were available at the police control room were sent for deployment at N.T.R. Estate, N.T.R's House and Tarakarama Theatre. The three platoons reached Abids Police Station by about mid-night. Further the A.C.P. Sultanbazar, Sri A. Venkateswara Rao had directed the Abids Police Station to depute one plus armed forces to move to N.T.R. Estate. The Report went on to mention that the A.C.P. Sultanbazar, Sri A. Venkateswara Rao who areached N.T.R. Estate saw a mob of 150 persons gathered infront of N.T.R. Estate. The Inspector of Abids Police Station also had reached the N.T.R.

Estate by then. The A.C.P. Sultanbazar and Inspector of Abids Police Station were persuading the mob not to indulge in violence and advising them to disperse. As the arguments were going on Sir Ramesh, Sub Inspector and second A.P.S.P Platoon also reached the N.T.. Estate. The crowd threatened the S.I. and R.S.I. and the policemen to get back into the vans and move away from the place. R.S.I. Krishna Reddy and S.I. Ramesh took the platoon a little away from the main gate towards Abids. By then the mob managed to break the gates open and enter into the Estate and set fire to....

(Interruptions)

Ramakrishna 70 MM. and 35 MM. and also cause damage to Hotel Ahwanam besides setting fire to a Maruthi Van and 3 two wheelers parked infront of Hotel Ahwanam. By that time, flames were coming out from Ramakrishna 70 MM. అంటే ఈ పోలీసు అంతా పోయాకే వారు రెయిడ్ చేశారు.....

ఛైర్మన్:- చదవండి. అర్థమవుతున్నది.

Sri G. Muddukrishnama Naidu:- By then the mob managed to break the gates open and enter into the Estate and set fire to Ramakrishna 70 MM. and 35 MM. and also cause damage to Hotel Ahwanam besides setting fire to a Maruthi Van and 3 two wheelers parked infront of Hotel Ahwanam. By that time flames were coming out from Ramakrishna 70 MM. వారందరిని పొమ్మని చెప్పి, ఈ ఇద్దరు ఎం.ఎల్.ఏ.లు అక్కడ ఉండి, ఏ.సి.పి. వెంకటేశ్వరరావు, సి.ఐ. సుభాష్ చతుర్వేదిలను అక్కడి నుండి తరిమివేశారని శివశంకర్ రిపోర్టులో క్లియర్‌గా ఉంది. ఆ యొక్క శివశంకర్ రిపోర్టులో క్లియర్‌గా వీరిద్దరి పేర్లు మెన్షన్ చేయడం జరిగింది. మీరు పేజీ నెంబరు 8 చూడండి. (జస్టిస్ కమీషన్ రిపోర్టును చూపిస్తూ) The names of some leaders of the Congress like... the names of these. two persons (i.e., Sudhir Kumar and Sri Mukesh) were mentioned by Sri Shiv Shanker, Additional D.C.P. in the Report. డి.సి.పి. శివశంకర్ రిపోర్టులో క్లియర్‌గా ఉంది. వీరు అక్కడ ఉండి, వాళ్ళ ఆ యొక్క పనులు చేయించారని క్లియర్‌గా ఉంటే, మీరు ఇచ్చిన మెమొరాండమ్ ఆఫ్ యాక్షన్‌లో 67/91 కేసుకు సంబంధించి యాక్షన్ తీసుకోమని చెబుతూ, ప్రభుత్వం రిపోర్టును వక్రీకరించి,

ఈ హౌజ్‌ను మిస్‌లీడ్ చేశారు. అడిషనల్ కమీషనర్ రిపోర్టు బేస్ చేసుకొని ఆయన యాక్షన్ తీసుకోమంటే, మీరేమో ఇక్కడ ఈ యొక్క 67/91 కేసు మీద యాక్షన్ తీసుకో మని చెప్పడం జరిగింది. రెండవది మీరు ఇచ్చిన రిప్లయిలో కూడా ఉంది. రిప్లయిలో చివరి పేరా చూడండి...... "The Commissioner of Police has been requested to take further action on the basis of Crime No. 67/91 of Nampally Police Station and the Report of the then Additional Commissioner of Police, Hyderabad." అడిషనల్ కమీషనర్ యొక్క రిపోర్టు మీద మిమ్మల్ని యాక్షన్ తీసుకోమన్నప్పుడు, ఆ రిపోర్టులో ఏమి ఉందో, ఏ పేర్లు ఉన్నాయో తెలుసుకోవలసిన అవసరం ఉంది. మాకు తెలిసినంతవరకు వీ ఆర్ ష్యూర్ దట్ దీజ్ టు ఎం.ఎల్.ఏస్ నేమ్స్ ఆర్ దేర్. మీరు ఏమి యాక్షన్ తీసుకొన్నారు ఇప్పటి దాకా? మొదటేమో, "మాకు ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చాయి, వారందరిని సస్పెండ్ చేస్తున్నాం, ఒక్క డి.సి.పి. మీద మాత్రం గవర్నమెంట్ తీసుకొంటుంది, ఎం.ఎల్.ఏ.ల మీద యాక్షన్ తీసుకొంటాము" అని డి.జి.పి. ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. తరువాతేమో, "ఎం.ఎల్.ఏ.ల మీద మాకేమీ రాలేదు, మేము యాక్షన్ తీసుకోవడం లేదని" కమీషనర్ ఆఫ్ పోలీసు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ విధంగా రెండు విధాలుగా డి.జి.పి., స్టేట్‌మెంట్, కమీషనర్ స్టేట్‌మెంట్లు ప్రెస్‌లో రావడం జరిగింది. ప్రెస్ కాన్ఫరెన్సులో చెప్పారు. అదే విధంగా మీ అందరికీ తెలిసిందే, ఈ కమీషనర్ ఆఫ్ పోలీసు, అడిషనల్ కమీషనర్ ఆఫ్ పోలీసు ఇచ్చిన రిపోర్టును ఏ మాత్రం ఇంప్లిమెంట్ చేయలేదు. అతను తప్పు చేశాడు. ఈ కమీషనర్ ఆఫ్ పోలీసు యొక్క కన్నాయివెన్స్‌తో ఇది అంతా జరిగింది అని చెప్పడం జరిగింది We are sure that these M.L.As were there. Now, I demand this Government to dismiss the Commissioner of POlice. Because he was responsible for all these things. With his connivance of all these things were taken place...... ఆయనకు అన్నీ తెలుసు. తెలిసి కూడా ఆయన పోలీసు ఎస్కార్ట్‌ను పంపించకుండా, క్రింది పోలీసులను పట్టించుకోవద్దని చెప్పి, ఈ ఎన్.టి.ఆర్. థియేటర్స్‌ను, తారకరామ థియేటర్స్‌ను, మొత్తం ఎన్.టి.ఆర్. ఎస్టేట్‌ను తగులబెట్టడం జరిగింది. దీనికి బాధ్యులైన వారి మీద తప్పకుండా చర్య తీసుకో వలసిన అవసరం ఉంది. కమీషనర్ ఆఫ్ పోలీసు.....

(Bell)

(Interruptions from both the sides)

శ్రీ కె. విద్యాధరరావు:– ఏమిటండీ మాట్లాడుతుంటే బెల్ కొడతారు. మాట్లాడింది పూర్తిగా వినకుండా.... What is this? You must come to our rescue...

ఛైర్మన్:– చెప్పింది అంతా వినడానికి... నో మోర్ సబ్జెక్ట్స్ ఆర్ దేర్. గంటలు కొద్దీ చెప్పడానికి కాదు, కూర్చోండి. ప్లీజ్ సిట్ డౌన్. ప్లీజ్ రెస్యూమ్ యువర్ సీట్.

శ్రీ కె. విద్యాధరరావు:- ***

Chairman:- No.... No bear your mind.... this is not the way please - resume your seat. You should behave properly. That is too much... please resume your seats.

(Shouts from both sides)

(తెలుగుదేశం పార్టీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం)

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ఇది మర్యాద కాదు. నేను మొన్న కూడ చూశాను. అధ్యక్షా, ఈ విధంగా ఛైర్మన్ల మీద తిరగబడి మాట్లాడటం మర్యాద, పద్ధతి కాదు.

Chairman:- (Indicating towards Opposition Benches) You should behave properly - this is too much.

(Repeated Interruptions)

శ్రీ ఏ. రాంబాబు:- అధ్యక్షా, వారు ఇష్టం వచ్చినట్లుగా ఈ హౌస్‌ను డిక్టేట్ చేసి, మిమ్మల్ని బెదిరించి, వాళ్ళు అనుకున్నది సాధిస్తే ఇది తగని వ్యవహారం. చెల్లదు ఇది. వాళ్ళ ఆటలు చెల్లవు అధ్యక్షా, మీ ప్రొసీడింగ్స్ ప్రకారం మీ కార్యక్రమం సాగించండి.

ఛైర్మన్:- రాంబాబుగారు దయచేసి కూర్చోండి.

(ఈ దశలో శ్రీ మహమ్మద్ జానీ, శ్రీమతి నన్నపనేని రాజకుమారి శ్రీ కె. విద్యాధరరావు మాటలకు అభ్యంతరం చెప్పారు)

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, వారి బిహేవియర్ ఈజ్ షేమ్‌ఫుల్. It is shameful - It is shameful - I never expected this. అది కూడ సహించు చేసుకొంటే మన శాసనసభ అనవసరం. If this is the behaviour from the Opposition Legislators we do not require democracy.....

శ్రీ కె. విద్యాధరరావు:- ***

శ్రీ కె. బాపిరాజు:- వారి దగ్గర నేర్చుకొనే ఖర్మ నాకు పట్టలేదు. I am not a child.

*** Expunged as ordered by the Chair.

Sri Mohd. Jani:- I want a clarification from the Chair please.

(Interruptions) ... (Shouts)

అధ్యక్షా, ఈ హౌస్‌లో ఆ కుర్చీలో కూర్చొని ఉన్న స్పీకర్‌ను గాని, ప్యానల్ ఛైర్మన్‌ను గాని బెదిరించి, దబాయించి, చేయి చూపించి ఇంకా ఏదో చేస్తానని చెప్పేసి కార్యక్రమాలు చేస్తుంటే, ఈ హౌస్‌లో మీరు తగిన నిర్ణయం తీసుకొని, ఈ హౌస్‌కు ఒక రూలింగ్ ఇవ్వాలి.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి "ఆహా", "ఓహో" అని నినాదాలు)

శ్రీ మహమ్మద్ జానీ:- ఓహో, ఆహా అంటున్నారు. ఎన్ని చూడలేదు. వారి చేతలు మాకు తెలియనివా? *** "ఆహా, ఓహో, యిహీ" అంటున్నారు. అంతకన్న రెట్టింపు మేము కూడ అంటాము. ఏమి అయ్యా నోరు ఉంది అని, "ఆహా, ఓహో, యిహీ" ఇదా హౌస్? ఇదా శాసనసభ? "ఆహా, ఓహో, యిహీ"ల సమావేశమా ఇది? ప్రజా సమస్యల మీద సమావేశం. "ఆహా, ఓహో, యిహీ" అనడానికి ***

శ్రీ కె. విద్యాధరరావు:- వారి చరిత్ర అంతా మా దగ్గర ఉందిలే. విప్పడానికి మేము కూడ రెడీగా ఉన్నాం.

(ఈ దశలో శ్రీ ఏ. రాంబాబు లేచి మాట్లాడడానికి ప్రయత్నిస్తుండగా...)

ఛైర్మన్:- రాంబాబుగారు దయచేసి కూర్చోండి. వన్ మినిట్.....

(శ్రీ ఎం. రఘుమారెడ్డి, శ్రీ ఎన్. చంద్రబాబునాయుడులు తీవ్ర స్వరంతో అభ్యంతరం తెలుపసాగారు)

3.40 మ. శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, మనం చర్చలు చేసుకునేటప్పుడు ఆవేశాలు రావడం కద్దు. కాని తర్వాత ఛైర్‌ను రిక్వెస్టు చేస్తాము... ఛైర్‌లో ఎవరు కూర్చున్నా కూడా ఛైర్ పట్ల తగిన మర్యాద వుంటే, దానిని ఔదలదాల్చే గౌరవం వుంటే కార్యక్రమాలు సాఫీగా సాగించవచ్చు. లేదూ, మిత్రులు... ఆ మాటంటే కొంచెం అసహనంగా వున్నట్లుంది, వద్దు మా యిష్టం వచ్చినట్లు మేము చేస్తామంటే, యిదే పద్ధతి అంటే ఆ రకంగా మేమూ నేర్చుకుంటాం. అది పద్ధతి కాదు. నేను మనవి చేసేది, మొన్న ఒక్కరోజు కూడా విద్యాధరరావుగారు కొంచెం ఆవేశపడి తీవ్రంగా మాట్లాడటం జరిగింది. మేము మరల రిక్వెండు చేసి అడుగుతున్నాం. మిమ్మల్ని ఎవరూ కరెక్టు చేయక్కరలేదు. మీరు అనుభవం కలిగినవారు. శాసనసభలో చర్చలు ఎలా జరిపించుకోవాలో తెలియనటువంటివారు

*** Expunged as ordered by the Chair.

కాదు. మీరు కొంచెం ఉద్రేకం తగ్గించుకుని కార్యక్రమాలు సాఫీగా సాగేదానికి తోడ్పడాలని, అలా తోడ్పడే వాతావరణం కల్పించవలసిందిగా నేను కోరుతున్నాను.

(శ్రీ కె. విద్యాధరరావుగారు లేచి నిలబడ్డారు)

ఛైర్మన్:– విద్యాధరరావుగారూ వన్ మినిట్? మీకు యిస్తాను. నేను, చాలా మంది సభ్యులున్నందువల్ల కన్‌క్లూడ్ చేయమని బెల్ కొట్టాను. ఎందుకంటే మెమొరాండం ఆఫ్ ఇంప్లిమెంటేషను, టెరమ్‌స ఆఫ్ రిఫరెన్స్ చాలా తక్కువ ఉంది. దీని మీద కొంత కన్‌క్లూడ్ చేయకపోతే సీనియర్ డెప్యూటీ లీడర్‌గా..... ఛైర్‌కి డిగ్నిటీ యివ్వకపోతే హౌస్‌కి డిగ్నిటీ పోతుంది.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (వినుకొండ):– ఎవరు వచ్చినా తెలుగుదేశం వాళ్ళు అలా మాట్లాడటం.....

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:– కూర్చోండి, ప్లీజ్ కూర్చోండి.

శ్రీ ఏ. ధర్మారావు:– అధ్యక్షా, ముద్దుకృష్ణమనాయుడుగారు మాట్లాడిన తర్వాత విద్యాధరరావుగారు రియాక్ట్వయి ఛైర్ మీద డెఫినిట్ యాస్పిరేషన్సు చేశారు. దయచేసి వారు విత్‌డ్రా చేసుకోవడం మంచిది. లేకపోతే మీరు ఎక్స్‌పంజ్ చేయడం అవసరం.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:– అలా మాట్లాడితే మేము ఒప్పుకోం.

ఛైర్మన్:– కూర్చోండి...

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, లీడర్ ఆఫ్ ద హౌస్ కొన్ని కామెంట్ చేశారు. సామరస్యంగా చర్చ జరగాలని, ఆవేశాలు రాకూడదని, ఆ వాతావరణం కల్పించాల్సిన పరిస్థితి ఛైర్ మీద వుంది, పాలకపక్షం మీద వుంది. అధ్యక్షా, గతంలో కూడా మేము ప్రతిపక్షం లేవగానే బెల్ కొడుతూ పాలకపక్షానికి అవకాశం యిచ్చి, మాకు కంఠశోష వచ్చి ప్రాణాలమీదకొచ్చి, గుండెనొప్పి వచ్చేలా అరిస్తే తప్ప మైకు యివ్వని పరిస్థితి వుంది.

ఛైర్మన్:– నో, నో. మీరు చెప్పండి. అలా చేయలేదు.

శ్రీ కె. విద్యాధరరావు:– ఐ హేవ్ సీవియర్ అబ్జెక్షన్. ఎవరిచేత చెప్పించుకునేలా లేము. We are here and we will fight for the democracy. I have been sent here to play the role of Deputy Leader of Opposition and I will play it to the very meaning of it. If my

voice is throttled, I will not tolerate. మేము యిక్కడకు వచ్చింది చర్చలు కొనసాగించడానికి గాని, చర్చలు ఆపాలని కాదు. ఈవేళ రాష్ట్రంలో రాజీవ్‌గాంధీ హత్యానంతరం ఎంత తీవ్రంగా పబ్లిక్ ఆస్తులు, ప్రైవేటు ఆస్తులు నాశనం చేస్తే, ఆవేశంతో 10 జిల్లాలలో జరిగిన సంఘటనలు అన్సారీ కమిటీ రిపోర్టులో వుంటే ఇంకా ఆస్తులు నాశనం అయితే ఈనాడు వివరంగా చెబుతుంటే 5 నిమిషాలు కాకుండా మీరు బెల్ కొడితే యిది ప్రతిపక్షం నోరు నొక్కడం కాదా? ఏమిటి? మేము యిక్కడకు వచ్చింది నోరు నొక్కించుకోడానికా? కాదు. ఛైర్ పట్ల గౌరవం లేక కాదు. స్పీకరుగారు ఛైర్‌లో ఉన్నప్పుడు ఏ ఒక్క విషయం మీద అభ్యంతరం పెట్టిన సందర్భం వుందేమో చూడండి. కేవలం మీరు వచ్చినప్పటి నుంచి మా ప్రతిపక్షం నోరు నొక్కివేయాలనే ప్రయత్నం తప్పితే... పురుషోత్తమరావుగారున్నప్పుడు గాని, స్పీకరు గారున్నప్పుడు గాని మేము కనీసం అబ్జెక్షన్ కూడా చేయలేదు.

శ్రీ కె. రోశయ్య:– యాక్చువల్‌గా తమరు సమయం యివ్వకపోతే సమయం కోరి గౌరవనీయులు ముద్దుకృష్ణమనాయుడుగారు అడగవచ్చు. లేకపోతే వారితరఫున మరొకరు అడగవచ్చు. యిచ్చిన సమయం సరిపోకపోతే 10 నిముషాలు కాదు అర్ధగంట కావాలని అడగవచ్చు. కాని యిప్పుడు మాట్లాడుతూ కూడా విద్యాధరరావుగారు... నేను యిందాకటి నుంచి చెప్పేది యిదే. ఉద్రేకం తగ్గించుకుని మాట్లాడదామని, చర్చలు సాఫీగా సాగించుదామని. తమరు మళ్ళీఛైర్ మీద యాస్పిరేషన్సు పాస్ చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులలో చర్చలు జరుపుకోవడం కష్టం. సభాపతి స్థానంలో వున్న...

(శ్రీ ఏ. రాంబాబు మాట్లాడబోయారు)

(ఇంటరప్షన్)

శ్రీ కె. విద్యాధరరావు:– ***

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్య:– ప్యానల్ స్పీకర్సును స్పీకరు నామినేట్ చేస్తారు తప్ప, నాకిష్టం వచ్చిన వాళ్ళని, విద్యాధరరావుగారికిష్టం వచ్చిన వాళ్ళని స్పీకరుగారు కూర్చోబెట్టి చర్చలు జరుపుకోవడం సాధ్యం కాదు. వారిని ప్యానల్ స్పీకరుగా స్పీకరుగారు వెడుతూ కూర్చోబెట్టారు. మీకు ఏదైనా వారి నిష్పాక్షికత మీద అభ్యంతరం వుంటే దయచేసి స్పీకరుగారిని కలిసి చెప్పండి. ఎందుకంటే, మీకు తగినట్లుగా, మీరు కోరుకున్నట్లుగా, మీ యిష్టం వచ్చినట్లుగా అభ్యంతరాలు చెప్పడం, ఆ అభ్యంతరం కూడా కొంచెం అనాగరికంగా వుంటే ఎట్లా నడుపుకోవాలి అని అడుగుతున్నాను. మీరేదైనా సరే అభ్యంతరం చెప్పండి. మేమెవరమైనా మాట్లాడితే అడగండి. లెటజ్ అడ్జర్న్ ది హౌస్. స్పీకరుగారి వద్దకు వెళ్ళి వారు ప్యానెల్ స్పీకరుగా కూర్చోడానికి వీలులేదని చెప్పం మాకు ఇష్టంలేదు అని ఫలానా మనిషిని పెట్టమని పర్మిషను తెచ్చుకోండి. ఎట్లాగండి?

*** Expunged as ordered by the Chair.

శ్రీ కె. విద్యాధరరావు:– స్పీకరుగారి వద్దకు వెడదాం. అనాగరికంగా మాట్లాడకండి.

శ్రీ కె. రోశయ్య:– విద్యాధరరావుగార్లూ, నేను అనాగరికంగా మాట్లాడుతున్నానని మీరనుకుంటే ఐ లీవిట్ టు యువర్ విజ్‌డమ్. మీరు చాలా నాగరికంగా మాట్లాడుతున్నారు, నేను తప్పు పట్టడం లేదు. అందరం కలిసి సభను నడుపుకునేద్దానికి ఒక మంచి వాతావరణం కల్పించుకోడానికి విజ్ఞాపన చేశాను. తిరిగి మీరు మళ్లీ లేచి కూడ యాస్పిరేషన్సు కాస్ట్ చేస్తున్నారు. ఇది సబబేనా అని నేనంటే మీరు అనాగరికం అంటే ఎట్లా? దయచేసి మరొక సారి కూడ మనవిచేస్తున్నాను, శాసనసభలో చర్చలు సాఫీగా సాగించుకుందామని అందరికీ వుండాలి. ప్రభుత్వ పక్షానికీ వుండాలి, మీకూ వుండాలి. అలా కాకుండా కేకలు వేసుకుని అడ్జర్నుమెంటు చేసుకుందామంటే దానికి వేరే పద్ధతి వుంది. కనుక, దయచేసి కొంచెం ఓపిక పట్టండి. ఎవరు మాట్లాడినా మాట్లాడనివ్వండి. సమయం అడగండి. 5 నిమిషాలు సరిపోకపోతే ఇంకా అడగండి. 304 పైన ఎంత సమయం యివ్వాలి? నాగేశ్వరరావుగారూ, వెంకటేశ్వరరావుగారూ దయచేసి చెప్పండి, సమయం ఎంత యివ్వాలి? 304 మీద? మేజర్ అపోజిషను వారికి మిగతా వారికి ఎంత యిస్తారు? జవాబు చెప్పడానికి మంత్రిగారికి ఎంత సమయం యిస్తారు? చెప్పండి. ఏమీ లేకుండా హౌసుని మా యిష్టం వచ్చినట్లు నడపాలంటే ఎట్లా? న్యాయమా? దయచేసి ఆలోచించమని కోరుతున్నాను.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– 5 నిమిషాలు కూడా కాలేదండి.

శ్రీ ఏ. ధర్మారావు:– ఛైర్ మీద అబ్జక్షన్సు వుంటే చెప్పవచ్చు. అది తప్పు లేదు. అది ఇపంర్సనల్‌గా వుండాలి గాని పర్సనల్‌గా వుండకూడదు. అది నో కాన్ఫిడెన్సు మోషన్సు పెట్టినప్పుడు పర్సనల్‌గా వుండవచ్చు తప్ప నో పర్సనల్ ఎలిగేషన్స్ షుడ్ బి మేడ్ అగేనెస్ట్ ది ఛైర్. విద్యాధరరావుగారు తెలిసినవాడు. ఎర్రన్నాయుడుగారు యాక్సిడెంటల్‌గా ప్యానెల్ స్పీకరుగా వచ్చినవాడు కాదు. గత 5 సంవత్సరాలుగా ఆయన అనేకసార్లు ఎక్కువ సమయం ప్యానెలు స్పీకరుగా కూర్చుని చాలా ఎక్స్‌పీరియన్సుతో అనుభవం వున్న మనిషి. మరి పర్సనల్‌గా మీరన్నవి విత్‌డ్రా చేసుకోవడం మంచిదిగా వుంటుంది.

శ్రీ కె. సాయిరెడ్డి (హుజూరాబాద్):– అధ్యక్షా, అన్సారీ కమిటీ రిపోర్టు మీద రెండు రోజుల క్రితం జరిగిన బిజినెస్ అడ్వయిజరీ కమిటీలోను, ఈ రోజు దాదాపు గంట పైగానే డిస్కస్ చేయడం జరిగింది. అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఇక్కడచర్చ ప్రారంభించకముందు గొడవ జరగడం మళ్లీ బిజినెస్ అడ్వయిజరీ కమిటీ కూర్చోవడం. అక్కడ ఒక గంట పైగా టైము వేస్టు చేసుకోవడం జరుగుతున్నది. నా అభిప్రాయం, ఈ రోజు ఛైర్‌లో ఎవర్నైనా కూర్చోండి. విద్యాధరరావుగారు ఎంతో అనుభవం ఉన్న గౌరవ నీయులైన సీనియర్ శాసనసభ్యులు. నాకు జ్ఞాపకం వున్నంత వరకు వారు మొట్టమొదట మాలాగ ఇండిపెండెంటుగా ఎన్నిక అయినారు; ఎర్రన్నాయుడుగారు యిప్పుడయినట్లు. మొట్టమొదటగా ఇండిపెండెంటుగా ఈ శాసనసభలో అడుగుపెట్టారు. ఇక్కడ ప్యానెల్

స్పీకరుగా వున్నవాళ్ళు ప్యానెల్ స్పీకరుగా ఛైర్‌లో వున్నప్పుడు మళ్ళీ వారు యిప్పుడు అన్నారు. మొన్న కూడా యిలా జరిగింది. దయచేసి వారు సీనియర్‌గా ఆ మాటలు విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను. ఇప్పుడొక సూచన. ఇందులోఅన్ని పార్టీల వారూ 30 - 35 మంది పేర్లు వున్నాయి. రిపోర్టు మీద ఒక్కొక్కరికి ఎంత సమయం కేటాయిస్తారు? ముద్దుకృష్ణమనాయుడుగారి తర్వాత ప్రతిభా భారతిగారిని పిలిచినట్లు నాకు వినిపించింది. మీరు ఎవరికి ఎంత సమయం కేటాయిస్తున్నారో ఇంటిమేషన్ యివ్వండి. ఆ సమయం మీద రెండు, మూడు నిముషాలు డీవియేషన్ ఉండవచ్చు కానీ, అధ్యక్షా, సినిమాహాళ్ళు ధ్వంసం అయ్యాయనే కడుపునెప్పి వాళ్ళకుండవచ్చు, వీళ్ళది వీళ్ళకుండవచ్చు. లేకపోతే, నియోజకవర్గానికి ఇంత సమయం అని కేటాయిస్తున్నారా? చెప్పండి.

Sri K. Vidyadhara Rao:- I have no reservations against the Chair. I have great respect for the Chair. But the only thing is democratically we should be given opportunity to express ourselves. When I feel that my Party is not being given sufficient time. It is my duty to raise objection. వ్యక్తిగతంగా ఛైర్‌మీద నాకు ఎటువంటి దురుద్దేశము లేదు. ఇంతకు ముందు 304 నిబంధన మీద మాట్లాడాలంటే 15 నిముషాలకు తక్కువ మాట్లాడిన సందర్భం లేదు. 5 నిముషాలకే బెల్ కొడితే మొదట చెప్పాను. మళ్ళీ బెల్ కొట్టారు. ఇటువంటి ఘోరకలి జరిగిపోయింది, కొన్ని కోట్ల రూపాయల ఆస్తికి నష్టం జరిగింది. వివరంగా చెప్పే అవకాశం యివ్వండి.

శ్రీ కె. రోశయ్య:- మీరు చేసిన సూచన బాగానే వుంది. టైమ్ కావాలని to maintain the dignity of the House - జరిగినదానిపట్ల తీవ్రమయిన స్వరంతో మీరు వ్యక్తం చేసిన మాటలు మేము రిపీట్ చేయము. మీరు విత్‌డ్రా చేసుకోండి బాగుంటుంది.

Sri P. Nageswara Rao:- He has expressed that he has no reservations about the Chair. ఛైర్‌ను డిస్ ఆనర్ చేయాలనే ఉద్దేశ్యంతో లేదని ఎక్స్‌ప్రెస్ చేశారు. If there is anything... డిస్ ఆనర్ చేయాలనే ఉద్దేశ్యం నాకు లేదని అన్నారు. దీనిని ఇంతటితో వోనిద్దాము. We have no objection.

శ్రీ కె. రోశయ్య:- ఒక మాట. వారు డిస్ రెస్పెక్ట్ చేయాలని లేదు అనడం వేరు. జరిగిందానికి క్షమాపణ చెప్పడం వేరు.

ఛైర్మన్:- మొన్న కూడా ఇటువంటి సంఘటనే తెలుగుదేశం మిత్రులు కల్పించడం జరిగింది. చాలామంది సభ్యులు నాదృష్టికి ఈ విషయం తీసుకురావడం జరిగింది. ఆ మరుసటి రోజు కూడా జరిగింది. ఏదయినా ఉంటే, తరువాత మాట్లాడవలసినవారు చాలామంది ఉన్నారు, కాబట్టి వారు తీసుకునే సమయం బట్టి నేను బెల్ కొట్టాలి. అది

సంప్రదాయం. అప్పుడు త్వరగా వ్రైండప్ చేయాలి. చాలామంది సభలో మాట్లాడేవారున్నారు ఈ ఇష్యూ మీద. కాబట్టి ఈ విధంగా యాస్పిరేషన్స్ చేయడం తప్పు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఛైర్‌ను అగౌరవం చేసే పరిస్థితి లేదని ఎక్స్‌ప్రెస్ చేశారు.

ఛైర్మన్:- అందులో చాలా సీనియర్ సభ్యులు కదా? ఈ విధంగా చేయడం పద్ధతి కాదు.

(అంతరాయం)

శ్రీ జె.కె. రెడ్డి:- అధ్యక్షా, విద్యాధరరావుగారు......

(అంతరాయం)

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవసభ్యులనుద్దేశించి)

మీ ఇష్టం వచ్చినట్లు మీరు మాట్లాడితే ఎట్లా? ఈ మధ్యకాలంలో చర్చల్లో రెండుసార్లు విద్యాధరరావుగారు ఛైర్పైన కొంచెం హార్స్‌గా మాట్లాడడం గౌరవసభ్యులు అందరూ వింటున్నారు. ఈ రకంగా, డిప్యూటీ లీడరుగా ఉండి, ఛైర్‌మీద ఆ విధంగా మాట్లాడడం, అందులో ఎర్రన్నాయుడుగారు ఛైర్‌లో ఉండగా ఈ రకమయిన సన్నివేశం రావడం ఇది రెండవసారి. ప్రతిపక్షనాయకులు ఇక్కడ వున్నారు, పెద్దలు మీరు చెప్పండి, ఈ రకమయిన మర్యాద ఛైర్‌కు యిస్తే ఏం బాగుంటుంది? వారి అభిప్రాయం తీసుకోండి. వారు ఆ వాక్యాన్ని ఉపసంహరించుకోవాలి. ఛైర్‌ను అమర్యాదగా మాట్లాడడం గౌరవమయిన పద్ధతి కాదు. మీరు వినండి. వారు ఏమి మాట్లాడారో?

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, సభా గౌరవాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉంటుంది. సభలో ఛైర్‌మీద ప్రతి ఒక్కరికే గౌరవం ఉంటుంది. గౌరవంతోనే సభలో అడుగుపెడతారు. మనం అనవసరంగా ఇప్పటి వరకు ఒక ఇంపార్టెంట్ అంశాన్ని వదిలిపెట్టి సభాసమయం 4 గంటలు పైగా వేస్ట్ చేశాము. మనం ఇప్పుడు చర్చిస్తున్న విషయం యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకొని దానిని దృష్టిలో పెట్టుకొని, మాకెంతో ఆవేదనగా ఉంది. మా పార్టీకి చెందినకార్యకర్తలు తమ ఆస్తులను నష్టపోయారు. దీనిని దృష్టిలో పెట్టుకొని.....

(అధికారపక్షం నుండి తీవ్రంగా అభ్యంతరం)

సమస్య ఇంపార్టెన్స్‌ను దృష్టిలో పెట్టుకొని, అవసరం అయితే 10 నిముషాలు ఎక్కువ కేటాయించడంలో తప్పులేదు. ఎన్నో గంటలు వేస్ట్ చేశాము గానీ.....

ఛైర్మన్:- ఇక్కడ సమస్య టైమ్ యివ్వాలి, యివ్వకూడదు అని కాదు. డైవర్ట్ చేస్తున్నారు. నేను కోరేది - నేను 1982 నుండి ప్యానెల్ స్పీకర్‌గా నాకు సభ అవకాశం

కల్పించింది. ఈ సమస్యే కాదు, ఇంతకంటే చాలా సెన్సిటివ్ సమస్యలు ఇక్కడ మాట్లాడడం జరిగింది. నేను నా 12 సంవత్సరాల అనుభవంలో ఈవిధమయిన యాస్పెరేషన్స్ విద్యాధర రావుగారి దగ్గరే చూస్తున్నాను. మీరు అడగండి; కావాలంటే నేను సమయం ఇస్తాను. కానీ యాస్పెరేషన్స్‌తో మాట్లాడడం మంచిది కాదు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– అధ్యక్షా, మా ఉద్దేశ్యం ఏమిటంటే, టైమ్ కావాలి, మా బాధను వ్యక్తం చేసుకోవాలి. మాకు జరిగిన అన్యాయాన్ని ఇక్కడ తెలియజేయాలి. సభ దృష్టికి తీసుకురావాలి, సభ ద్వారా ప్రజల దృష్టికి ఇటువంటి అన్యాయం జరిగిందని తెలియజేయాలని మా కోరిక.

ఛైర్మన్:– టైమ్ కావాలంటే యిస్తాను.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, గౌరవనీయులైన రఘుమారెడ్డిగారు మాట్లాడే ప్రతి ఒక్క మాటతోను నేను ఏకీభవిస్తున్నాను. అయితే అధ్యక్షా, సమయం ఇంకా కావాలి, ఇది చాలదు, చాలా తీవ్రమయిన సమస్య అని చెప్పేదానికి ఎన్నుకునే పద్ధతి గౌరవప్రదంగా ఉండాలిగానీ, స్పీకర్‌గారు టైమ్ యివ్వను అంటే బండబూతులు తిట్టడం, అనాగరికంగా మాట్లాడడం సబబుగా వుందా? వారు ఏమి మాట్లాడుతున్నారో పెద్దలు మీరు చెప్పండి. ఇంత తీవ్రమయిన ధోరణితో వారు యాస్పిరేషన్ పాస్ చేశారే? దయచేసి రికలెక్టు చేసు కోండి. నేను రిపీట్ చేయకుండా చెప్పాను. వాయిదా చర్చ పెట్టుకోండి. ఈ విధమయిన పద్ధతి మంచిది కాదని చెబుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– బండబూతులు అన్నట్లుగా మీరు విన్నారా?

శ్రీ కె. రోశయ్య:– లేకపోతే నాగరికమయిన బూతులు తిట్టారా?

Sri K. Vidyadhara Rao:- I have no reservations against you. I have already said it. అలా కాకుండా అసలు చర్చను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు మీరు. చర్చ యొక్క ప్రాముఖ్యతను గుర్తించి.....

శ్రీ కె. రోశయ్య:– చర్చ జరుగుతున్నప్పుడు ఉద్రిక్తమయిన వాతావరణం ఎవరు కల్పిస్తున్నారు. ఎంతో తీవ్రంగా ఛైర్‌ను డిస్ రెస్పెక్టుగా ఎవరు ట్రీట్ చేస్తున్నారో ఇక్కడ వున్న అందరికీ తెలుసు. ఒకరు సర్టిఫికెట్ ఇవ్వనవసరం లేదు.

(అంతరాయం)

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– నేను ఛెయిర్‌లో ఉన్నంత వరకు తెలుగుదేశంలో ఉన్న వారికి మైకు ఇవ్వనని మీరు చెప్పండి.

ఛైర్మన్:– నేను అందరు ప్రతిపక్షనాయకులను కోరుతున్నాను. ఇక్కడ..... This is the second time that Sri Vidyadhara Rao made aspersions against the Chair. ఇక్కడ నేను కాని, ఎవరైనా సరే.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, ఇప్పుడు విద్యాధరరావుగారు చెప్పింది మీ మీద ఎంతో గౌరవం వుంది. ఛెయిర్. మీద చాలా గౌరవం ఉందని. ఉదాహరణకు అపోహాలు ఎట్లా వస్తాయి అంటే, ఇండిపెండెంటు మెంబర్లు ఇద్దరికి అవకాశం ఇచ్చారు. మాకు కూడా అవకాశం ఇవ్వాలి. ఇవ్వనప్పుడు ఎవరైనా సరే, ఇక్కడ ఉన్న.....

(అంతరాయం)

Chairman:– Regarding this issue.....

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఆ ఇష్యూ మీదనే మేము వాళ్ళ మైకి వెళు తున్నాము. మీరు మాకు ఇవ్వలేదు, ఇవ్వకుండా వాళ్ళకు ఇచ్చినప్పుడు, మా డెప్యూటీ లీడర్ లేచారు. మేము ఎప్పుడూ చెబుతున్నాము, మా లీడర్ లేప్పుడు, మా డెప్యూటీ లీడర్ మా తరఫున రిప్రజెంట్ చేస్తారని. మీరు లీడర్ ఆఫ్ ది హౌస్‌కు ఎట్లా పర్మిషన్ ఇస్తారో, డెప్యూటీ లీడరు కూడా అట్లా మైకు ఇవ్వాలి. మీరు వినండి, మీరు మొన్న కాని, ఈ రోజు కాని, ఆయన ఎందుకు బాధపడ్డారు? ఆయన పోర్చు పేషెంట్. ఇందాక రోశయ్య గారు చెబుతున్నారు, మాకు ఇంటరెస్టు లేదని. ఎన్నిసార్లు అడిగి, అడిగి, మైకు ఇప్పించుకోవడానికే ఇంత బ్రహ్మాండమైతే ఎట్లా? మేము 74 మంది ఎం.ఎల్.ఏ.లము ఉన్నాము. మా రైట్స్ కాలరాచే విధంగా ఉంటే మేము ఏమి చేయాలో మీరే చెప్పండి. ఆ ప్రక్క అందరు లేస్తున్నారు, ప్రతి ఒక్కరికి మైకులు వస్తున్నాయి. మీరు మాకు మైకు ఇవ్వకపోతే మా ఎం.ఎల్.ఏ.లు ఏమనుకుంటారు, ప్రజలు ఏమనుకుంటారు? ప్రజా స్వామ్య విలువలు అందరికీ కూడా సమానం. రఘుమారెడ్డిగారు మాట్లాడుతున్నారు, రోశయ్యగారు లేచారు, ఆయనకు మైకు వచ్చింది, రఘుమారెడ్డిగారికి మైకు పోయింది. ఏమనుకుంటారు సర్, మీరే చెప్పండి.

ఛైర్మన్:– నేను అనేది, జరిగిన నష్టానికి గాని, చెప్పడానికి ఒక విధానం ఉంటుంది. ఆ రకంగా మాట్లాడడం సాంప్రదాయం. వారుచెప్పేది మీకు కష్టంగా ఉంటే ఏదైనా చెప్ప వచ్చు కాని ఆ విధంగా ఆస్పెరేషన్స్ చేస్తే, హౌస్ డిగ్నిటీ ఏమౌతుంది?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఆస్పిరేషన్స్ ఏమి చేశారండి? ఆయన ఏమి అడిగారు? మీరు రికార్డులు చూడండి. మాకు మీరు అవకాశం ఎందుకు ఇవ్వరని

అడుగుతున్నాము. మేము మా రైట్స్ ఎస్టాబ్లిష్ చేసుకోవడానికి, మా హక్కులు కాపాడు కోవడానికి మేము అడుగుతున్నాం. అంతకంటే మేము ఏమి అడిగాము?

ఛైర్మన్:- నాగేశ్వరరావుగారు, మీరు విద్యాధరరావుగారు చెప్పింది ఫరవాలేదు అని పెడితే హౌస్ కొనసాగిద్దాం. మీరు చెప్పండి, మీరు విన్నారు కదా, అవి విత్‌డ్రా చేసు కోవాలో లేదో మీరే చెప్పండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అక్కడ చూడండి మీరు, ఏమి మాట్లాడుతున్నారో, *** అని ఏదేదో మాట్లాడుతున్నారు. మీరు అది పట్టించుకోవడం లేదు. మీరు హౌస్ కండక్టు చేసినప్పుడు న్యాయంగా అందరికీ అవకాశం కలిగేలా చూడండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఉదయం నుంచి ఎన్నో గంటల సమయం వృధా అయిపోయింది. మీరు చూస్తూనే ఉన్నారు. మరి ఎవరో ఒకరు సభ నడిచే విధంగా సలహా ఇవ్వడం చాలా అవసరం. విద్యాధరరావుగారు వ్యక్తిగతంగా ఆస్పిరేషన్స్ ఏమీ చేయక పోయినప్పటికి, వారు చేసినటువంటి జస్చర్స్ వల్ల, లేక మీ గురించి సంప్రదిస్తూ, లేక సంభోదిస్తూ మాట్లాడిన మాటలు మీకు చాలా బాధాకరంగా ఉన్నాయని చెప్పారు, మిగతా సభ్యులు కూడా వ్యక్తం చేశారు కాబట్టి దయచేసి, విద్యాధరరావుగారు పశ్చాత్తాప పడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. వేరే సబ్జెక్టుకు పోవచ్చు. అంతేకాదు, నాకు ఒక అనుమానం వస్తోంది. ఇన్ని గంటలు చర్చ, వాద ప్రతివాదాలు, మరి బూతులు తిట్టు కుంటున్నారు అన్నారు, తిట్టుకోలేదు కాని, మీరన్నారు, మీరన్నారని అనుకోవడం వింటున్నాను. అధ్యక్షా, మరి మేము రెండు మంచి మాటలు చెబితే బయటకు గెంటేశారు. ఇవాళ గంటల కొద్దీ మీరు చర్చలు చేస్తున్నారు, కాబట్టి విద్యాధరరావుగారికి, మహ్మద్ జానీ గారికి చెప్పేదేమంటే, ముఖ్యంగా మహ్మద్ జానీ గారికి, ఎందుకంటే, ఆయన హాస్పిటల్‌లో ఉన్నప్పుడు చూడడానికి నేను వెళ్ళాను, అలాగే, విద్యాధర్ కూడా వెళ్ళారు. వీరి ఇద్దరి ప్రవర్తన కేవలం ఒక హౌస్‌కు మాత్రం కాకపోయినా, వాళ్ళ వాళ్ళ వ్యక్తిగత జీవితాల కోసం చాలా అవసరం, చాలా కంట్రోల్డ్‌గా ఉండాలని మీ ద్వారా నేను కోరు తున్నాను.

Sri K. Vidyadhara Rao:- I expressed in very clear terms that I have no reservations against the Chair. I have maximum respect for the Chair. అని చెప్పాక కూడా మీరు ఎందుకు కొనసాగిస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. రోశయ్యగారు అడిగినదానికి కూడా నేను చెప్పాను. మా పార్టీ నోరు నొక్కేయ్యాలని ప్రయత్నం చేసినప్పుడు నాకు మరో గత్యంతరం లేదు. మేము పట్టి పీడించినా మాకు మ్రొక్కు రావడం లేదు. అక్కడ ఎవరు అడిగినా మ్రొక్కు వస్తోంది. మేము చెయ్యి చూపించినా కూడా మాకు మ్రొక్కు రావడం లేదు.

*** Expunged as ordered by the Chair.

ఛైర్మన్:- స్పీకర్‌గారు ఛెయిర్‌లో ఉన్నప్పుడు కూడా మాకు మైకు రావడం లేదని, అక్కడ వస్తోందని చాలాసార్లు మీరు అన్నారు. మా నోరు నొక్కేస్తున్నారని కూడా మీరు అన్నారు. మీరు ఇప్పుడు మాట్లాడిన మాటలు స్పీకర్ గారికి వినిపిస్తాను.

శ్రీ కె. విద్యాధరరావు:- వినిపించండి. వినిపించి, ఏదైనా అన్‌పార్లమెంటరీ లాంగ్వేజ్ ఉంటే, రికార్డుల నుంచి ఉపసంహరించుకుంటాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- దయచేసి మీరు కూడా సమాన అవకాశాలు ఇవ్వండి, మా రైట్స్ కూడా కాపాడండి.

Minister for Rural Development (Sri D. Srinivas):- I would like to know as to what is happening in the House. I am at a loss to understand what is happening here. విద్యాధరరావు గారు ఎపాలజీ చెప్పారా? అది రికార్డులోకి పోయిందా?

ఛైర్మన్:- చెప్పారు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, ఈ కమీషన్ రిపోర్టులోనే, పేజ్ నెం. 9, పేరా 12 చూడండి. "Special mention has to be made about the remarks of Sri Shiv Shankar, Additional Commissioner of Police in respect of the incidents in N.T.R. Estate. It does not appear that this report has been seriously considered by the Commissioner of Police or by the Government. It does not appear that any action has been taken against any of the Police Officer as recommended by Sri Shiv Shankar. Although it is true that all these incidents were spontaneous, effective action could have by the police to maintain law and order in the capital of the State. Itmust be held that the police were guilty of dereliction of duty. The attitude of the Commissioner is certainly open to criticism....." ఇక్కడ క్లియర్‌గా ఈ కమీషనర్ ఆఫ్ పోలీసు చేసింది క్రిటిసిజంకు గురి అవుతూ ఉంది. ఆయన తప్పు చేశారని కమీషన్ రిపోర్టులో చెబితే, మరి మెమోరాండం ఆఫ్ యాక్షన్ చూడండి. Last para. "The Commissioner of Police has been requested to take further action on the basis of Cr. No. 67/91 of Nampally Police Station and the report of the then Additional Commissioner of Police, Hyderabad....." ఎందుకంటే, ఆ కమీషనర్ సరిగా ప్రవర్తించలేదు, ఆ కమీషనర్ సక్రమంగా ప్రవర్తించలేదు, డ్యూటీలో ఫెయిల్ అయ్యారని చెబితే,

మీరు దొంగకు తాళాలు ఇచ్చినట్లు అదే కమీషనర్‌కు ఆ యొక్క రిపోర్టులో ఉండే వాటి మీద కాని, లేదా కమీషనర్ రిపోర్టు మీద ఇచ్చినట్లుగాని, ఆ ఆఫీసర్ల మీద యాక్షన్ తీసుకోవద్దని చెప్పడం చాలా దురదృష్టకరం. ఆ కమీషనర్‌ను ఇమ్మీడియట్‌గా డిస్మిస్ చేయాలి. ఆయన మీద చర్య తీసుకోవాలి. అది మా మొదటి డిమాండు. ఇంక రెండోది, మీ మెమొరాండం ఆఫ్ యాక్షన్‌లోనే పేజీ నెం. 3లో నల్గొండ అడిషనల్ ఎస్.పి. ఇచ్చారు. "Although some of the arrests were made and cases filed against the culprits, the police allowed the culprits to go scotfree in most of the places. The Additional S.P, Nalgonda, in his report, prepared at that time, has critisized the conduct of Deputy Superintendent of Police, Sri Ashok Kumar with regard to taking of effective action to control the situation. It was further stated that the D.S.P. had wasted valuable time in trying to pasify the unruly mob which had gone to Police Station..."

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, ముద్దుకృష్ణమనాయుడు రిపోర్టు
4.10 మెన్షన్ చేస్తున్నారు. గతంలో స్పీకర్‌గారు ఏమి చెప్పారంటే ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ది
మ. రిపోర్టు మీద మాత్రమే మాట్లాడదామన్నారు. But he is quoting the Report.

(Interruptions)

Chairman:- It is the property of the House.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- మీరు ఏమి నిర్ణయం చేస్తే దానికి నేను వద్దు అనను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఈ మెమొరాండం యాక్షన్‌లో ఉంది. ఆయన టైమ్ అంతా వృధా చేశారని ఆయన ఏమీ పట్టించుకోరని అడిషనల్ ఎస్.పి. ఇచ్చారని అది కమీషన్ కూడా ఒప్పుకుంది. అశోక్ కుమార్ మీద చివరకు ఏమి యాక్షన్ లేదు. పైపెచ్చు ఈ కమీషన్ రిపోర్టులోనే సుధీర్ కుమార్, ముఖేష్‌లు అక్కడ దగ్గరుండి చేయించారని ఆ అడిషనల్ కమీషనర్ రిపోర్టులో ఉందని, ఈ రిపోర్టులో స్పష్టంగా ఉంది. వాళ్ళు దగ్గరుండి పోలీసులను దబాయించి వెంకటేశ్వరరావును, సుభాష్ చతుర్వేదిని, రమేష్‌ని, కృష్ణారెడ్డి అనే ఎస్.ఐ.ని గాని వాళ్ళను వీరు వెనక్కుపొమ్మని చెప్పి ఆ తాళాలు పగుల గొట్టించి మొత్తం ఎన్.టి. రామారావుగారి ఎస్టేట్‌ని కాల్చినట్లుగా ఆ ఎడిషనల్ కమీషనర్ ఆఫ్ పోలీస్ శివశంకర్‌గారి రిపోర్టులో ఉంది. మేము రుజువు చేస్తామని, ఆ కమీషన్ రిపోర్టు బయట పెట్టమని మీకు మనవిచేస్తున్నాను. ఇది మీకు తెలుసు. ఈయన శాసనసభ్యులుగా కాక ముందు ఈ అసెంబ్లీని అటాక్ చేయడం వల్ల ఈ అసెంబ్లీలో యునానిమస్‌గా కాంగ్రెస్‌వారు తెలుగుదేశంవారు గానీ, ఇతర పక్షాలు యునానిమస్‌గా రెజల్యూషన్ పాస్ చేసి ఆయనను

30 రోజులు జైలుకి పంపించిన విషయం అందరికీ తెలిసినదే· అదే విధంగా కమ్యూనల్ రైట్స్‌లో 1990–91లో చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా ఈ హైదరాబాదులో జరిగిన·····

(అంతరాయం)

ఇటువంటి శాసనసభలో కష్టపడి దాదాపు 300 సినిమాలు నటించి ఆయన కష్టార్జితంతో అది ఒక కళాఖండంగా ఎన్·టి· రామారావు ఎస్టేట్‌లో 70 ఎం·ఎం·, 35 ఎం·ఎం· థియేటర్‌ను కట్టుకుంటే, దానిని వీళ్ళు తగులపెట్టారని అంటే, ఎటువంటి వారి మీద ఇప్పటి వరకూ యాక్షన్ తీసుకోలేదు అంటే చాలా దురదృష్టకరం· త్వరగా వారిని డిస్ క్వాలిఫై చేయవలసిన అవసరం ఉందని, ఈ శాసనసభ్యులుగా మేము డిమాండ్ చేస్తున్నాము·

(సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

(Interruptions)

Mr. Speaker:- Except discussion on the Implementation Report, no personal criticisms.

(అంతరాయం)

నేను ఎప్పుడయితే లోపల ఉన్నానో, ఛైర్ మీద ఎవరు రిమార్క్స్ పాస్ చేశారో, I leave it to their wisdon. మనకు సభ్యత, కాండక్ట్‌లు పనికిరావనే స్థాయిలో నేను ఉన్నప్పుడు మన క్యారెక్టర్ మీద ఆధారపడి ఉంటుంది· ఇటువంటిది ఛైర్ మీద ఎవరు ఉన్నప్పుడు చేసినా, ఇవాళ ఎవరయినా ఉండవచ్చు· అది స్పీకర్‌గానీ, ప్యానెల్ స్పీకర్‌గానీ, అది ఛైర్ మీదకు పోతుంది· I leave every thing to their wisdom.

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:- వాళ్ళిద్దరూ ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి వాళ్ళే స్పష్టంగా చెప్పారు· రాజీవ్‌గాంధీగారి హత్య జరిగిన తరువాత శ్రీ ఎన్·టి· రామారావుగారి కుటుంబ సభ్యులకు చెందిన థియేటర్లను కాంగ్రెస్ కార్యకర్తలు ధ్వంసం చేస్తున్నారని తెలియగానే వారిని శాంతిపం చేయడానికి తాము అక్కడకు వెళ్ళామని చెప్పారు· అంటే వాళ్ళు స్పాట్‌లో ఉన్నారని ఒప్పుకున్నారు· అడిషనల్ కమీషనర్ రిపోర్ట్‌లో వాళ్ళే దగ్గరుండి చేయించారని ఆ రిపోర్ట్‌లో ఉంది· కాబట్టి ఈ శాసనసభ్యులుగా వీళ్ళు కొనసాగడానికి వీలుపడదు· వీళ్ళను డిస్ క్వాలిఫై చేయాలి· వాళ్ళ మీద క్రిమినల్ చర్యలు తీసుకోవాలి· వాళ్ళను అరెస్ట్ చేయాలి· వాళ్ళ మీద కేస్‌లు పెట్టినా ఇప్పటి దాకా ప్రభుత్వం ఎందుకు యాక్షన్ తీసుకోలేదు· ఈ కమీషన్ రిపోర్ట్‌లో క్లియర్‌గా వాళ్ళ మీద యాక్షన్ తీసుకోమని, ఇన్వెస్టిగేట్ చేయమని వాళ్ళ మీద క్రిమినల్ చర్య తీసుకోమని ఉన్నప్పటికి ఈ ప్రభుత్వం ఎందుకు తీసుకోలేదు అనేది అర్థము కావడం లేదు· మీకు తెలుసు· నాలుగవ తేదీ క్యాబినెట్‌లో రిపోర్ట్‌లో ఈ శివశంకర్ కమీషనర్ రిపోర్ట్‌లో కూడా వాళ్ళు

చర్చించుకున్నట్లు వచ్చింది. ఆ శివశంకర్ రిపోర్ట్‌ని అసెంబ్లీ ముందు ఎందుకు పెట్ట కుండా పోతున్నారు. మీరు ఇచ్చిన యాక్షన్‌లో కమీషనర్‌కి ఆ శివశంకర్ అడిషనల్ కమీషనర్ రిపోర్ట్‌లో ఉన్న వారి మీద కూడా చర్య తీసుకోమని అన్నారు. ఆ రిపోర్ట్‌లో ఏముందో, దాని మీద ఏ చర్య తీసుకోబోతున్నారో ఈ అసెంబ్లీకి తెలియకుండా దాన్ని ఎందుకు దాచిపెడుతున్నారు. ఎందుకు మీకు భయము. కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల పేర్లు ఉన్నాయని ప్రభుత్వం భయపడ్తుందా లేకపోతే అసెంబ్లీ ముందు ఎందుకు బయట పెట్టరు. ఇందులో కాంగ్రెస్ నాయకుల పేర్లు ఉన్నాయి కాబట్టి ఇది ప్రజలకు తెలు స్తుందనే ఉద్దేశ్యంతో కావాలని చేశారు. విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఆయన ఏదో న్యాయం చేస్తారనే అనుకున్నాము. ఆయన కూడా ఈ ఒత్తిడికి తట్టుకోలేక లొంగిపోయారు. ఆయన అన్యాయం చేస్తారని అనుకోలేదు. ఎవరి మీద యాక్షన్ తీసుకున్నారంటే వెంకటేశ్వరరావుగారు ఏ.సి.పి. ఉన్నారు. అక్కడికి వెళ్ళారు. మీతో మాట్లాడుతున్నారు కూడా. చతుర్వేదిగారు అక్కడకు వెళ్ళిన ఆయన మీద యాక్షన్ తీసుకున్నారు. ఎస్.ఐ. రమేష్ మీద యాక్షన్ తీసుకున్నారు. అదేవిధంగా కృష్ణారెడ్డి మీద యాక్షన్ తీసుకున్నారు. కానీ వెంకటేశ్వరరావు మీద ఎందుకు యాక్షన్ తీసుకోలేదు, ఏ.సి.పి. మొదటి వ్యక్తిగా అక్కడికి వెళ్ళారు. ఆయన వారితో మాట్లాడారు. ఆయనపై యాక్షన్ తీసుకోలేదు. ఏ.సి.పి. ఉన్నప్పుడు ఏ.సి.పి. ఉత్తర్వులు ఇవ్వందే క్రింద ఆఫీసర్లు యాక్షన్ ఏమి తీసుకుంటారు. ఆరుగురిని సస్పెండ్ చేశామని గొప్పగా చెప్పు కుంటున్నారు. ఏ.సి.పి. ఎదురుగా ఆయన ఉత్తర్వులు, సూచనలు లేకుండా క్రింద వారు ఏ విధంగా యాక్షన్ తీసుకుంటారో మాకు అర్థము కావడం లేదు. ఈ కమీషనర్‌కి, ఏ.సి.పి.కి అంతా సంబంధం ఉంది. ఈ కమీషనర్‌ని, ఏ.సి.పి.ని డిస్‌మిస్ చేయాలి. అదే విధంగా శాసనసభ్యులను డిస్‌క్వాలిఫై చేయాలి. వాళ్ళ మీద క్రిమినల్ చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. అదే విధంగా అశోక్ కుమార్ అనే డి.ఎస్.పి. కూడా బాధ్యులు. ఆ ఏ.ఎస్.పి. రిపోర్ట్ బయట పెట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాము. ఎందుకంటే నల్గొండ ఏ.ఎస్.పి. అతను కూడా కమీషనర్‌కి ఒక రిపోర్ట్ ఇచ్చారు. ఆ రిపోర్ట్‌లో కూడా ఆ డి.ఎస్.పి. ఏ విధంగా ప్రవర్తించారో, ఏ విధంగా అతను విధి నిర్వహణ సక్ర మంగా నిర్వర్తించలేదో అనేది, ఏ విధంగా ఆ సంఘటనలకి కారణమో అనేది స్పష్టంగా ఉందని, ఆ రిపోర్ట్‌ని బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాము. ఇందులో విజయభాస్కర రెడ్డిగారు న్యాయము చేస్తారనే విశ్వాసం పూర్తిగా లేదు. ఈ కాంగ్రెస్ గవర్నమెంట్ కొన సాగడానికి ఏ మాత్రం వీలు లేదు. జిల్లాల వారీగా కాంగ్రెస్‌వారే చేశారని పోలీసులపై దీని ప్రభావం ఉండడం వల్ల వారు కూడా నిరోధించలేకపోయారు. కర్ఫ్యూ పెట్టారు. 144 సెక్షన్ పెట్టారు. కర్ఫ్యూలో అన్నీ తగులబెడుతూ ఉంటే పోలీసులు పట్టించుకోలేదు. స్కూటర్లు, కార్లు, ఇళ్ళు, ప్రైవేట్ ఆస్తులు అన్నీ ధ్వంసం చేశారు. కోట్లాది రూపా యలు ధ్వంసం అయింది. కాబట్టి ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వం డిస్‌మిస్ చేయాలని ఈ సభ ద్వారా డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:– అధ్యక్షా, అన్సారీ కమిటీ రిపోర్ట్‌పై పొద్దుటి నుంచి తర్జనభర్జనలు జరుగుతున్నాయి. దీనిలో ముఖ్యంగా ప్రజలంకువచ్చే లాభం ఏమోగాని

ఈ రోజు జరిగిన చర్చల సారాంశం ఈ పేపర్ల ద్వారా ఇతర మార్గాల ద్వారా ప్రజలకు తెలిస్తే ఇంతమంది హుందాతనంగా చర్చలు జరుపుతున్నారనే విషయం మనందరిని నష్ట పరుస్తుంది అనే భాయాందోళనలతో భయపడుతూనే ఈ కొద్ది అవకాశం ఉన్నా మా అభి ప్రాయాన్ని మీ ముందు వ్యక్తపరచడానికి ప్రయత్నిస్తున్నాను. కారణం ఏమంటే, ఈ రాష్ట్రం ఇలాంటి నష్టాన్ని నాలుగవసారి చూస్తోంది. మొదటిది మీకు తెలుసు, రెండవది మీకు తెలుసు చెప్పవలసిన పని లేదు. మూడవది మనము చూస్తూ ఉన్నాము. ఇది చూసే టప్పుడు నాకు అర్థమయ్యింది ఏమంటే, పాపము మహానుభావుడు, దేశానికి నాయకుడు చనిపోయారు. దానిలో ఎవరికీ ఎలాంటి భావభేదముగానీ, సందేహంగానీ, సంశయంగానీ ఉండనక్కరలేదు అని నేను మా పార్టీ బలంగా అభిప్రాయపడుతున్నాము. ఆ మహానుభావుడు కాలధర్మం చేసిన తరువాత దేనికో ఏ లాభం కోసమో.. అయన అర్థాయుష్కుతో చనిపోయారు, నిండా నూరేళ్ళు బ్రతికి చనిపోయినవారు కాదు. ఆయన మరణం అందరికి మనోవ్యధ కల్పించింది ఆయన మరణంతో భారతదేశంలో ఒక సంగ్రామం జరిగింది. రాత్రి పది గంటలకు ఆయన మరణ విషాధ వార్త విన్నాను. మొత్తం రాష్ట్రమంతట అల్లర్లు జరిగాయి. చనిపోయినప్పుడు విషాదములో ఉండవలసినది పోయి కొంత మంది ప్రజలను ఇబ్బందుల పాలు చేశారు. ఉరుము ఉరిమి మంగళం మీద పడినట్లు పోలీసులందరకు వచ్చింది చిక్కు. పోలీసు చర్యలు రాజనీతిగా ఉండవలసినదిగా, ఎవరి ధర్మం వారు పాటించవలసినదిగా, ఎవరు చేయ వలసిన పని వారు చేయవలసినదిగా వారి మనో ధైర్యాన్ని, విధి నిర్వహణ కానీ వారు వారిని టోటల్‌గా వేధించే విధంగా నేనుచెప్పడం లేదు కాని ఇందులో వారిని ఇరికించడానికి కొంత మంది స్వార్థపరులు ఉన్నారు. అక్కడ ఉన్న పోలీసు డిపార్టుమెంటుని నిందించను. నా దగ్గర గ్లేరింగ్ ఎగ్జాంపుల్స్ ఉన్నాయి. అన్సారీ కమీషన్‌లో పేర్లు ఉన్నాయి. ప్రజల యొక్క ధన, ప్రాణ, మానములను దక్కించవలసినవారు కష్టాలలో వారి ప్రాణాలు రక్షించ వలసిన వారు వాళ్ళ ఆస్తులకు రక్షణ కల్పించవలసిన వారు ఏ పాపము ఎరుగనటువంటి విధంగా ప్రజలపై జరుగుతున్న అన్యాయానికి ఏ పార్టీలు ఇక్కడ ఉన్న రికగ్నయిజ్‌డ్ పార్టీలు దీంట్లో అక్యూస్‌డ్ ఆయన హత్యకు కారకులైన పార్టీలు ఇక్కడ లేవు. తెలుగు దేశం లేదు, సి.పి.ఐ. లేదు. సి.పి.ఎం. లేదు, బి.జె.పి. లేదు ఇతర పార్టీల వారు ఎవరూ లేరు. అసలు నిర్దోషులైన వారిపై ప్రతీకార చర్యలు పూనుకొన్నప్పుడు ఈ నేమ్ చేయబడిన అన్సారీ కమీషన్‌లో నేమ్ చేయబడినారు. అసలు వారు జరిపిన పని ఎట్లా ఉంది అంటే అది చెప్పడానికి వీలులేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– ఆ బాధితులలో మీరు కూడా ఉన్నారు.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:– ఆ బాధితులలో నేను కూడా ఒకడిని అండీ. సూర్యునికో నూలుపోగులా నా ఇల్లు ఒక కుగ్రామంలో ఉంది. బ్యాంకును విధ్వంసము చేస్తూ ఇల్లుని విధ్వంసం చేశారని ఇక్కడ ఉన్న నాయకులు చెప్పారు. అవి చేయించింది ఎవరు అంటే ఆ పేర్లు ఎందుకు ఆ పేర్లు చెప్పడం అవతల విమర్శగా తీసుకోవడం దాని వల్ల రగడ కావడం

దీని పర్యవసానం ప్రజలలో ఇంకా నూరిపోసుకోవడం. ఈ బీజాలను మరింత పటిష్టం చేయడం ఔతుంది. ఆ సమయంలో నేను ఖమ్మంలో ఉన్నాను. నాగేశ్వరరావుగారు చెప్పి నందుకు కృతజ్ఞతలు చెపుతున్నాను. ఒక తీరు లేదు ఈ బాధలన్నీ. నేను మనవి చేసేది ఏమంటే ప్రక్కదార్లు పట్టకుండా అందరికి కొంచెము ఎక్కువగా ఏ పార్టీ దీంట్లో లేనప్పుడు టార్గెట్ చేసింది హైదరాబాదు నగరాన్ని కాపలసిన పోలీసులు ఉన్నారు, పాలించే వారు ఉన్నారు, అందరూ ఉన్నారు పని కట్టుకొని రామకృష్ణ స్టూడియో 70 ఎం.ఎం. మీద కానివ్వండి కమిటీలో నిర్దేశించిన ఇద్దరు శాసనసభ్యులు ఇరవై అంబాసిడర్ కార్లను తీసుకొని ఆ ప్రాపర్టీని విధ్వంసం చేయడానికి లంఘించిన దృశ్యాలను చూస్తూ ఉంటే ఇప్పటికి చాలా మంది అడిగారు బాబ్రీ మసీదును కూల్చడాన్ని అసలు బి.బి.సి. వారు ఎలా చూపించారని ఇక్కడ చూసినవాళ్ళు చాలా మంది ఉన్నారు, కావాలంటే మీకు లభిస్తుంది. నేను మనవి చేసేది ఏమంటే ఎట్లా కార్యక్రమాలు జరుగుతూ ఉంటే పోలీసులు బలి పీఠము ఎక్కించి పాలించే పాలసీ మేక్ చేసేటటువంటి వారు కింగ్ మేకర్స్ కూడా ఉన్న పార్టీ పైన దీనిని సవరించుకొంటే మంచిది ఏమో దానికి ఓపిక పట్టవలసిన అవసరం ఉంది. ఏమో ఈ రాష్ట్రం నాలుగుసార్లు దెబ్బతింది. దీనివల్ల లబ్ధి మాత్రం కాంగ్రెస్ పార్టీ పొందింది అనడంలో నేను వెనుకాడడం లేదు. ఎందుకంటే విషయం మనము అర్థము చేసుకొంటే సబ్స్టైడ్ ఔతుంది. అధ్యక్షా, తమరు చెప్పారు, ఇంప్లిమెంటేషన్ వరకు మనము పరిమిత మౌదాము. దానికంటే ముందు పాపం ఆయన స్పందించి యదార్థాలను చూసి నాలాగే ఫరవాలేదని అనుకొని శ్రీ శివశంకర్ రిపోర్టు వ్రాశారు. ఆ రిపోర్టుని న్యాయంగా ఇక్కడ పెట్టవచ్చా, పెట్టకూడదా అని చెప్పేదానికోసం అది ఒక పెద్ద లాజిక్. బాగా చదువుకొన్న లాయర్లు వారు దానిని రాకుండా మధ్యపెట్టవలసిన అవసరం ఏమిటో నాకు అర్థము కావడం లేదు. అది రాకుండానే దీనిని తీసుకువచ్చి పెట్టారు. దీంట్లో పెట్టిన ఇంప్లిమెం టేషన్లో విత్ ఇన్ ది లిమిట్ పోరాడాము అనుకొంటున్నాను. దీని ప్రకారంగా ఆస్తులు నష్టమైన వారికి మీరు చెల్లించే నష్ట పరిహారము ఏమైనా ఉందా? ఒక చిన్నపాటి భవంతి నాది కూడా పోయింది. ఇంకా చాలా మందివి పోయాయి. దీనికి మీరు ఏమి ఇచ్చారు? వ్రాయనివి చాలా ఉన్నాయి. ఈ రిపోర్టులో ఒక భాగము ఉంది చూడండి. హైదరాబాదే
4.30 కాదు ఈ ఇంప్లిమెంటేషన్ వరకే పరిమితమైన నల్గొండ జిల్లా, సూర్యాపేట, ఖమ్మం
సా. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడే నిర్వహణ విధులలో ఉపేక్షించినందుకు అక్కడి పోలీసులు దోషులు అన్నారు. స్పెసిఫిక్‌గా వారు దోషలు అని వ్రాయబడినవి యివి. యిక రాయబడనివి ఎన్ని వున్నాయో. అందుకని నేను తమకు మనవి చేసేది ఏమిటంటే, యివన్నీ కూడా బయటకు రావాలి, పరిహారం ఎక్కడ చెల్లించిందీ కూడా వివరించవలసింది. అక్కడి వారి ప్రాణ నష్టాలకు, ఆస్తుల నష్టాలకు, యితర నష్టాలకు ఏవిధంగా, ఏమి చేసిందీ చెప్పండి. దానితోబాటు నేనడిగేది ఈ కమీషనర్‌గారు, అసలు ఈ కథ నడిపిన పోలీసు కమీషనర్‌గారే కదా ఆ మహానుభావుడు యిప్పుడు ఎక్కడ వుంటారు. ఆయన అడ్రస్ ఎవరికీ తెలియడంలేదు. అసలు దాని అంతరార్థం చెప్పవలసిన అవసరం వుందని నేను మనవి చేస్తున్నాను. అసలా రిపోర్టును మీరు పెట్టాలని మరోసారి మనవిచేస్తున్నాను. యిన్ని నేను ఏకరువు పెట్టాలంటే జిల్లాలవారీగా మేము చెప్పాలంటే, మా జిల్లాలో మేము

దోషలము కాదని మేమనుకున్నా మరి పరిస్థితి ఎందుకు యిలా జరిగిందో తెలియదు. వస్త్రాపహరణాలు కూడా జరిగాయి. యిందులో టి.డి.పి., సి.పి.ఎం., సి.పి.ఐ. పార్టీల వారు కూడా వున్నారు. పాపం యిందులో బి.జె.పి. వాళ్ళు మాత్రం లేరు. లేకపోతే వాళ్ళకు కూడా చేదు అనుభవాలుండేవి. కోటేశ్వరరావుగారింటికి పోయారు కానీ ఏమీ చేయ లేదు. యిట్లా స్త్రీల ధనమాన ప్రాణాలు పోయినాయి. సత్తుపల్లిలో ఒక మీటింగు మేము ఏదో జరిగిద్దామని పెట్టాం అక్కడకు వచ్చిన వాళ్ళలో స్త్రీలున్నారు. అక్కడ ఒక అమ్మా యికి అన్యాయం జరిగింది. వస్త్రాపహరణం జరిగింది. యిలాంటివి జరిగాయని చెపు తున్నాను. అంతే నేనెవరినీ ఏమీ అనను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:– అనరండీ వాతలు మాత్రం బాగా పెడుతున్నారు. ఏమేమి జరిగాయో మాకు కూడా కడుపు మండి వుంది. మేము కూడా ఆస్తులు కోల్పో యాము. ఈ టి.డి.పి. దౌర్జన్యాన్ని గూర్చి మేము కూడా ఉదాహరణ చెప్పవలసి వుంది. మాకు కూడా అవకాశం యివ్వండి.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:– అధ్యక్షా, మీరు మాకు టైము యిచ్చారు. మేము ఎవరినీ అనడం లేదు. రాజకుమారిగారు వారు స్త్రీలు కనుక స్త్రీలపైన జరిగిన అవమా నానికి మీరు కూడా స్పందించండి అన్నాము. అంతే.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:– అధ్యక్షా, మాకు కూడా మాట్లాడే అవకాశం యివ్వండి. ఆయన అల్లరుల మీద మాట్లాడుతున్నారు – ఇంప్లిమెంటేషను మీద మాట్లాడటంలేదు. ఆయన తెలుగులోనే చెపుతున్నారు. నాకు అర్థం అవుతున్నది. అల్లరులు ఎలా, ఏ విధంగా జరిగిందీ ఎంత హృదయ విదారకంగా జరిగిందీ వర్ణిస్తున్నారు. కాబట్టి మేము కూడా వివరణ యివ్వవలసిన అవసరం వుంది. యివి ప్రజాస్వామ్యంలో ఎప్పటి నుంచి ప్రారంభమైందీ, టి.డి.పి. వచ్చాక మొదలైందా? ఎట్లా? ఎప్పుడు వచ్చింది, ప్రజాస్వామ్యం పేరుతో వెన్నుపోటు పేరుతో మొదలైనాయా, ఎలా మొదలైనాయన్న వాటి గూర్చి మనం కూడా వినిపించాలి. నాకు.....

మిస్టర్ స్పీకర్:– మీరు యింప్లిమెంటేషను మీద మాట్లాడండి. తప్పకూడదు.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:– నేను రెలివెంటుగానే మాట్లాడుతున్నాను. సూర్యాపేట, ఖమ్మంలో ఉపేక్షించిన నేరాలు చాలా వున్నాయి. అది సాదృశ్యంగా నేను చూశాను కనుక వర్ణిస్తున్నాను. వారు స్త్రీగా స్పందించవచ్చు. యదార్థ విషయం నేను తెలుగులోనే అంటున్నాను. వారిని తిట్టడం లేదు.

మిస్టర్ స్పీకర్:– నాకు తెలుగు రాదు అది యిబ్బంది.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:– ముఖ్యంగా యింప్లిమెంటేషన్ నిషేధించినటువంటి విషయాలు జాప్యానికి గల కారణాలు కూడా ప్రభుత్వం వారు చెప్పాలి. అది చేర్చకపోతే

ఈ సమస్యకు న్యాయం జరుగదు. అసలు యిలా స్వేచ్ఛగా చెప్పనివ్వండి. లేకపోతే దీని వెనకాల ఒక రహస్యం ఏదో వుందనీ, స్వార్థం వున్నదనీ, ఏదో రాజకీయ లబ్ధి వుందనీ అనుకోడానికి తావు యివ్వకూడదు. అందుకే నేను యీ విషయాలు మీకు చెప్పబోతుంటే నాకిచ్చిన సమయాన్ని వినియోగించుకోకుండా మధ్యలో అడ్డువస్తూ ఫాక్ట్స్ చెప్పనీయడం లేదు. యిది న్యాయమా? యిక ఈ విషయంలో సరైన యాక్షను తీసుకోవడం అవసరం. సభ్య సమాజం హర్షించేట్లు, సంస్కృతిని కాపాడేలా మీరు మా అందరం నిలబడతామని చెపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, వివరణకు సంబంధించిన మాటలను మాట్లాడు తాను. మీరు పేర్కొన్న విషయాలంటే, ప్రభుత్వం పేర్కొన్న అంశాలను మాత్రమే ముట్టుకో రాదంటే అది సాధ్యం కాదు. అలా అని చెపుతూ, మీరు యిచ్చిన వివరణలో కాంగ్రెసు వారు పాల్గొన్న, ప్రత్యేకించి బి.జె.పి., టి.డి.పి., సి.పి.ఎం., సి.పి.ఐ. వాళ్ళ ప్రతి పక్షాల యొక్క సభ్యుల యిళ్లను ధ్వంసం చేశారు అన్నది మీరు రాసిన ఫైండింగులో వుంది. యిది కేవలం రాజకీయ కక్షల కారణంగా జరిగినటువంటి సంఘటన అని స్పష్టంగా వివరంగా దీంట్లో పేర్కొన్నారు. దీనిలో ఎన్.టి.ఆర్. ఎస్టేట్‌లో దహనకాండ ఆస్తుల నష్టం వంటి తీవ్ర సంఘటనలు జరిగాయి. అలా చాలా స్పష్టంగా పేర్కొనబడింది. అయితే ఈ వివరణలో గౌరవనీయులైన ఈ శాసనసభ్యులకు సంబంధించిన యిద్దరు శాసనసభ్యులు పాల్గొన్నట్లుగా దీనిలో వ్రాయబడింది. ఏ ఆధారం లేనటువంటి సాక్ష్యాలు వున్నట్లు పోలీసు కమీషనరుగారు యిచ్చిన వివరణలో సరిగా లేదనీ చెప్పారు. దీనిలో చాలా స్పష్టంగా కమీషను పేర్కొంది. రాజకీయ దురుద్దేశ్యంతో చేసినదని భావించి పోలీసు కమీషనర్ యిచ్చిన సాక్ష్యాన్ని విచారణ సంఘం అంగీకరించలేదని చెప్పారు. అది తేటతెల్లంగా వివ రించారు. అందువల్ల నేను ముఖ్యమంత్రి చెప్పినట్లు నేను మీ భావంతో ఏకీభవిస్తాను. వి.ఐ.సి.లో నేను ఒప్పుకున్న మాట వాస్తవం. ఈ యింప్లిమెంటేషన్‌కు సంబంధించిన భాగం మాట్లాడుతానని అన్నాను కానీ మీరు ఆ మొత్తం వివరణ యివ్వనందువల్ల మాకు అనుమానం రావడం సహజం. ఏ రాజకీయవేత్తయినా అతి సామాన్యుడైనా యిది స్పష్టంగా గుర్తిస్తాడు. ఆ రిపోర్టు దాచిపెట్టవలసిన అవసరం లేదు. చాలా న్యాయమైందీ, సహేతుక మైనదని చెప్పారు. నేను తమతో చెపుతున్నాను. దీనిలో వివరాలను, యింకా కొన్ని అంశాలను 1, 2 చెపుతాను. నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాలలో శాంతి భద్రతలను కాపాడే విధి నిర్వహణను ఉపేక్షించినందుకు కూడా పోలీసులు దోషులే. పోలీసులు కొంత మందిని అరెస్టు చేసి నిందితులపై కేసులు దాఖలు చేసినప్పటికీ చాలా ప్రదేశాల్లో నింది తులను అదుపు చేయకుండా స్వేచ్ఛగా వదలి వేశారు. ఇది చాలా స్పష్టంగా అక్కడ రాశారు. ఇంప్లిమెంట్ చేయాలి. అందుకు మీరు చర్య తీసుకుంటారా? అలా చేయండని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అంతేకాకుండా ముఖ్యంగా నల్గొండ జిల్లాలో అదనపు ఎస్.పి. యిచ్చిన రిపోర్టు, అడిషనల్ కమీషనర్ యిచ్చిన రిపోర్టు, శ్రీ శివశంకర్ గారిచ్చిన రిపోర్టు వుంటే చాలా స్పష్టంగా అర్థం అయ్యేది. యిది నిస్సందేహంగా అందరూ ?నదగిన విషయమనీ, యిద్దరు శాసనసభ్యులు ఈ సంఘటనలో పాల్గొన్నట్లు ఒక

ఆధారమనీ నేను తమకు చదివి వినిపిస్తున్నాను. ఇటీవల డిసెంబరు, 5వ తేదీన అన్సారీ 4.40 కమీషన్ రిపోర్టును తారుమారు చేసిన నేదురుమల్లి అనే శీర్షికలో పత్రికల్లో వార్తలు సాం. వచ్చినాయి. గౌరవనీయులైన శాసనసభ్యులు ముఖేష్‌గారు, సుధీర్ కుమార్‌గారు చెప్పి నటువంటి పత్రికా విలేఖరుల సమావేశంలో వారుఅన్న మాటలు తమకు చదివి వినిపిస్తా. శ్రీ రాజీవ్‌గాంధీ హత్య జరిగిన తరువాత శ్రీ ఎన్.టి. రామారావు కుటుంబ సభ్యులకు చెందిన థియేటర్లను కాంగ్రెస్ కార్యకర్తలు ధ్వంసం చేస్తున్నారని తెలియగానే వారిని శాంత పరిచేందుకు తాము అక్కడకు వెళ్ళాము. అయితే అక్కడ ఉన్న వారు తమకు తెలియదు అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ వారి మీద నెట్టి వేసేందుకోసం తెలుగు దేశం పార్టీ వారు కొంత మంది చేత ధ్వంసం చేసి ఉంటారని అనుమానాన్ని వ్యక్తం చేశారు. నేను అనడం, స్పష్టంగా ఆ సందర్భంలో అక్కడ ఉన్నట్లు చెబుతూ ఉంటే, లేరని చెప్పేటటువంటి పద్ధతుల్లో బ్రెండింగు ఇచ్చేటటువంటి కమీషనర్ యొక్క వైఖరి ఏమిటి అని చెప్పి నేను మనవిచేస్తున్నాను. స్పష్టంగా వారు ప్రత్యక్షంగా పాల్గొన్నట్లుగా ఉన్నప్పుడు కేసు నమోదు చేసి, ఇక్కడ లేరని చెప్పి దీనిలో పాక్షికంగా వ్యవహరించారు అని చెప్పిన తరువాత ఇక్కడ యాక్షన్ తీసుకొనడం ఎవరి మీద చిన్న చిన్న పోలీసు ఆఫీసర్లు, పెద్ద వాళ్ళు తప్పించుకొన్నా ఫర్వాలేదు. పెద్ద వాళ్ళను మీరు కాపాడదలుకొన్నారనే మాట రాజకీయంగా నాకు అనుమానం రావడానికి ఆస్కారం కల్గింది. ఇప్పటికైనా మీరు రెండో రిపోర్టు బయట పెట్టండి వాల్యూమ్ 2 మీరు బయట పెట్టలేదు. సభకు సమర్పించే దానికి కారణం ఏమిటో మాకు అర్థం కావడం లేదు. అందువల్ల రాజకీయ కక్షలతోనే ఈ దాడులు జరిగినాయి. పైగా మేము యాక్షన్ తీసుకొంటున్నామనే పేరుతో ఒక్క కలం పోటుతోనే కేసులు రద్దు చేశారు. అనేక వాటిల్లో కేసులు పెట్టలేదు. పోలీసులు చెబుతున్నా రెండో వైపు మేము యాక్షన్ తీసుకొంటున్నామని చెబుతూ అనేక కేసులు ఉపసంహరించుకొన్నారు. కాబట్టి మీకు నిజాయితీ ఉందా? చిత్తశుద్ధి ఉందా అని ప్రభుత్వాన్ని నేను అడుగుతున్నాను. కేసులు ఏమి చేశారు వాటికి ఏమి చెబుతున్నారు చాలా స్పష్టంగా చెప్పాలి అని నేను మనవిచేస్తున్నాను. ఇప్పటికైనా ప్రభుత్వం రెండు రిపోర్టులు పెట్టాలి. దానితోబాటు పెట్టిన కేసులు అన్నిటిని కూడా ఎత్తివేయకూడదు. కనుక ఇందుకు బాధ్యులైనటువంటి ఇద్దరు శాసనసభ్యులను తప్పించడానికి బాధ్యులైనటువంటి పోలీసు కమీషనర్ మీద చర్య తీసుకోవాలని చెప్పి, అవసరం ఉంది అని చెప్పి, మేము చర్య తీసుకొంటామని ఒక కలంపోటుతో అనేకమంది కేసులు ఎత్తివేసినట్లు మీ వైఖరి సందేహించాల్సి వస్తుంది. నేర మనస్తత్వాన్ని మీరు ప్రేరేపిస్తున్నారు అనేక కేసుల్లో రాజకీయ కక్షలతో ప్రత్యర్థుల మీద, మీరు వాళ్ళు చేసినటువంటి పాపాలను కాపాడడానికి కోసం మీరు కేసులు ఎత్తివేసే వైఖరి, ఈ హస్తం నెత్తిన భస్మం చేసే పద్ధతులు పెడుతుంది. మీ రాజకీయ ముఠా కక్షలలో ఒక వర్గంమీద మరొక వర్గం ఆ చేయి పెడుతుంది. అది మాత్రం గమనంలో ఉంచుకోండి. నేర మనస్తత్వాన్ని మీరు ప్రేరే పిస్తున్నారు. నేరం చేసినవాడు ఎవరైనా సరే ఖచ్చితంగా శిక్ష పడవలసిందే. ఆ కేసులు రద్దు చేయడానికి వీలులేదు. అందువల్ల వాళ్ళపైన చర్య తీసుకోవాలని చెప్పి తమ ద్వారా మనవిచేస్తున్నాను. శలవు తీసుకొంటున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, నేను మొత్తం వివరాలలోకి పోకుండా మీరు పదే పదే చెప్పినట్లు కేవలం ఏమి అమలు పరచాలి అనే అంశాలను ప్రస్తావిస్తాను. పేజీ 17లో తెలుగుదేశం పార్టీ, అదే విధంగా కమ్యూనిస్టు పార్టీ వాళ్ళకు చెందిన కార్య కర్తల మీద దౌర్జన్యం చేయడం, అంతే కాకుండా ఆస్తిపాస్తులు కూడా నష్టాలపాలు అవడం. ఇంతవరకు ఆస్తి నష్టాల గురించి ప్రభుత్వం కూడా చర్య తీసుకోలేదు. అన్సారీ కమీషన్ రిపోర్టు కోసం వేచి ఉండవచ్చు. వేచి ఉండవలసిన అవసరం లేదు. కోట్లాది రూపాయలు నష్టం అయినా ఇంతవరకు ఎలాంటి రిలీఫ్ కార్యక్రమాలు వాళ్ళకు ఇవ్వలేదు. పేజీ 17లో ఒక సంఘటన మాత్రమే, కొన్ని లక్షల రూపాయలు వాళ్ళ ఇళ్ళు అవి తగల పడిపోయినా, వాడు సర్వనాశనం అయిపోయినా, ఈ ప్రభుత్వం కాని, చట్టం కాని, మనం కాని ఆయనకు ఒక్క నయాపైసా అయినా సహాయం చేయని దుస్థితి ఉన్నది. అది మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. వాళ్ళు అందరూ కూడా అనుకొంటున్నారు. ఇవాళ చర్చ వస్తుంది అంటే మాకు ప్రభుత్వం రిహాబిలిటేట్ చేస్తుంది అనిఆశతో ఉన్నారు. కాబట్టి మీరుఅయినా కనికరించాలని నేను మనవిచేస్తున్నాను. పేజీ 17లో శ్రీ కె. పుల్లారెడ్డి, తాడిపత్రి నివాసం, అనంతపురం జిల్లాలో జరిగిన సంఘటన. 'కొంతమంది కాంగ్రెసు కార్యకర్తలు అతనికి ఉన్నటువంటి టింబర్ డిపో....... ఎందుకంటే కేసు ఇంత వరకు ఫైలు చేయలేదు. తాడిపత్రిలో అతనికి ఒక సా మిల్లు ఉన్నది. ఆ సా మిల్లును తగల పెట్టినారు. ఆయన లైవ్‌లీహుడ్ జరిగేది. ఈ సా మిల్లుకు 13,40,000 రూపాయలు నష్టం వాటిల్లింది. అన్సారీ కమీషన్ రిపోర్టు ఇవ్వడం జరిగింది. పేపర్లో ప్రకటనలు వచ్చినాయి. ఇది ఒప్పుకొన్నారు. తరువాత పోలీసు వారు కేసు రిజిస్టరు చేసినారు. ఎం.ఆర్.ఓ. నష్టాన్ని చూడడం జరిగింది. అయినప్పటికీ 13,40,000 రూపాయలు అతను రిహాబిలిటేటు చేసుకోడానికి ఎలాంటి సహాయము చేయలేదు. కాబట్టి దానిని అమలు చేయాలంటే ప్రభుత్వం వెంటనే స్పందించి అమలు చేయాలి. అంతకన్నా దౌర్భాగ్యమైనటు వంటి పరిస్థితి రాజకీయంగా రాజకీయ కక్షలతో ఏవిధంగా కేసు పోయిందో అంటే అతను మళ్ళా ఒక సా మిల్లు పెట్టుకొందామని అనుకొన్నాడు. అన్సారీ కమీషన్ ఎవిడెన్సు ఇచ్చిన తరువాత ఈ ప్రభుత్వం పోయి ఎంక్వైరీ చేయలేదు. ఒక్క నయాపైసా సహాయం చేయ లేదు, ఒక్క బ్యాంకుకు కూడా ఇంత వరకు ఇన్‌స్ట్రక్షన్సు ఇవ్వలేదు. అంత సీరియస్ ఇష్యూ ఆలోచించండి మీరు. అన్సారీ కమీషన్ రిపోర్టు వచ్చిన తరువాత కొంచెము ఏమైనా సహాయము వస్తుందని వారిని, వీరిని ప్రయత్నం చేసుకొని మళ్ళీ అక్కడ సా మిల్లు పెట్టుకోడానికి ఆయన అప్లై చేసుకొన్నాడు అక్కడ కమీషనరుకు. నేను అక్కడ లోకల్ అనంతపురం జిల్లాలో కాంగ్రెసు నాయకుల పేరు కూడా తీసుకోవడం లేదు. తీసుకో నవసరం లేదు. కొత్త సా మిల్లునకు నాకు పర్మిషన్ ఇవ్వండి అని అప్లికేషన్ పెట్టుకొంటే రట్ టు యాజ్ రిజెక్టెడ్ చేసినారు. నేను మునిసిపల్ శాఖా మంత్రి శ్రీ నరసింహారెడ్డిగారిని కలసినాను. ఆలోచించి వెంటనే పర్మిషన్ ఇవ్వాలని డైరెక్టు చేసినారు కమీషనర్‌కు. కొత్త సా మిల్లు అతని డబ్బుతో కట్టుకోడానికి, తరువాత 25–11–92లో ఇక్కడ డైరక్టర్ అఫ్ టౌన్ ప్లానింగ్ ఒక డైరెక్షన్ ఇచ్చినారు. మీరు ఎందుకు అతన్ని బాధపెడుతున్నారు. ఇంత వరకూ నష్టపోయి ఉన్నాడు. అన్సారీ కమీషన్ మీద ఎవిడెన్సు ఇవ్వడం జరిగింది. కనీసం

ఒక లైసెన్సు ఇస్తే ఒక సా మిల్లు ఓపెన్ చేసుకొంటాడు హైదరాబాదు నుంచి డైరక్షన్ పోతే మంత్రిగారు డైరక్షన్సు ఇస్తే that Commissioner is not agreeing. He is not implementing the orders. నేను మీకు ఆర్డర్సు పంపిస్తున్నాను. ఇంత దారుణమైనటువంటి పరిస్థితి ఉంది. కీర్తిశేషులు రాజీవ్‌గాంధీగారు చనిపోయిన తరువాత జరిగినటువంటి సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అందులో ఒక సంఘటన ఇటువంటి దుర్భలమైన పరిస్థితి ఉంది. ఇకపోతే నేను నిన్న పేపర్లో చూశినాను. శ్రీ ఎన్.టి. రామా రావు దిష్టిబొమ్మను తగులపెట్టడం జరిగింది. ఎంత విచిత్ర పరిస్థితులో అని నేను మనవి చేస్తున్నాను. అన్సారీ కమీషన్ రిపోర్టును ప్రభుత్వం దానిని ఆమోదించింది. ఈనాడు ఇద్దరు గౌరవ శాసనసభ్యుల మీద కేసు పెట్టవలసిన పరిస్థితి రిపోర్టును అమలు పరిస్తే, ఈనాడు కేసులు పెట్టాల్సిన పరిస్థితులు ఉన్నాయి. కాని కాంగ్రెసు పార్టీకి చెందినటు వంటి పెద్దలు శ్రీ ఎన్.టి. రామారావుగారి దిష్టి బొమ్మను తగులపెట్టడం ఔచిత్యం ఏమిటి మీరు ఆలోచించాలని మీ దృష్టికి నేను తీసుకొని వస్తున్నాను. పాపం, అన్సారీ గారు లేరు, 4.50 చనిపోయి ఎక్కడ వున్నారో గాని యీనాడు ఎన్.టి.ఆర్. గారి బొమ్మను తగులబెట్టారు. సాం. ఈ అన్సారీ కమీషను రిపోర్టు మీద ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకోబోతుందో మాకు అర్థం అవుతుంది. ఈ మెమోరాండంలో వున్న ఒకే ఒక అంశం చూస్తే... ఇది రిపోర్టులో పార్టుగా వుంది, ఎడిషన్ తప్ప మరొకటి కాదు. ఈ రెండు వన్ అండ్ ది సేమ్. ఈనాడు ఎన్.టి. రామారావు గారికి చెందిన రెండు థియేటర్సు కాల్చబడినవి - అందులో వున్న హోటల్‌తో సహా. ఈ ఎంటైర్ రిపోర్టులో, మెమొరాండంలో క్రైం నెంబరు మెన్షన్ చేయలేదు. క్రైం నెంబరు మెన్షన్ చేయకుండా కమీషనరు భాస్కరరావు, శివశంకర్ రిపోర్టును కన్సీల్ చేశాడు, తొక్కి పెట్టాడు. దానివల్ల పాపం, అన్సారీ గారు... అసలు యిన్ని కోట్ల రూపాయల ఆస్తులు ధ్వంసం అయితే యీ అన్సారీ కమీషనరు రిపోర్టులో యీ ఆస్తుల గురించి ఏమి చెప్పబడింది? ఇంత మంది పోలీసులు ముందు వున్నారు, కొంత మోబ్ వచ్చింది. అందులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యాంటి సోషల్ ఎలిమెంటుసు వున్నారని, నాకు చాలా బాధ అనిపిస్తున్నది. నా తోటి శాసనసభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు They should not mingle with unsocial elements. I desire that they must be separated atleast at this stage. ప్రతిసారి ఏ రిపోర్టులో చూచినా కాంగ్రెస్ కార్యకర్తలు అండ్ అన్ సోషల్ ఎలిమెంట్స్ అంటే - ఇందులో అన్‌సోషల్ ఎలిమెంటుసు ఎవరు? కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎవరు? చేసిన వారు ఎవరు? దీనిని అమలు చేయాలంటే In the interest of the Congress Party, they are not supposed to mingle with unsocial elements. Everywhere it has been mentioned, even by the Commissioner. దీనిని అమలు చేయాలి. Who are the Congress Workers and who are the unsocial elements అనేది మీ యింప్లిమెంటేషను రిపోర్టులో చేర్చకపోతే కాంగ్రెస్ పార్టీకే నష్టం వస్తుందని తమ ద్వారా మనవిచేస్తున్నాను. ఇందులో చాలా స్పష్టంగా చెప్పబడింది - భాస్కరరావుగారు యిచ్చిన ఎఫిడవిట్‌లో Sri P. Sudhir Kumar and Sri Mukesh, M.L.As of Congress were involved in

some of the incidents on the basis of F.I.R. in Cr.No. 67/91. అంతేగాకుండా మరికొన్ని నేరాలలో కూడా వున్నారని కమీషనరు, భాస్కరరావు ఎఫిడవిట్ యిచ్చారు. అట్లా యిచ్చినప్పుడు నేను స్పీకరు గారిని అడుగుతున్నాను. నా తోటి సోదరులు It is your duty also to announce క్రైంలో అరెస్టు అయినారని. పేజీ నెంబరు 8 – రిపోర్టులో, because this is reproduced in the memorandum of action taken, they are not untouchables. దీనిలో Besides this crime - నాంపల్లి క్రైమ్‌తో పాటు మరికొన్ని కేసులు వున్నవని స్పష్టంగా చెప్పడం జరిగింది. శాసన సభలో చర్చకు వస్తున్నప్పుడు యీనాడు ప్రజలందరు కోరేది ఒకటే మీ నుండి – మీరు ప్రభుత్వానికి, హోం మినిస్టరుగారికి ఒక డైరక్షను యిచ్చి, కమీషనరు గారి ఎఫిడవిట్ ప్రకారము నాంపల్లి క్రైమ్‌తోపాటు మిగతా క్రైమ్స్ చెప్పవలసిన అవసరం వుంది. తమరు డైరక్షను యివ్వవలసిన అవసరం వుంది కదా. అంతే కాకుండా రామకృష్ణ థియేటరు, అహ్వనం హోటల్‌కు సంబంధించి ఖచ్చితముగా యీ యిద్దరి మీద ఎఫ్.ఐ.ఆర్. రిజిస్టరు అయి వుండవలెననే ఆలోచనతో కూడా చెప్పడం జరిగింది. ఎందుకు కమీషను చెప్పలేకపోయింది అంటే కమీషనరు, శివశంకర్ రిపోర్టును తొక్కి పెట్టారు. They could not get these two names. కాబట్టి కమీషనరు యీజ్ నెంబరు 1 కల్‌ప్రిట్. మిగతా పోలీసు ఆఫీసర్సును మీరు సస్పెండు చేశారు. సస్పెండు చేయకూడదు. They must be reinstated first. ఒకవేళ కమీషనరు సస్పెండు అయితే దాని ప్రకారము మిగతా వారు సస్పెండు కావాలి. కాబట్టి వారు సస్పెండు కావలసిన అవసరం లేదు. చాలా క్లియర్ ఎవిడెన్సు వుంది. ఆయన ఎఫిడవిట్‌లో చెప్పారు. They are involved besides this Nampally case in some other cases also. రాజకీయ జీవితములో లా అండ్ ఆర్డరు అనేది మెస్సూరా రెడ్డిగారు సాధారణ ప్రజలలో ఉద్భవించిన శాంతి భద్రతల సమస్యను పరిష్కరించడానికి వున్నారా? లేకపోతే కాంగ్రెస్ పార్టీ సృష్టించిన శాంతిభద్రతలను మాత్రమే చూడడానికి వున్నారా అనేది చెప్పవలసిన అవసరం వుంది. రాజకీయంగా ఎప్పుడైతే యిద్దరు శాసనసభ్యులపైన మీ ప్రభుత్వం, కేబినెట్ నిర్ణయం చేసిందో, They are accused of certain crimes pursuant to a Commission of Inquiry కమీషను ఆఫ్ ఎంక్వయిరీ రిపోర్టు తరువాత, కేబినెట్ నిర్ణయం చేసుకున్న తరువాత మీ పార్టీలో వారిని వుంచడంలో వున్న ఔచిత్యం ఏమిటి? It amounts that you want to allow the anti-social elements to mix with Congress Workers. యిదేనా పద్ధతి? ఒక్కమాట మీద ఆర్.ఎస్.ఎస్.కు మేము స్వంతం అంటే నాలుగు ప్రభుత్వాలను కూల్చుకున్నాము. You take our example. శ్రీమతి ఇందిరాగాంధీగారి మరణం తరువాత నాలుగు వేల మంది సిక్కులను ఊచకోత కోస్తే యింతవరకు ఏ నిర్ణయం తీసుకోలేకపోతిరి. రాజీవ్‌గాంధీగారి హత్య తరువాత కూడ ఎటువంటి పద్ధతులు జరిగాయి? మీరు ఏ సాంప్రదాయాన్ని మీరు ముందుకు తీసుకుపోతున్నారని అడుగుతున్నాను. ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది

కాబట్టి దయచేసి వెంటనే ఆ గౌరవ శాసనసభ్యులను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండు చేసి వారికి స్థానచలనం కల్పించి భాస్కరరావుగారిని వెంటనే సస్పెండు చేయించి ఆ యిద్దరి మీద కేసు పెట్టితే ప్రభుత్వం యొక్క నిజాయితీనే కాదు, ప్రజాస్వామ్యాన్ని కూడ పరిరక్షించిన వారు అవుతారు. లేకపోతే మిమ్ములను ఆంధ్రప్రదేశ్ ప్రజలు క్షమించరు. ఆ రాష్ట్రాన్ని పరిపాలించే నైతిక హక్కును యీ ప్రభుత్వం కోల్పోయిందని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్షా, దేశములో దిన దినము చట్టం పట్ల గౌరవం చాలా తగ్గిపోతున్నది. ఈ గౌరవం తగ్గడం వల్ల, దౌర్జన్యం అనండి లేకపోతే మర్డర్స్ అనండి, మానభంగాలు అనండి, దొంగతనాలు అనండి, యివి అన్నీ రోజు రోజుకు పెరిగి పోతున్నాయి. ఈ నేరాలు చేయడానికి ఎవరికి భయం లేకుండా పోతున్నది. అంతే కాకుండా ప్రభుత్వం పట్ల ప్రజలకు విశ్వాసం సన్నగిల్లిపోతున్నది రోజు రోజుకు. ముఖ్యంగా అధికారములో వున్నవారు దీనిని గమనించవలసిన అవసరం ఎంతైనా వుంది అని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. మనందరికి తెలుసు, రాజీవ్‌గాంధీగారి హత్యానంతరం జరిగినటువంటి దౌర్జన్యం గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. అది కాంగ్రెస్ వారికి తెలుసు, మాకు తెలుసు, అన్ని పార్టీలకు తెలుసు. హైదరాబాదులో వుండే సామాన్య జనానికి తెలుసు. ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఎన్.టి. రామారావుగారి థియేటర్సు మీద గాని హోటల్‌పైన గాని జరిగిన దౌర్జన్యం గురించి చాలా మంది గౌరవ సభ్యులు చెప్పారు. అందరికి తెలిసిన విషయమే. కాని యింత పెద్ద పెద్ద సంఘటనలు జరిగితే ప్రభుత్వం ముందుకు వచ్చి కనీసం దౌర్జన్యకాండ జరిపిన వారిని గుర్తించి శిక్షించే అధికారము ప్రభుత్వం చేతిలో వుంది. కాని శిక్షించడం అటుపోయి కనీసం కోర్టులో నిలబెట్టడానికి కూడ పూనుకోకపోతే ప్రజలకు యీ ప్రభుత్వం మీద, యీ చట్టాల మీద విశ్వాసం ఏ విధంగా వుంటుందని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ప్రభుత్వం చిత్తశుద్ధితో దౌర్జన్యం చేసిన వారిని శిక్షించడానికి ముందుకు రాకపోతే ఆ ప్రభుత్వం ఎక్కువ కాలం కొనసాగడం చాలా కష్టంగా వుంటుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం గమనించవలసిన అవసరం వుంటుంది. ఎంతసేపు దౌర్జన్యం చేసిన వారిని సపోర్టు చేయడం, సహకరించడం, బలపరచడం ఎంత చెడ్డ పని? ఎవరు యీ పని చేశారు, ఎన్.టి.ఆర్. థియేటర్స్ ఎవరు కాల్చారు, యితర పార్టీల ఆస్తిపాస్తులకు ఎవరు నష్టం కల్పించాలరనే విషయాలను తెలుసుకొని నేరస్తులను గుర్తించి వారి మీద చర్య తీసుకుంటారనే వుద్దేశముతో అన్సారీ కమీషనును ఏర్పాటు చేశారు. చాలా బాగుంది. కానీ ఆ అన్సారీ కమీషను యిచ్చిన రిపోర్టు పైన తీసుకున్న చర్య ఏమిటి? ఈ రిపోర్టు చదివితేనే దానిని చదువవద్దు అంటున్నారు. ఈ రిపోర్టులో ఎక్కడ త్రిప్పి చూసినా కూడా ముఖ్యులైనవారు 5.00 నేరంచేసినట్లుగా విశదీకరించబడింది. ఇంతకు ముందు పోలీసు డిపార్టుమెంటులో ఉన్నటు సాం. వంటి అడిషనల్ కమీషనరుగారి రిపోర్టులో విశదీకరించి చెప్పినట్లుగా ఆ రిపోర్టును ఆధారంచేసుకొని ఈ కమీషను కూడా తమ రిపోర్టులో చెప్పింది ఏమిటంటే – రాజకీయాలలో అతి ముఖ్యులైనవారు చాలా ముఖ్యమైన పాత్ర వహించి ఈ దౌర్జన్యకాండలో పాల్గొన్నారని, వారిమీద పోలీసువారు, ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకోలేదని, పోలీసువారు

సక్రమమైన విధినిర్వహణలో పూర్తిగా విఫలమైనారని ఎన్నో అంశాలు ఉన్నాయి. చాలా మంది ఇదివరకే చదివి మీకు చెప్పారు. మళ్ళీ మీకు చెప్పవలసిన అవసరం లేదు. ఈ రిపోర్టులో చెప్పిన తరువాత కూడా ఈ రోజుకు అయినా కాని వీరందరిపైన యాక్షను తీసుకొనడానికి పూనుకోకపోతే ఎలాగ? ఈ రిపోర్టు అందిన తరువాత అయినా కాని ఎవరైతే నేరస్థులు ఉన్నారో, ఈ రిపోర్టులో ఎవరు నేరస్థులని ఖచ్చితంగా విశదీకరించి చెప్పారో వారిమీద మీరు యాక్షను తీసుకోకపోతే ఎట్లాగ? సబ్ ఇన్‌స్పెక్టరు, సర్కిల్ ఇన్‌స్పెక్టరు – వీరందరినీ సస్పెండు చేశారు. ఎప్పటికీ మనం చిన్నవారిని బాధించడమే కాని నిజంగా ఎవరైతే బాధ్యులైన వ్యక్తులు ఉన్నారో వారిని మనం పట్టించుకోవడం లేదు. పోలీసు కమీషనరు గారి గురించి కూడా ఇందులో క్రిటిసిజం ఉంది. వారు కూడా విధి నిర్వహణలో పూర్తిగా విఫలం అయినట్లు చెప్పారు. అటువంటప్పుడు వీరందరిపైన యాక్షను తీసుకోమని అదే పోలీసు కమీషనరుగారికి మళ్ళీ చెప్పడంలో అర్థం ఏమి ఉంది? ఆ విధంగా కాకుండా డి.జి.పి. గారికి ఈ రిపోర్టులో ఎవరెవరైతే నేరస్థులు ఉన్నారో, ఎవరెవరి పైన నేరం చెప్పబడిందో వారిమీద యాక్షను తీసుకొనడానికి అధికారం ఇవ్వాలి. ఈ రిపోర్టులో ఎవరెవరైతే నేరస్థులు అని చెప్పారో – వారు శాసనసభ్యులే కాని ఇతరత్రా కాని ఎంత పెద్ద మనుషులు అయినా – పోలీసువారు కాని కమీషనరు కాని – ఎవరైనా కాని అందరిపైనా చర్య తీసుకోవలసిన అవసరం, అగత్యం ఎంతైనా ఉంది. ఈ చర్య తీసుకొనడానికి పోలీసు కమీషనరు కాకుండా డి.జి.పి.కి రిఫర్ చేస్తే న్యాయం జరుగు తుంది. కనుక అలాగ రిఫర్ చేయాలని కోరుతున్నాను. అందరిపైన యాక్షను తీసుకోక పోతే ఈ ప్రభుత్వం పట్ల ప్రజల విశ్వాసం కోల్పోతారని మనవిచేస్తూ సెలవు తీసుకుంటు న్నాను.

శ్రీ ఎం. ఓంకార్:– అధ్యక్షా, ఈ సంఘటన జరిగి సుమారు ఒకటిన్నర సంవత్స రాలు దాటింది. వాస్తవంగా ఈ ప్రభుత్వం కనుక చిత్తశుద్ధి కలిగి ఉంటే, రాజకీయంగా తన బాధ్యతలు నిర్వహించాలనే దానిలో ఆసక్తి కలిగి ఉంటే ఈ అన్సారీ కమీషను రిపోర్టు వచ్చే వరకు కూర్చోవలసిన అవసరం లేదు. ఈ సంఘటన జరిగిన సందర్భంలోనే సిటీలో ఉన్నటు వంటి అడిషనల్ పోలీసు కమీషనరుగారు అదేవిధంగా నల్గొండ జిల్లాలో ఉన్నటువంటి అడిషనల్ ఎస్.పి. గారు చాలా తీవ్రతరమైన రిపోర్టులు ఇచ్చారు. ఆ రిపోర్టులు ఆధారంగా ఈ ప్రభుత్వం వ్యవహరించి ఉంటే వాస్తవంగా ఈ ప్రభుత్వానికి నిజాయితీ ఉందని అర్థం చేసుకొనడానికి వీలుండేది. అందులో నేరస్థులు కేవలం కాంగ్రెస్ పార్టీకి చెందినటువంటివారు. వారు ప్రతిపక్షంలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ మీద ప్రధానంగా గురిపెట్టారు. అట్లాగే వార్కి మిత్రపక్షాలుగా ఉన్నటువంటి వారిమీద గురిపెట్టి నానా హంగామా చేసారు, నష్టాలు కలుగజేసారని స్పష్టం అవుతుంది. మాజీ ప్రధానమంత్రి హత్య చేయబడినందుకు ఎవరైనా బాధ పడ్డాము. కాంగ్రెస్ – ఐ పార్టీ అందరికన్నా ఎక్కువ బాధ పడుతుంది, అందులో సందేహం లేదు. కాని అదే సమయంలో తమ నాయకుడి హత్యకు వ్యతిరేకంగా ప్రజల యొక్క అభిప్రాయాలు సమీకరించుకొని అన్ని రాజకీయ పార్టీలను తమ వెనకాల తీసుకొని తెచ్చుకోవలసిన గురుతర రాజకీయ బాధ్యత

ఉండగా ఆ బాధ్యతను విస్మరించి కేవలం రాజకీయ కక్ష సాధించాలనే విధంగా కాంగ్రెస్–ఐ పార్టీలో కొంతమంది వ్యవహరించినందుకు నిజంగా ఆనాడున్నటువంటి కాంగ్రెస్ – ఐ నాయకత్వం, రాష్ట్ర ప్రభుత్వం సిగ్గుతో తల దించుకోవలసిన పని ఉంది. కాంగ్రెస్‌కు ద్రోహం చేసుకున్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలకు ద్రోహం చేసుకున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ – ఐ పార్టీ యొక్క రాజకీయాలను మలినం చేసుకున్నారు. ఈ బాధను ఏమైనా కాంగ్రెస్ పార్టీ వ్యక్తపరిచిందా? ఆ కాంగ్రెస్ వాదుల మీద ఏమైనా యాక్షను తీసుకున్నారా? తీసుకోలేదు. తీసుకోకపోగా చంకలు ఎగరవేసారు, సంతోషపడ్డారు అనేది ఈ సంవత్సరకాలంలో జరుగుతున్నటువంటి పరిణామాలనుబట్టి మనం చూస్తున్నాము. అంటే దీని అర్థం ఏమిటి? కాంగ్రెస్ – ఐ పార్టీ, దాని నాయకత్వంలో ఉన్నటువంటి ఈ రాష్ట్ర ప్రభుత్వం నేరస్థులను రాజకీయాలలోకి తీసుకొని వచ్చి రాజకీయాలలో నేర మనస్తత్వం కలిగినటువంటి వారిది పైచేయి అనే విధంగా చేస్తే మొత్తం పాలిటిక్సునే క్రిమినలైజ్ చేసి పరిపాలన క్రిమినల్సు చేతులలోకి వదిలిపెట్టే విధంగా వ్యవహరిస్తున్నదని స్పష్టం అవుతున్నది. ఆ తరువాత – ఈ నివేదిక వచ్చిన తరువాత తీసుకున్న చర్యలు చూస్తే అరకొరగా కేవలం కళ్ళనీళ్ళు తుడుపు మాత్రంగా ప్రజలకు మేము కొన్ని యాక్షన్సు తీసుకున్నాము అని నమ్మించడానికి తీసుకున్నటువంటి చర్యలు తప్పితే పోలీసు డిపార్టు మెంటు యొక్క విలువను కాపాడే చర్య అంటూ ఒక్కటి కూడా ఇందులోలేదు. వాస్తవం చెప్పాలంటే పోలీసులు – మేము పోలీసులమని చెప్పుకొనడానికి వీలులేనటువంటి అతిహీన మైన స్థితికి పోలీసు పాత్రను దిగజార్చడమనేది జరిగింది. ఈ విషయంలో కమీషనరుగారి బాధ్యతను తక్కువ అంచనా వేయడానికి వీలులేదు. పైగా పోలీసు కమీషనరును ప్రధాన మైన నిందితునిగా చేయవలసి వస్తుంది. డెర్లిక్షన్ ఆఫ్ డ్యూటీస్ క్రింద, నెగ్లిజెన్స్ క్రింద వస్తుంది. ఆయన నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించిన పాత్ర ఈ నేరస్థులపట్ల ఎబ్బెటార్ గానే ఉంటుంది కాని మరొక రకంగా ఉండడానికి వీలులేదు. అటువంటి పొరపాట్లు చేసినటు వంటి కమీషనరుమీద యాక్షను తీసుకోకుండా ఈ రోజున రాష్ట్ర ప్రభుత్వం ఊరకోవడ మనేది ఎవరూ సమ్మతించేది ఫర్దర్‌గా అన్సారీ కమీషను నివేదిక ఆధారంగా లేకపోతే అడిషనల్ కమీషనరు శివశంకర్ యొక్క రిపోర్టు ఆధారంగా యాక్షను తీసుకోవడమనేది ఆయనకే బాధ్యత అప్పగించడం అంటే దొంగకు తాళం అప్పగించినట్లు అవుతుంది. అందువల్ల నేను డిమాండు చేసేది ఏమిటంటే – మొదటిది, పోలీసు కమీషనరుమీద కఠిన మైన చర్య తీసుకోవాలి. అదేవిధంగా ఇద్దరు శాసనసభ్యులు ఎవరైతే ఉన్నారని స్పష్టంగా చెప్పారో వారి విషయంలో కాంగ్రెస్ – ఐ పార్టీ రాజకీయంగా తాను ఏమి చేయదలచు కుంటుందో అది చేయాలి. పరిపాలనారీత్యా క్రిమినల్ కేసులు పెట్టి వారిమీద కఠినమైన చర్యలు తీసుకోవలసి ఉంటుంది. అదేవిధంగా ఈ రిపోర్టులో సగం పెట్టి సగం దాచడం ఎవరికీ ఏమీ క్షేమం కాదు. అందువల్ల ఎడిషనల్ కమీషనరు యొక్క రిపోర్టును, అడిషనల్ ఎస్.పి. యొక్క రిపోర్టును సభకు అందించాలని మనవిచేస్తున్నాను. ఈ అన్సారీ కమీషను సెకండు వాల్యూం రిపోర్టుఅంతా కూడా ఇవ్వాలని కోరుతున్నాను. ఇప్పటికైనా రాజకీయ అవకాశవాదం, రాజకీయ లబ్ధికోసం నేరాలను ప్రోత్సహించకండి. నేరస్థులను చంకన పెట్టుకోకండి, ఆవిధంగా చేసి రాజకీయాలను నాశనం చేయకండి అని హెచ్చరిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

5.00 సాం. శ్రీ ఎం. నరసింహులు (ఆలేరు):– అధ్యక్షా, రాజీవ్‌గాంధీ గారి మరణానంతరం – రాజీవ్‌గాంధీగారు చనిపోయినారు అంటే ప్రజాస్వామ్యవాదులెవరైనా సరే బాధపడకుండా ఉండలేరు. ఆ సంఘటన విన్న తరువాత చాలా బాధ ఉంటుంది. ఆ రాత్రి జరిగిన సంఘటన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా కోట్ల రూపాయల ఆస్తులకు నష్టము జరిగించిన విధానము చూసినట్లయితే ప్రతిపక్షాలకు సంబంధించిన వారి ఆస్తులు ధ్వంసము చేయడములో వ్యక్తిగతముగా అంతకుముందు ఉన్నటువంటి వ్యక్తిగత కక్షల ఆధారంగా కంగ్రెసు పార్టీ వారు చేశారని నివేదికలో వ్రాయడం జరిగింది. సూర్యాపేటలో మామూలు లేడీ హోటల్ కూడా ఎంతో నష్టము చేసి ధ్వంసము చేసినటువంటి పరిస్థితి ఉంది. అన్ని పార్టీల వారి ఆస్తులను ధ్వంసము చేయడము జరిగింది. "... N. Jayaseela was running a hotel for supply of tea and tiffin. A crowd of 50 persons broke open the shutters of the hotel and damaged and set fire to the furniture of the hotel. మామూలుగా రోజు వ్యాపారం చేసుకుని బ్రతికేవారిని కూడా వదలకుండా ఆ రకంగా చేసినటువంటి పరిస్థితి ఉంది. ప్రతిపక్ష నాయకులు శ్రీ ఎన్.టి. రామారావుగారి రెండు థియేటర్లను ధ్వంసము చేయడం జరిగింది. ఎప్పుడూ కూడా ఒక పార్టీ అధికారములోనికి వస్తుంది. మరొక పార్టీ ప్రతిపక్షంలో ఉంటుంది. ప్రజాస్వామ్యంగా పరిణామాలు వస్తూ ఉంటాయి. రాజకీయంగా థియేటర్లు కావు అవి. స్టూడెంట్‌గా ఉన్నప్పుడు నేను ఆ థియేటర్లకు పోయి సినిమాలు చూస్తూ ఉండేవాడిని. ఆ సినిమాహాల్సు చాలా సుందరంగా ఉండేవి. నేను ఒక వ్యక్తిగా బాధ్యత కలిగిన శాసనసభ్యుడిగా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఎన్.టి. రామారావుగారు రంగులు పూసుకుని సినిమాలు నటించారు. ఏమి చేసినా ఆస్తులు కూడకట్టుకుని తరువాత వారు రాజకీయాల్లోకి వచ్చారు. రాజీవ్‌గాంధీగారు చనిపోతే ఈ విధముగా జరగాలని లేదు. కాంగ్రెసు వారు దీనిని తీసుకుని ప్రజల్లోకి పోయి ప్రజలను ఆకట్టుకొని ఉంటే బాగుండేది. వ్యక్తుల మీద పోవడం మంచిది కాదు. నేను ఇండిపెండెంట్ సభ్యుణ్ని. ఇట్లాంటివి జరిగినాయని చెబితే – నా పరిస్థితి ఏమిటి – ఇట్లాంటిది నాకు జరిగితే సర్వనాశనమయ్యే పరిస్థితి. న్యాయమైన విధానం కాదు యిది. ఎవరు ఏమి చేసినా యిది సరియైన విధానం కాదు.

(ఇంటరప్షన్స్)

నేను మనిషికి గౌరవం తెచ్చే విధంగా చెబుతున్నాను, కాని ఎవరిని ఏమీ అనడం లేదు. ఎవరికి హాని జరగాలని కోరడం లేదు. ముఖ్యమంత్రిగారు అన్సారీ కమీషను రిపోర్టు పెట్టారు. ఏక్షను తీసుకుంటే బాగుంటుంది. ఏమాత్రము జాప్యము చేయకూడదు. దీనికి ఎవరు బాధ్యులు అని ఈనాడు అందులో వ్రాయడం అనేది సమస్య కాదు –. ఎవరు బాధ్యులు అని అంటే – శ్రీ ముఖేష్, శ్రీ సుధీర్ కుమార్‌లని వచ్చింది. నేను యిక్కడ వారిని మూడు సంవత్సరముల నుంచి చూస్తున్నాను. వారు నాకు దగ్గర వారు. నాకు స్నేహితులు. శ్రీ ఎన్.టి. రామారావుగారికి నష్టము జరిగి ఉంటే వారికి వీరు సారీ అని చెబితే సరిపోతుంది. వారికి సమాజములో గౌరవము పెరుగుతుంది. అందులో తప్పు ఏమీ

లేదు. రిపోర్టులో ఉన్న పరిస్థితులను బట్టి యాక్షను తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఏ. రాంబాబు:– రాజీవ్‌గాంధీ హత్యానంతరం భారతదేశంలోనూ, రాష్ట్రంలోనూ అప్పట్లో చెలరేగిన హింసాకాండలపై అప్పటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్ధనరెడ్డిగారు కాంగ్రెసు పార్టీకి చెందిన వారు అన్సారీ కమీషను వేయడం జరిగింది. రాజీవ్‌గాంధీగారి హత్య దరిమిలా జరిగినటువంటి హింసాకాండపై ప్రతిపక్ష నాయకులు తెలుగుదేశం పార్టీకి చెందిన వారు చాలా ఆరోపణలు చేయడం జరిగింది. అంతేకాదు తెలుగుదేశం పార్టీ అధినేత, ప్రతిపక్ష నాయకులు శ్రీ ఎన్.టి. రామారావు టాంకుబండు మీద ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్నారు. వారు అక్కడ కూర్చున్న సందర్భంలో కాంగ్రెసు నాయకుల మీద ముఖ్యముగా జిల్లాల వారీగా పేర్లు చెప్పి – ముఖ్యంగా సిటీకి సంబంధించి శ్రీ సుధీర్ గారు చెప్పడం జరిగింది. అట్లాగే గుంటూరు జిల్లాకు సంబంధించి మాజీ ఎం.ఎల్.ఏ. శ్రీ నట్టువం కృష్ణగారి పేరు చెప్పడం జరిగింది. అట్లాగే నల్లగొండ జిల్లాకు సంబంధించి శ్రీ దామోదర రెడ్డిగారు పేరు చెప్పారు. ఈవిధముగా ఈ కాంగ్రెసు నాయకులు పేర్లు చెప్పి వీరు అందరూ కూడా నాయకత్వం వహించారు అని చెప్పారు.

(ఇంటరప్షన్స్)

---

శ్రీ ఎన్.టి. రామారావుగారు పత్రికల వారితో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెసు నాయకులు ఆస్తులు ధ్వంసము చేసినారని పత్రికల వారితో రామారావుగారు చెప్పారు. ఆనాటి పత్రికలలో వచ్చినవి. కాంగ్రెసు మాజీ ఎం.ఎల్.ఏ. మాచర్ల, తెలుగుదేశం ఎం.ఎల్.ఏ. శివరామకృష్ణ ప్రసాద్‌గారి యిల్లు, సుందర రామిరెడ్డిగారి యిల్లు ధ్వంసము చేసినారని, మిర్యాలగూడాలో విజయసింహారెడ్డిగారి యిల్లు, సూర్యాపేటలో ఆర్. దామోదరరెడ్డిగారు – కన్నారెడ్డిగారు వీరు నాయకత్వం వహించి ధ్వంసము సృష్టించారన్నారు. రాష్ట్రములో ఉన్నటువంటి కాంగ్రెసు నాయకుల జాబితా చెప్పి – వీరే నాయకత్వము వహించి ప్రీ ప్లాన్డ్‌గా ధ్వంసము చేశారని పత్రికల వారితో రామారావు గారు అప్పట్లో చెప్పడం జరిగింది. టాంకుబండు మీద ఆమరణ నిరాహార దీక్ష చేసినప్పుడు – శ్రీ సుధీర్‌కుమార్ గురించి మాట్లాడుతూ – దుర్మార్గుడు, పశువు, ప్రజా కంటకుడు అని రామారావుగారు పత్రికల వారికి చెప్పడం జరిగింది. అన్సారీ కమీషను రిపోర్టు పెట్టడం జరిగింది. అపోజిషను నాయకులు రామారావుగారు రిపోర్టు తెలుసుకోవడం జరిగింది. నేను ప్రత్యేకంగా అడుగుతున్నాను – యింతమంది పెద్దలు గౌరవసభ్యులు మాట్లాడారు. అన్సారీగారు యిచ్చినటువంటి రిపోర్టులో ఏమి చెప్పారు – దీనిలో ఆ వ్యక్తులు వారు ఏమి చేశారని ఏ ఆధారాలు దొరకలేదని అందులో వారు చెప్పడం జరిగింది. ఒక వాస్తవాన్ని అంగీకరించక తప్పదు. ఏంటీ సోషల్ ఎలిమెంట్స్, కాంగ్రెసు కార్యకర్తలు అపోజిషను పార్టీలకు చెందిన వారి ఆస్తులను ధ్వంసము చేయడం జరిగింది. వారి రిపోర్టులో ఈ విధముగా ఉంది.

"ఈ హింసాత్మక సంఘటనను కాంగ్రెసు పార్టీ లేదా వారి నాయకులు గాని ముఖ్యమంత్రి లేదా అయన మంత్రులు గాని నిర్వహించలేదు. ఆ సంఘటనలు అప్పటి కప్పుడు ఉద్రేకపూరిత వాతావరణంలో జరిగాయి. వాస్తవానికి ఆ సంఘటనలన్నింటిలో కాంగ్రెసు పార్టీ వారు చురుకుగా పాల్గొని ప్రతిపక్ష పార్టీ సభ్యులపై ముఖ్యంగా తెలుగు దేశం పార్టీ మద్దతుదార్లపై దాడులు చేశారు. రాజకీయ కక్షల కారణంగా ఆ సంఘటనలు జరిగినట్లుగా కనిపిస్తున్నాయి. ఎన్.టి.ఆర్. ఎస్టేటులో దహనకాండ, ఆస్తి నష్టం వంటి తీవ్రమైన సంఘటనలు జరిగాయి. శ్రీ సుధీర్ కుమార్, ఎం.ఎల్.ఏ., శ్రీ ముఖేష్, ఎం.ఎల్.ఏ. వంటి కొంతమంది కాంగ్రెసు నాయకుల పేర్లను కొందరు సాక్షులు పేర్కొన్నారు. అయితే ఈ సంఘటనలో వీరు పాల్గొన్నట్లుగా చూసినట్లు సాక్షులు ఎవరూ విచారణ సంఘం ముందు నేరుగా సాక్ష్యం యివ్వలేదు. విచారణ సంఘం ముందు హాజరై పరీక్షకు నిలువవలసిందిగా ఈ ఇద్దరు వ్యక్తులకు నోటీసులు జారీ చేయడానికి విచారణ సంఘానికి ఎట్టి ఆధారాలు కనిపించలేదు." యింత క్లియరుగా అన్సారీ కమీషను రిపోర్టులో చెప్పడం జరిగింది. ఏ ఆధారం లేదు అని, శ్రీ సుధీర్ కుమార్, శ్రీ ముఖేష్‌ల మీద గాని, ఏ కాంగ్రెసు శాసనసభ్యుడు మీద గాని ఏ కాంగ్రెసు నాయకుడు మీద గాని ప్రయిమా ఫేసీ కేసు ఉందని నోటీసు యివ్వవలసిన అవసరం లేకపోయిందని, ఆ విధముగా ఎవరూ కమీషను ముందుకు వచ్చి సాక్ష్యాలు యివ్వలేదని, ఎవరూ ముందుకు రాలేదని సాక్ష్యం చెప్పడానికని యింత చక్కగా యింత వివరంగా వివరించితే – అయన శాసన
5·20 సాం· సభ్యత్వము రద్దు చేయాలని, ఆయనను శిక్షించాలని చెప్పడం ఏమాత్రం సమంజసం అని అడుగుతున్నాను. అన్సారీ గారి ఆత్మ ఏమాత్రం శాంతించదు. దీనిలో పోలీసుల మీద యాక్షను తీసుకోవాలని, సస్పెండు చేయాలని ఉంది. సస్పెండు చేయాలని చెబుతూ ఉన్నారు. అధ్యక్షా, ఘోర విపత్తు అనుకోని విధంగా హటాత్తుగా అర్ధరాత్రి పూట ఎవరూ ఊహించని విధంగా జరిగినటువంటి రాజీవ్‌గాంధీ హత్య, మరణ వార్త విన్నంతనే ఆంధ్ర రాష్ట్రం మొత్తం ఉద్రేకంతో, బాధతో కొన్ని సంఘటనలు జరిగిన మాట వాస్తవమేనని చెప్పి అందరూ అంగీకరించక తప్పదు. దానిలో ఎన్.టి. రామారావుగారి ఆస్తులు పోవచ్చు, లేదా ప్రతిపక్ష నాయకులు ఆస్తులు పోవచ్చు, ఎవరి ఆస్తులు పోయినప్పటికి దానిని సమర్థించడం గాని, రైటు అని అనడం గాని సరి అయినటువంటి పద్ధతి కాదు. అయితే దోషులను గుర్తించి వారిని కఠినముగా శిక్షించవలసినటువంటి బాధ్యత గవర్నమెంటు మీద ఉన్నది. అధ్యక్షా, నేను చెబుతున్నది, రాజీవ్ గాంధీ హత్య తరువాత జరిగినటువంటి సంఘటనలలో అన్సారీ రిపోర్టు ఆధారముగా చేసుకుని అన్సారీ కమీషనర్‌గా నియమించి, ఆ రిపోర్టు ఆధారముగా చేసుకుని ఈవేళ ప్రభుత్వం స్పష్టంగా దాని మీద ఏక్షన్ తీసు కోవడం అనేది నిజంగా ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వం అని చెప్పడానికి ఆధారము అని చెబుతూ ఉన్నాను. అధ్యక్షా, ఈ సందర్భముగా నేను సభ్యులందరికి ఒకటి మనవి చేయాలని అనుకొంటున్నాను. ఆనాడు 1985లో ఎన్.టి. రామారావుగారు అధికారం కోల్పోయినప్పుడు రాష్ట్ర వ్యాపితంగా తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా ఉన్నటువంటి శాసన సభ్యుల ఇళ్ళ మీద ఆస్తుల మీద దౌర్జన్యం చేసి వారి ఆస్తులను సర్వనాశనం చేశారే ఆ రోజు నాదెండ్ల భాస్కరరావుగారి ఇంటి మీద నన్నపనేని రాజకుమారిగారి ఇంటి మీద దాడులు చేశారే మరి ఈవేళ నేతి బీరకాయలోని నెయ్యిలాగ చెబుతున్నారే నీతులు, ఆ రోజున మీరు

అధికారంలో ఉన్నారే మరి ఈ రోజున మా ప్రభుత్వం వేసినట్లు ఒక కమీషన్ వేయగలిగారా? కమీషన్ వేయలేకపోయారే. పారిపోయారు మీరు అని అంటానా? ఈ రోజు మమ్మలను తప్పు పట్టే పరిస్థితి. ఇది చాలా *** ఈ ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి, భారత ప్రజానీకమే కాకుండా, ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజానీకం ఇదంతా గమనిస్తూ ఉన్నారని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఎన్.టి. రామారావుగారి ఆస్తులు ధ్వంసం అయిపోయాయి. అయితే ఏమి చేశారండి? ఇన్సూరెన్సు ఉన్నది. ఇన్సూరెన్సు ప్రకారము క్లెయిము చేసినట్లయితే ఈ గొడవ పెట్టే వారు కాదు. అయితే వారికి ఏక్కువవల్గా, ఇన్సూరెన్సు, వారిది టైముకి లేకపోవడం వల్ల దానికి ఆ ఇన్సూరెన్సు కరేంనగరులో, నిజామాబాదులో ఇన్సూరెన్సు కట్టినట్లుగా ఒక దొంగ సర్టిఫికేట్ తీసుకుని మేనేజి చేసి తక్కువ ప్రాపర్టీ పోతే ఎక్కువ ప్రాపర్టీ పోయినట్లు డబ్బులు కాజేయాలని ఈ ప్రతిపక్ష నాయకుడు ప్రయత్నం చేశారు. దానిమీద మద్రాసు ఇన్సూరెన్సు కంపెనీ వారు కోర్టులో సూట్ వేశారు. దానిని స్టే చేశారు. వారు స్టే చేయకపోయినట్లయితే, వారు ముందుగా గమనించకపోయినట్లయితే ఫాల్సు క్లెయిము పెట్టి మూడు కోట్ల రూపాయలు హారతి కర్పూరంలా హరించాలని చూశారు, అది న్యాయమా అని అడుగుతున్నాను. నీతులు చెబుతూ ఉన్నారు. సుధీర్ రాక్షసుడు అని ప్రజా కంటకుడు అని అన్నారు. అధ్యక్షా, ఈ వేళ క్లియరుగా చెప్పారు. అధ్యక్షా, సిటీలో జరిగిన అల్లరులలో ఎనిమిది మంది సాక్షులను అన్సారీ కమీషను విచారించారు. దానిలో మన తెలుగుదేశం నాయకులు చంద్రబాబునాయుడుగారు కూడ ఉన్నారు. ఆహ్వాన హోటలు మేనేజరు గారిని విచారణ చేశారు. అప్పుడు తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్‌గా ఉన్నటువంటి వ్యక్తిని విచారణ చేశారు. వారు కమీషన్ ముందుకు వచ్చి వారు సాక్ష్యము చెప్పారు. అధ్యక్షా, వారందరు సాక్ష్యము చెబితే ఒక చంద్రబాబునాయుడుగారు తప్ప ఆహ్వానం హోటల్ మేనేజరుగారుగాని, ఇన్‌ఛార్జి గారు గాని ఎవరూ కూడ సుధీర్, ముఖేష్ పేర్లను కమీషన్ ముందు కనీసం ప్రస్తావించ లేదు అని మనవిచేస్తున్నాను. కేవలము చంద్రబాబునాయుడుగారు రాజకీయ కక్షతో ఆ పేర్లను ప్రస్తావన చేయడం జరిగింది. అయినా ఆయన ఐ విట్‌నెస్ కాదు. ఎవరో నాకు ఎల్లయ్యగారు చెప్పారు, నాకు పుల్లయ్యగారు చెప్పారు, వెంకటేశ్వరరావుగారు చెప్పారు, సుధీర్, ముఖేష్ ఆ హోల్సు తగలబడినప్పుడు అక్కడ ఉన్నారట అని సెకండరీ ఎవిడెన్సుగా, డైరెక్టు ఎవిడెన్సు వారు చెప్పలేదు, కాబట్టి ఒక వ్యక్తిని డైరెక్టు ఎవిడెన్సు లేకుండా శిక్షించడం సరి అయిన పద్ధతి కాదు కాబట్టి వారు ఇద్దరు నిర్దోషులు వారిని కనీసం కమీషన్ ముందు హాజరు పెట్టమని కోరే హక్కు కూడా అలాంటి అవకాశం కూడా లేదు కాబట్టి వారిని విచారించడానికి వీలులేదని స్పష్టంగా చెప్పడం జరిగింది అని స్పష్టమైనటు వంటి విషయాన్ని నేను చెబుతూ ఉన్నాను. ఆ 67/91 అనే కేసులో అన్సారీ గారు ఏమి చెప్పారు అంటే ఆ కేసు మీద ఎంక్వయిరీ చేయవలసి ఉన్నది, ఏక్షను తీసుకోవలసి ఉండేది. కాని తీసుకోలేదు అన్నారు తప్ప ఈ వేళ ఇమీడియేట్‌గా ఏక్షను తీసుకోమని కూడ అనలేదు. అధ్యక్షా, నేను ఎందుకు చెబుతూ ఉన్నాను అంటే, ఈ దేశంలో, మీ అందరికీ తెలుసు, ఈవేళ చంద్రబాబునాయుడు మీదో లేదా ఎన్.టి. రామారావుగారి మీదనో వారు నా మీద హత్యా ప్రయత్నం చేయబోయారు అని చెప్పి ఒక రిపోర్టు ఇస్తే సరిపోతుందా,

*** Expunged as ordered by the Chair.

దానిమీద వారిని అరెస్టు చేస్తే సమంజసంగా ఉంటుందా? ఒక హత్యా ప్రయత్నం గాని, ఏది గాని దానిని ఇన్వెస్టిగేషన్ చేయాలి. ఇన్వెస్టిగేషన్ చేసి దానిలో వాస్తవం ఉందో లేదో తెలుసుకోవాలి, తెలుసుకున్న తరువాత వాస్తవం ఉన్నట్టుగా ఉంటే ఛార్జి షీట్ పెట్టి కోర్టులో ఫైల్ చేయాలి. కాని 67/91లో కూడ 21వ తారీఖు నాడు రాజీవ్‌గాంధీ హత్య జరిగిన తరువాత 25వ తారీఖున ఇతని షాప్ తగలవేస్తే 26వ తారీఖున నాంపల్లి స్టేషనులో రిపోర్టు చేశారు. అంటే అది కొంతమంది వ్యక్తుల ప్రోద్బలం చేత ఇవ్వడం జరిగింది. అంతే కాదు సిటీ పోలీసు కమీషనరుని సస్పెండు చేయాలని ఇంకొకటి చేయాలని పెద్దలు వివరంగా చెప్పడం జరిగింది. దీనిలో అన్సారీ కమీషన్ రిపోర్టులో, మెమోరాండంలో క్లియరుగా అన్సారీగారు వివరించడం జరిగింది. ఈ హత్య వార్త తెలిసిన వెంటనే ఈ సంఘటనలు అప్పటికప్పుడు జరిగినందున పోలీసులు, చట్టాన్ని అమలు చేసే అధికారులు పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొనే సంసిద్ధతలో లేరు, సడెన్‌గా జరిగినటువంటి విషయం. ఒక్కసారి ప్రైకప్పు విరిగి మన మీద పడితే కనీసం చేతులెత్తే పరిస్థితి కూడా లేనట్టుగా సడెన్‌గా జరిగింది. జరిగినప్పుడు నిస్సహాయంగా ఉండవలసినటువంటి పరిస్థితి ఏర్పడింది. పోలీసులు ఉద్దేశపూర్వకంగానే చర్యలు తీసుకోలేదు అని లేదు, నిందితులకు అనుకూలంగా, బాధితులకు వ్యతిరేకంగాను, పక్షపాతంతోను వ్యవహరించారు అని చేసిన ఆరోపణలు రుజువు కాలేదు. చేసిన ఆరోపణలు రుజువు కాకపోతే వారిని ఎందుకు సస్పెండు చేయాలి, వీరిని ఎందుకు సస్పెండు చేయాలి, క్లియరుగా చెబుతూ ఉంటే ఇంకా అది చేయాలి, ఇది చేయాలి అనడం అది సమంజసంగా ఉంటుంది అని నేను అనుకోవడం లేదు. అధ్యక్షా, నేను ఇంకొకటి చెబుతూ ఉన్నాను. అన్సారీ కమీషన్ బయట పెట్టాలి, అన్సారీ కమీషన్ బయట పెట్టాలి, లేకపోతే మేము ధరణాలు చేస్తాము, మేము అది చేస్తాము, ఇది చేస్తాము అన్నారు. అన్సారీ కమీషన్ బయట పెట్టారు. దానిలో ఏమీ లేకపోయేప్పటికి శివశంకరుగారి రిపోర్టు బయట పెట్టాలి, అక్కడ ఒక బీటు కానిస్టేబులు ఉన్నాడు. ఆయనది కూడా బయట పెట్టండి అనే పరిస్థితి వస్తుంది, దీన్నిబట్టి చెప్పుకునే వారు ఒప్పుకున్నారు. ఈ అన్సారీ కమీషన్‌లో ఏమీ లేదు కాబట్టి సుధీర్, ముఖేష్‌లు క్లియర్‌గా నిర్దోషులు అని క్లియరు సర్టిఫికేట్ అన్సారీ గారు ఇచ్చారు కాబట్టి శివశంకర్ రిపోర్టులో ఏమైనా ఉందేమో చూద్దాము అని చెప్పి అనుకుంటున్నారు. ఇది చాలా అన్యాయం, అక్రమం. ఒక శాసనసభ్యుడి మీద ఆధారము లేకుండా నిరాధారంగా ఇలాంటివి చేయడం సమంజసమైనటువంటి పద్ధతి కాదు. ఈ అలవాటుని, ఈ సాంప్రదాయాన్ని దయచేసి మీరు మానుకొనకపోతే ప్రజలు గమనిస్తూ ఉన్నారు, సరి అయినటువంటి గుణపాఠం చెబుతారు అని మనవిచేస్తున్నాను. అంతేకాదు ఇందాక ముద్దుకృష్ణమనాయుడుగారు మాట్లాడుతూ చెప్పారు. ఆనాడు శాసనసభ మీద యువజన కాంగ్రెస్ వారు దాడి చేసినట్టు, సుధీర్, ముఖేష్ ఉన్నారని అన్నారు. ఆ రోజున వారిద్దరు లేరు. రికార్డులు పరిశీలించమని మనవిచేస్తున్నాను. ఇలాంటి అసత్యమైనటువంటి ఆరోపణలు చేయడం సమంజసం కాదు. మీకు రాజకీయ కక్షలు వేరుగా ఉంటే వేరుగా చూసుకోవలసిందే తప్ప ఈ విధంగా చేయడం సమంజసం కాదని మనవి చేస్తున్నాను. అంతే కాదు కమీషన్ జోలికి పోతే, కమీషన్ మీద మీకు నిజమైనటువంటి గౌరవ మర్యాదలు ఉంటే, ఏమండి జస్టిస్ శ్రీరాములు కమీషన్ సంగతి ఏమిటండి. దానిలో రామారావుగారి మీద జరిగినటువంటి హత్యా ప్రయత్నం ఉట్టిదే,

అది ఒక స్టేజి డ్రామా. దాంట్లో ఫైండిగ్సు ఏమి ఇచ్చారు? దానికి వారు ఏవిధమైనటు వంటి నైతిక బాధ్యత వహించారు?

(ఇంటరప్షన్స్)

ఇక మల్లెల బాబ్జీ మీద, అసలు అది చంద్రబాబునాయుడుగారి ఇంటిలోనే ప్లాన్ చేసి ఆ విధంగా చేశారని చెప్పి క్లియరుగా ఫైండింగ్సు ఇచ్చారు. అసలు ఆ రోజున గాయమే కాలేదు. కానీ వేలుకి కట్టుకట్టుకొని థమ్స్ అప్ ఎడ్వర్టైజుమెంటులో లాగ చూపి రాష్ట్రం మొత్తం మీద ప్రచారం చేశారు. నేను ఒక్కటే అడుగుతున్నాను అధ్యక్షా. మీ ద్వారా ప్రతిపక్ష నాయకుడిని – అయ్యా మీరు ఆరోపణలు చేస్తే చేయండి; కానీ ఏమీ ఆధారము లేకుండా తెలిసీ తెలియని విధంగా చెట్టు క్రింద కూర్చుని, టాంకుబండు మీద కూర్చుని ఇదిగో ఆయన చేశాడు, అదుగో ఆయన చేశాడు అని, ఆస్తి పోయింది అనేటటువంటి బాధ ఉన్నది కాని ఇన్సూరెన్సు సరి అయిన టైములో కట్టలేదనే బాధతో దానిని ఎవరి మీదో రుద్ది వారి దగ్గర నుంచి రాజకీయ లబ్ధి పొందాలి. పోగొట్టుకున్న ఆస్తి కంటే ఎక్కువగా రాజకీయ లబ్ధి పొంది మళ్ళీ తిరిగి అధికారములోనికి రావాలని తాపత్రయంతో మీరు ఈ తప్పుడు చేష్టలు చేయడం సరి అయినటువంటి పద్ధతి కాదని నిర్మొహమాటంగా మీద్వారా వారికి చెప్పదలచుకున్నాను.

మిస్టర్ స్పీకర్:– రేపు ఉదయం 8–30 వరకు సభను వాయిదా వేస్తున్నాను.

(The House then adjourned at 5-30 p.m. to meet again at 8.30 a.m. on Thursday, the 22nd December, 1992)